




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 288 పేజీలు: 12 వెల: 6.50






# ఆంధ్రప్రదేశ్ రైతులకు మరో పండుగ




'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకంలో 2వ విడతగా
రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.3,135 కోట్లు జమ

గౌ॥ భారత ప్రధాని
## శ్రీ నరేంద్ర మోదీ గారు

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

## అందిస్తున్న 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకంలో భాగంగా... నేడు రెండో విడత నిధుల విడుదల

వేదిక : కమలాపురం నియోజకవర్గం, కడప జిల్లా

తేదీ : 19 నవంబరు, 2025 సమయం : మధ్యాహ్నం 2 గంటలకు

మొదటి విడతలో ఇప్పటికే రూ.7,000 జమ

నేడు 2వ విడత కింద మరో రూ.7,000 చొప్పున జమ

రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 2 విడతలుగా రూ.6,310 కోట్ల లబ్ధి








అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు అర్హత బదిలీ (డెత్ మ్యుటేషన్) చేసి పథకం వర్తించేలా చర్యలు

ఎన్‌పీసీఐలో వినియోగంలో లేని ఖాతాలను తిరిగి వినియోగంలోకి తెచ్చిన వెంటనే నిధుల జమ

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వచనం

19-11pg2exHMNWJQEPCK 2_19-11pg2exHMNWJQEPCK.qxd 19/Nov/25 12:38 AM Page 1





మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను చూపుతున్న పోలీసులు

# నిఘా పెట్టి మట్టుపెట్టాం

**రంపచోడవరం నవంబర్ 18 ప్రభాతవార్త:** చత్తీస్గఢ్ రాష్ట్రంలో పోలీస్ నిఘా తో ఉక్కిరిబిక్కిరి అయిన మావోలు షెల్టర్ తీసుకునేందుకు ఆంధ్ర వైపు వచ్చినట్లు పోలీసులకు పక్కా సమాచారం ఉన్నట్లు ఇంటెలిజెంట్ ఐజి మహేష్ చంద్రలడ్డ తెలిపారు. మంగళవారం ఉదయం రంపచోడవరంలో మంగళవారం రాష్ట్ర ఇంటెలిజెంట్ డీజీ మహేష్ చంద్రలడ్డ విలేకరులతో మాట్లాడారు. గత రెండు నెలలుగా నిఘా పెంచి మావోల కదలికలను నిశితంగా గమనిస్తున్నట్లు వెల్లడించారు. మావోలు పట్టణాలలో షెల్టర్ తీసుకునేందుకు ప్రయత్నించారని అన్నారు. గత రెండు రోజులుగా అందుతున్న పక్కా సమాచారంతో అల్లూరి జిల్లా పోలీసులు మారేడుమిల్లి అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టడం మొదలుపెట్టారని అన్నారు. మంగళవారం ఉదయం 6 నుండి 7 గంటల మధ్యలో మావోలు ఎదురుపడ్డారని ఎన్కౌంటర్లో ఆరుగురు మృత్యువాత పడ్డారని అన్నారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత సెంట్రల్ కమిటీ కమాండర్ హిడ్మా అతని భార్య రాజే, మరో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. పదిహేను మంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలిపారు. తమకు లభించిన సమాచారంతో విజయవాడ కాకినాడ లో భారీ సంఖ్యలో మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# నిందితుల పోలీసు కస్టడీకి అనుమతి

>>కోవచ్చని తెలిపింది. గతంలో వారం రోజుల పాటు నిందితులను ఎక్సైజ్ అధికారులు విచారించారు. మరిన్ని కీలక విషయాలు రాబట్టేందుకు నిందితులను విచారించనున్నారు. ప్రస్తుతం నిందితుడు జనార్ధన్ రావు నెల్లూరు కేంద్రకారాగారం, జగన్మోహన్ రావు విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు.

# తిరుమల 'వైకుంఠద్వారం' ఆన్‌లైన్

>> నేరుగా తిరుమలకు వచ్చినా సామాన్యభక్తులను యధావిధిగా సర్వదర్శనంలో అనుమతిస్తారు. డిసెంబర్ 30,31,జనవరి 1తేదీల్లో మూడురోజులు ఆన్‌లైన్‌లో సర్వదర్శనం టోకెన్లు తప్ప మిగిలిన అన్ని దర్శనాలు రద్దుచేశారు. వివిఐపిలు, విఐపిలు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు.జనవరి 2వతేదీ నుండి 8వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిలెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గత ఏడాది వరకు సామాన్యభక్తుల కోసం ఆఫ్‌లైన్‌లో అమలైన టోకెన్ల విధానం పూర్తిగా రద్దుచేశారు. ఈ ఏడాది డిసెంబర్ 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి దర్శనాలతోబాటు అదనంగా మరో ఎనిమిదిరోజులవైకుంఠ ద్వార దర్శనాల విధానంపై మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ధర్మకర్తలమండలి అత్యవసర సమావేశమైంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, వింగ్ విఎస్‌ఒ ఎస్టీవిరామ్‌కుమార్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నర్సిరెడ్డి, పనబాకలక్ష్మి, శాంతారామ్, జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎంఎస్ రాజు,సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి,పిఆర్‌ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

**గతంకంటే భిన్నంగా:** 2020వ సంవత్సరం వరకు తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనం ఏకాదశి,ద్వాదశి ఘడియల్లోమాత్రమే 48గంటలు పాటు ద్వారాలు తెరచి భక్తులను అనుమతించేవారు. ఆ తరువాత సామాన్యభక్తుల నుండి వచ్చిన వినతులు, వైష్ణవాలయం శ్రీరంగంలో అమలవుతున్న పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలను అప్పటి వైసిపి బోర్డు అమలుచేసింది. అయితే ఆన్‌లైన్‌తోబాటు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో పదికౌంటర్లలో ఉచిత సర్వదర్శన టోకెన్లు జారీచేసి అనుమతించేవారు. ఈ ఏడాది జనవరిలో జరిగిన విషాద ఘటనలతో టోకెన్లకోసం వచ్చి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, యాభైమందివరకు క్షతగాత్రులయ్యారు.ఈ ఘటనతో టిటిడి ప్రస్తుత బోర్డు కొన్ని మార్పులు చేపట్టింది. గత ఏడాది వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల్లో అమలైన ఆఫ్‌లైన్‌ను పూర్తిగా రద్దుచేశారు. ఆ స్థానంలో ఆన్‌లైన్‌లో ఈ డిప్ విధానం అందుబాటులోకి తీసుకువచ్చారు. మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో కీలకంగా నిర్ణయాలు తీసుకున్నారు. డిసెంబర్ 30నుండి 2026 జనవరి 8వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు అమలవుతాయి. 182 గంటలు దర్శన సమయంలో 164 గంటలు దర్శనం సామాన్యభక్తులకుకేటాంచారు. సామాన్యభక్తులకు ప్రాధాన్యతనివ్వడం కోసం తొలిమూడురోజులు ఎస్‌ఇడి టిక్కెట్లు, శ్రీవాణి టిక్కెట్లు రద్దుచేశారు. అన్ని ఆర్జితసేవలు,ప్రత్యేక దర్శనాలు నిలుపుదలచేశారు. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే దర్శనాలు అనుమతిస్తారు. సిఫార్సులేఖలు స్వీకరించరు.

**పవిత్రమైన 30,31తేదీల్లో ఆన్‌లైన్‌లోనే టోకెన్లు:** డిసెంబర్ 30,31 వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలతోబాటు జనవరి 1కి సంబంధించి అన్ని టోకెన్లు ఆన్‌లైన్‌లో ఈ డిప్ ద్వారానే కేటాయించేందుకు నిర్ణయించారు. ఇందుకు పారదర్శకంగా అమలుచేసేందుకు భక్తులు టిటిడి వెబ్‌సైట్, మొబైల్‌యాప్, వాట్సాప్‌ద్వారా ఈ డిప్‌కోసం తెలుగు,తమిళం, హిందీ,కన్నడ,ఆంగ్ల భాషల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. నవంబర్ 27వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు టోకెన్ల కోసం ఈ డిప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. డిప్‌లో ఎంపికైన వారికి డిసెంబర్ 2వతేదీ దర్శన సమాచారాన్ని పంపుతారు. తిరుపతి,తిరుమలలో ఉంటున్న స్థానికులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు ఐదువేల టోకెన్లు మొదట వచ్చినవారికి మొదట అనే విధానంలో ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తారు. పదిరోజులు తొమ్మిదిలక్షలమందివరకు భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించాలని ప్రణాళికలు సిద్దంచేశారు. అయితే ఆఫ్‌లైన్‌లో టోకెన్లు విడుదల లేకపోవడంతో సామాన్యభక్తులు నిరాశచెందుతున్నారు.

# జోగి రమేష్‌పై మరిన్ని కేసులు

>> నరసాపురానికి చెందిన తమ్ము కల్యాణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కృత్తివెన్ను జడ్పీటీసీ మైలా రత్నకుమారి, జోగి ప్రధాన అనుచరుడు శ్రీనివాసరెడ్డి, మైలా రమేశ్, మైలా మహేశ్‌రాజు, వై.వెంకటరాజుపై ఐపీసీ సెక్షన్లు 420, 386, 506 రెడ్ విత్ 34 కింద కేసు కట్టారు. ఇంతేరులో సర్వే నం.94లోని 30 ఎకరాల మడ, పంచాయతీ భూమిని ప్రైవేటు భూమి అని చెప్పి ఎకరం రూ.3 లక్షలకే ఇస్తున్నామంటూ బేరం పెట్టారు. ఒక్కొక్కరికి 2.5 ఎకరాలు అగ్రిమెంట్ చేస్తామని 12 మంది నుంచి రూ.7.50 లక్షలు చొప్పున వసూలు చేశారు. భూమి తమదేనని నమ్మించేందుకు అగ్రిమెంట్లు చేసుకొని తొలుత అడ్వాన్స్ తీసుకుని జోగి వద్దకు వెళ్లి మాట్లాడాక మిగిలిన డబ్బులు తీసుకున్నారని బాధితులు వాపోతున్నారు. నెలలు గడుస్తున్నా రిజిస్ట్రేషన్ చేయట్లేదని కృత్తివెన్ను తహసీల్దార్ కార్యాలయంలో భూముల గురించి విచారించారు. అవి మడ భూములని తేలడంతో తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని జోగి, ఆయన అనుచరులను అడితే ప్రభుత్వం తమదేనని, ఏదో విధంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇబ్బంది లేకుండా చూస్తామని నమ్మించారు. 2021లో ఘటన జరిగినా అప్పుడు జోగి మంత్రిగా ఉండడం, డబ్బులు అడిగితే చంపుతామంటూ అనుచరులు బెదిరింపులకు దిగడంతో ఎక్కడా ఫిర్యాదు చేయలేదు. ప్రభుత్వం మారాక తమ డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయించారు. దీంతో జోగి రమేష్, ఆయన అనుచరుల అరాచకాలు వెలుగులోకి వచ్చాయి. ఆధారాలను బాధితుడు పోలీసులకు అందించారు. త్వరలో జోగిపైనా కేసు నమోదు కానుందని సమాచారం.

# మావోయిస్టు అగ్రనేత హిడ్మా హతం

>> ఆక్టోపస్ బలగాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో మొత్తం 57 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. అరెస్టయిన మావోయిస్టులందరూ ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారూ, హిడ్మా అనుచరులుగా పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. నలుగురు కీలక నేతలు ఉన్నట్లు సమాచారం. స్థానిక పోలీసుల సహాయంతో ఆక్టోపస్ బలగాలు మావోయిస్టులను అరెస్ట్ చేసింది. అరెస్టయిన మావోయిస్టుల కానూరు పరిసర ప్రాంతాల్లో నాలుగు చోట్ల డంప్‌లు (ఆయుధాలు, పేలుడు పదార్థాలు దాచిన స్థావరాలు) ఏర్పాటు చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. ప్రస్తుతం ఈ డంప్‌లను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

**అపార్ట్‌మెంట్లో తనిఖీలు..**

కృష్ణా జిల్లా పెనమలూరు, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలో ఆయుధాల కలకలం రేగింది. ఈ ప్రాంతంలోని ఒక భవనంలో ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**ఇంటలిజెన్స్-ఆక్టోపస్ బృందాల జాయింట్ ఆపరేషన్ : ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

విజయవాడ,ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో ఇంటలిజెన్స్,ఆక్టోపస్ బృందాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టినట్లు కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ఖచ్చితమైన సమాచారంతో సోదాలు చేశామన్నారు. విజయవాడతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల సోదాలు నిర్వహించామని,మావోయిస్టులకు సంబంధించి 5 జిల్లాల్లో ఆపరేషన్ జరుగుతోందని చెప్పారు.ఆటోనగర్ లోని కానూరులో మావోయిస్టులు షెల్టర్ తీసుకున్నట్లు సమాచారం వచ్చింది. వారందర్నీ అదుపులోకి తీసుకున్నాం. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారున్నారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సెక్రటరీ తిప్పిరి తిరుపతి బృందాన్ని పట్టుకున్నాం. పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన సమాచారం రేపు వెలువరిస్తాం'అని అన్నారు.

**ఏపీ పోలీసు మావోయిస్టులకు గట్టి షాక్:** ఏపీ పోలీసు మావోయిస్టులకు గట్టి షాక్ ఇచ్చింది. ఇప్పటి వరకు విజయవాడలో 28, కాకినాడలో 2, ఏలూరులో 15 మందిని మిగతా ప్రాంతాల్లో మరికొంతమందితో కలుపుకుని మొత్తంగా రాష్ట్రంలో 57 మందికి పైగా మావోయిస్టులను అరెస్టు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టుల డంప్ ల కోసం గాలింపు కొనసాగుతుంది. హిడ్మా డైరీ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నారు. సోదాలు జరిపిన బలగాలు సుమారు 28 మందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించేందుకు రహస్య ప్రాంతాలకు తరలించారు. ఇంక పట్టుబడ్డ వాహనాలలో పేలుడు పదార్థాలు, తుపాకులు పోలీసులు తరలించారు. మొత్తం భవనాన్ని కొత్త ఆటోనగర్ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని విస్తృతంగా తనిఖీలు జరుపుతున్నారు. భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్న మావోయిస్టుల్లో 21 మంది మహిళలు, మరో ఏడుగురు కీలక హోదాల్లోని వ్యక్తులున్నట్లు పోలీసులు తెలిపారు. సానుభూతిపరులు, మిలీషియా సభ్యులను విజయవాడతోపాటు ఇతర ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించేందుకు తమవెంట తీసుకొచ్చి ఉంటారని అనుమానిస్తున్నారు. నాలుగు చోట్ల డంప్ లు ఏర్పాటు చేసినట్లు పోలీసులకు అందిన సమాచారంతో వాటి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

**ఊరు మారినా తప్పని హిడ్మా తప్పని మృతి:** పోలీసులు అత్యంత అవసరమైన క్రిమినల్.మావోయిస్టు హిడ్మా మృతి అనుహ్య పరిణామం,మావోయిస్టు ఉద్యమంలో కీలకం వ్యవహరిస్తూ వచ్చినహిడ్మా. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దక్షి ణ సుక్మాలోని పూర్వర్తి గ్రామంలో హిడ్మా జన్మించాడు. 10వ తరగతి పూర్తి చేసిన తర్వాత, మావోయిస్టు పార్టీలో చేరాడు. సైనిక ఆపరేషన్, గెరిల్లా యుద్ధతంత్రంలో ప్రధాన వ్యూహకర్తగామారాడు. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ నంబర్ 1 యొక్క ఏరియా కమాండర్ గా ఎదిగాడు. సుక్మా, దంతేవాడ, బీజాపూర్ ప్రాంతాల్లో పనిచేసే దిశ। (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో క్రియాశీల సభ్యుడిగా వ్యవహరించాడు. 2017లో సుక్మా దాడితో పాటు 2021లో సీఆర్పీఎఫ్ జవాన్లపై దాడిలో ప్రధాన నిందితుడు హిడ్మా. దాదాపు ఇరవై ఆరు వేర్వేరు దాడులకు హిడ్మా బాధ్యుడని పోలీసుల సమాచారం.

# రాష్ట్రమంతా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం

>> పోల్చుకుంటే ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతుల సంఖ్య 36 కు పెరిగిందన్నారు. వీరిలో ఎక్కువగా చిన్న సన్నకారు రైతులు ఉన్నారని దాదాపు 6,600 మంది కౌలు రైతులు కూడా సద్వినియోగం చేసుకోగలిగారన్నారు.

గత సంవత్సరం సుమారు రూ. 12 వేల కోట్ల దాకా ధాన్యం కొనుగోలు చేసినప్పుడు 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెప్పిన మాట నెరవేర్చుతూ రైతుల ఖాతాల్లో నగదు చెల్లిస్తున్నామన్నారు. దేశంలోనే తొలిసారి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈసారి ఒక ఛాలెంజ్ గా రైతులకు నగదు చెల్లింపుల విషయాన్ని సవాల్ గా తీసుకుని 48 గంటలు కాస్తా 24 గంటలకే రైతుల ఖాతాలో నగదు జమ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటివరకు రూ. 560 కోట్ల 48 లక్షల మంది రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. దీనికొక ఉదాహరణగా గుంటూరు మండలంలోని పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఆయన ఖాతాలోకి రూ. 2 లక్షల 8 వేల ను 6 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఏలూరు జిల్లా భీమడోలు లో నీలం త్రిమూర్తులు అనే రైతు ఖాతాలోకి 5 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. గోనె సంచుల సమస్య లేకుండా 6 కోట్ల 34 లక్షల గోతాలను రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ డివైస్ ఏర్పాటు చేసి పూర్తి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో అల్పపీడన తుఫాన్ హెచ్చిరికల నేపథ్యంలో 50 వేల టార్పాలిన్ లు ప్రతి రైతు సహాయ కేంద్రాల్లో జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. అందులో భాగంగా ఇప్పటివరకు సుమారు 19 వేల టార్పాలిన్ లు రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ద్వారా రైతాంగానికి వాళ్ళు ధాన్యాన్ని ఎక్కడ, ఏ టైమ్ కు, ఏ రోజు, ఏ మిల్లుకి అమ్ముకోవాలనేది వాళ్ళే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఈరోజు వరకు దాదాపు 500 మంది రైతులు ఈ వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకున్నారన్నారు.

## వారం - వర్జ్యం

19-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి ఉ.9.44
స్వాతి ఉ.7.59, విశాఖ కార్తె
వర్జ్యం : మ.2.17-4.05
దు.ఉ.11.31-12.36
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** పట్టుదల, ఓర్పుతో ముందుకుసాగుతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. అనుకోని అతిథుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** సంఘంలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. నూతన ఉద్యోగాలలో ప్రవేశిస్తారు. ఆచితూచి నిర్ణయాలు తీసుకొంటారు.

**మిథునం:** నూతన ప్రయత్నాలకు సన్నిహితులు సహాయ సహకారాలు లభిస్తాయి. దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**కర్కాటకం :** వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.వాహన సౌఖ్యం కలదు.

**సింహం:** నూతన పెట్టుబడులు అనుకూలంగా ఉంటాయి. పోటీ పరీక్షలలో పాల్గొంటారు. చర్చలు, శుభకార్యాలలో ఎక్కువగా పాల్గొంటారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో ఆశించిన నిర్ణయాలు తీసుకోవడం మంచిది.జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలలో పూర్తి చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు.క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. బంధువుల కలయిక. సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**ధనుస్సు:** సంతాన విషయంలో కొంత ఆందోళన చెందుతారు. దైవ సంబంధిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** నిర్మొహమాటమైన మీ మాటల వల్ల సన్నిహితులు దూరమవుతారు. మెలుకువలో వ్యవహరించండి. సోదరుల కలయిక.

**కుంభం:** విదేశాలలో ఉన్న మిత్రుల నుండి కానుకలు అందుకుంటారు. సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**మీనం :** నూతన వ్యాపార యత్నములను, కొద్ది కాలం వాయిదా వేయడం మంచిది. వివాదాలకు దూరంగా ఉండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైభవంగా సత్యసాయి రథోత్సవం

>>ను హత్తుకొనే స్వామి వారి కీర్తనలతో గతంలో కంటే భిన్నంగా వేణుగోపాల స్వామి రథోత్సవం స్థానంలో సత్యసాయి రథోత్సవాన్ని శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వర్గాలు నిర్వహించాయి. వేద పండితుల వేద పఠనంతో మంగళవారం ఉదయం నుండే సాయినామ స్మరణలు, వివిధ కళారూపాల ప్రదర్శనలతో ఆధ్యాత్మికత శోభతో పుట్టపర్తి పుర వీధులు పులకించాయి. భానుడి ఉదయపు కిరణాలు తాకగానే పెద్దవెంకమరాజు కళ్యాణ మండపం వద్ద రథోత్సవం వైభవోపేతంగా ముందుకు కదిలింది. సత్యసాయి రథోత్సవాన్ని పురస్కరించుకొని నూతనంగా తయారు చేసిన వెండి రథం కళాకృతులు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా రథం పైభాగంలో గోపురాకార శిరస్సు, చుట్టూ స్వామివారి జీవన సందేశాలను స్మరింపజేసే శిల్పాలు, గంటల అలంకరణలతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీసత్యసాయి రథం యొక్క పసిడి కాంతుల తేజస్సు చూస్తూ భక్తులు తమను తాము మైమరచి పోయారు. తొలుత జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సత్యసాయి నూతన రథాన్ని రిమోట్ సహాయంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవితమ్మ, సత్యకుమార్ యాదవ్, పయ్యావుల కేశవ్, ట్రస్ట్ సభ్యులు నాగనంద, స్థానిక శాసనసభ్యులు సింధూరరెడ్డి, పరిటాల సునీతమ్మ, మాజీమంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి, స్వచ్ఛందకార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి రామ్, సినీ నటుడు మురళీమోహన్, బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి తదితర ప్రముకులు పాల్గొన్ని బాబా పసిడి విగ్రహం, వెండి రథం, ఆధ్యాత్మిక కళాప్రదర్శనలను ప్రత్యక్షంగా వీక్షించి మధురానుభూతి చెందారు. ప్రత్యేక డ్రోన్‌ల ద్వారా సత్యసాయి రథోత్సవం సందర్భంగా పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో 1,100 మంది దంపతులు భక్తిశ్రద్ధలతో శ్రీ సాయి సత్యనారాయణ వ్రతంను ఆచరించారు.

**సాయివిగ్రహ దర్శనానికి ఎగబడిన భక్తకోటి:** నూతనరథం ప్రశాంతి నిలయం ఉత్తర గోపుర ద్వారం వద్దకు చేరుకోగానే ప్రత్యేకంగా తయారు చేయించిన భగవాన్ సత్యసాయి పసిడి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఉంచుతున్న వేళ భక్తులు సంభ్రమాశ్చర్యాలతో వీక్షించాలన్న ఆకాంక్షతో భారీ సంఖ్యలో ఎగబడ్డారు.

# నేడు ప్రధాని పుట్టపర్తి రాక

## సత్యసాయి సమాధి సందర్శన, ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంపు విడుదల

**అనంతపురం, నవంబరు 18 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి (శత జయంతి) వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 19వ తేదీన పుట్టపర్తిలో పర్యటించనున్నారు. పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,తదితర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, శ్రీ సత్య సాయి సెంటర్ ట్రస్ట్ తరపున రత్నాకర్, తదితర ప్రతినిధులు స్వాగతం పలుకుతున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఉదయం 10 గంటల ప్రాంతంలో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకొని నివాళులర్పిస్తారు. తదనంతరం సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొనిప్రసంగిస్తారు. అనంతరం 100 (వంద రూపాయల) స్మారక నాణెం , ప్రత్యేక పోస్టల్ స్టాంపు సెట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేయనున్నారు. అనంతరం ప్రధానమంత్రి తమిళనాడులోని కోయంబత్తూరుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు నిర్వహించే దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సు ను ఆయన అధికారికంగా ప్రారంభిస్తారు.ఈ వేదికపై ప్రధానమంత్రి పిఎం ప్రధాన మంత్రి యోజన 21వ విడతను విడుదల చేస్తారు.

# 21న రాష్ట్రపతి ముర్ము శ్రీవారి దర్శనం

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** భారతరాష్ట్రపతి ద్రౌపదిముర్ము 21వతేదీ శుక్రవారం తిరుమలకు వస్తున్నారు. రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా 20వతేదీ సాయంత్రం 3.25గంటలకు రేణి గుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డుమార్గంలో తిరుచానూరుకు చేరుకుని పద్మావతిఅమ్మవారిని దర్శనం చేసుకుని రోడ్డు మార్గంలో సాయంత్రం తిరుమల పద్మావతి అతిథిగృహం వస్తారు. రాత్రికి ఇక్కడే బస చేస్తున్న రాష్ట్రపతి 21వతేదీ ఉదయం 9.30 గంటలకు ఆలయ క్షేత్ర ప్రాశస్త్యాన్ని పాటిస్తూ వరాహస్వామిని దర్శించుకుంటారు. అనంతరం ఉదయం 10గంటలకు తిరుమల ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకుంటారు.అనంతరం తిరుపతి విమానాశ్రయం నుండి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు.



మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**పుట్టపర్తి, నవంబరు 18, ప్రభాతవార్త:** భగవాన్ సత్యసాయి బాబా శతజ్ఞి ఉత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ, శాఖల మంత్రి నారాలోకేష్ లకు మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 5:20 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకున్నారు. అక్కడ మంత్రులు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి సవితమ్మ, ఎంపి బి.కె.పార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, ఎం.ఎస్.రాజు, దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బిజెపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఆర్‌టిసి ఛైర్మన్ పూలనాగరాజు, చీఫ్ సెక్రెటరీ విజయానంద్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జెసి మౌర్య భరద్వాజ్ తదితర ప్రముఖులు వారికి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏయిర్‌పోర్ట్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో బస చేయడం జరిగింది.

# ఎపిని కేన్సర్ రహితం చేస్తాం

>>పాటు ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్‌సీడీ 3.0 సర్వేలో ఆరోగ్యశాఖ 225 ప్రశ్నలు అడిగింది. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడం అనేది ఇబ్బందిగా మారింది. 4.0 సర్వేలో ప్రశ్నలను 28కి తగ్గించారు. 18 ఏళ్ల పైబడిన 4.10 కోట్ల మంది ఉన్నారు. వారి నుంచి ఈ ప్రశ్నలకు సమాధానాలు రాబడతారు. పురుషుల్లో నోటి క్యాన్సర్, మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారి వివరాలు సేకరిస్తారు. ప్రాథమిక స్థాయిలో సర్వేతో ఓ అంచనాకు వచ్చిన తరువాత వైద్యుల సమక్షంలో మరోసారి పరీక్షి స్తారు. అనుమానిత కేసులని తేలితే వారిని బోధన ఆసుపత్రుల్లోని ప్రివెంటివ్ ఆంకాలజీ విభాగాలకు పంపిస్తామన్నారు. ఎన్‌సీడీ 4.0 సర్వేలో ఇప్పటి వరకు అనుమానిత నోటి క్యాన్సర్ కేసులు 31,391 గుర్తిస్తే, గర్భాశయ ముఖద్వార కేసులు 20,298, రొమ్ము క్యాన్సర్ కేసులు 11,694 గుర్తించారు. వీరిని నిపుణుల సమక్షంలో మరోసారి పరీక్షి ంచి 125 గర్భాశయ ముఖద్వార, 170 రొమ్ము, 137 నోటి క్యాన్సర్ అనుమానిత కేసులను ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లకు రిఫర్ చేశారు. ఆయా కేసుల్లో ఇప్పటి వరకు యూనిట్లకు వెళ్లి పరీక్షి ంచుకున్నది 32 కేసులే. క్యాన్సర్ లక్షణాలు ఉన్నా కొందరు పరీక్షలకు వెనకాడడంతో క్షేత్రస్థాయి వాస్తవ చిత్రం మాత్రం వెలుగులోకి రావట్లేదు. అవగాహన కల్పిస్తే పరిస్థితిలో మార్పు రావచ్చు. ఎన్‌సీడీ 3.0 సర్వేలో క్యాన్సర్ పీడితుల స్క్రీనింగ్‌లో 225 ప్రశ్నలు అడిగేవారు. వీటికి సమాధానాలు రాబట్టడం సాధ్యం కాక ఆ సర్వేలో స్పష్టమైన ఫలితాలు రాలేదు. దాంతో 4.0 సర్వేలో ప్రశ్నలను 28కి కుదించారు. క్షేత్రస్థాయిలో మరింత అవగాహన కల్పించేందుకు సీహెచ్‌వోలు, ఏఎన్‌ఎంలు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, సెర్ప్ విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లనూ భాగస్వాములను చేశారు.శాఖల మధ్య సమన్వయం, కచ్చితమైన సమాచార సేకరణ, అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ, వైద్య పరీక్షలతో బాధితులను గుర్తించి ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లలో చేర్పించడం లాంటి లక్ష్యాలను వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిర్దేశించుకుంది. ఇవి సాకారమైతే లక్ష్యాలు చేరుకునే వీలుంది.

# పరకామణికేసులో నిష్పాక్షిక విచారణ

>> టిటిడి బోర్డులో కూడా చర్చచేశారు.ఓ ఉద్యోగి ఏకంగా కానుకలనే చోరీచేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందనేది బలమైన ఆరోపణలు. ఈ నేపథ్యంలో సిఐడి అధికారులు లోతైన విచారణ చేస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రెండో ప్రాకారం నిర్మాణానికి ఈనెల 27వతేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూమిపూజలో పాల్గొంటారని ఛైర్మన్ నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో టిటిడిఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, వింగ్ విఎస్‌ఒ ఎస్టీవిరామ్‌కుమార్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నర్సిరెడ్డి, పనబాకలక్ష్మి, శాంతారామ్, జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎంఎస్ రాజు,సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి,పిఆర్‌ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## సానుకూల స్పందన

>> కూడా దశలవారీగా ప్రారంభ మయ్యాయని, కొనుగోలు ప్రక్రియ మొదలైందని తెలిపారు.అయితే మోంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సిసిఐ నిర్ధేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండడంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని,మిగిలిన మూడు అంశాలైన ఎల్1,ఎల్2,ఎల్3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారిప్రారంభి ంచేలాచర్యలు,వాతావరణం కారణంగా తేమ శాతం 12శాతం నుండి 18శాతం వరకు ఉన్న పత్తిని కొనుగోలు చేస్తారని తెలిపారు.

## షాక్‌కు గురయ్యాం: హైకోర్టు

>> అధికారులు సైతం పాల్గొనేందుకుకోర్టు వెసులుబాటు కల్పించింది. తదుపరి విచారణను న్యాయస్థానం డిసెంబరు 2కి వాయివా వేసింది.

## రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి

**విజయవాడ, నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు సంబంధించిన సందడి ఆరంభం కానున్నది,ఈ నెలాఖరు లోగా ఓటర్ల జాబితా ప్రచురణ ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాల్సి ఉందని ఇటీవల ఎస్ఇసి వెల్లడించారు.

ఈ నెల 30లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు చేసి, ఈవీఎంల సన్నాహాలు పూర్తిచేయాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. ఓటింగ్ ఈవీఎంలపై నిర్వహించాలా, బ్యాలెట్ బాక్స్‌ల్లో నిర్వహించాలనే అంశం దిశలో ఎన్నికల సంఘం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. పోటీల్లో నిలిచే ఎస్ఇసీ ప్రణాళిక సిద్ధం చేసిందని సమాచారం.నోటిఫికేషన్ తరువాత ప్రస్తుతం అధికారంలో ఉన్న స్థానిక సంస్థల పాలక వర్గాలు తమ పవర్స్ కోల్పోతాయి.

## అమిత్ షా డెడ్‌లైన్‌కు ముందే హిడ్మా ఎన్‌కౌంటర్!

**న్యూఢిల్లీ, నవంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతిచెందాడు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విధించిన డెడ్‌లైన్ కంటే ముందే హిడ్మాను ఎన్‌కౌంటర్ చేశారు. నవంబర్ 30లోపే హిడ్మా ఆటకట్టించాలని భద్రతా బలగాలను అమిత్‌షా ఆదేశించినట్లు సమాచారం. 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా మృతిచెందడం గమనార్హం అని సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే మార్చి కంటే ముందుగానే నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని అంచనావేశాయి.

19-11Pg3exHNWMJQE 3 ONG_19-11Pg3exHNWMJQE.qxd 19/Nov/25 12:40 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
fb.com/vaartha Digital

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 288 పేజీలు: 12 వెల: 6.50

# రాష్ట్రమంతా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం



## ఇప్పటిదాకా 2.36 లక్షల మె.ట ధాన్యం కొనుగోలు
## పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి దాదాపు రూ. 560 కోట్ల రైతుల ఖాతాల్లో జమ చేశామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ రూరల్ లోని కానూరు సివిల్ సప్లైస్ భవన్ లో మంగళవారం ధాన్యం కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులు మాపై ఉంచిన నమ్మకం, భరోసా తో నిజాయితీగా, పారదర్శకంగా ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేస్తున్నామన్నారు. రైతులు ఆశించిన మేరకు క్షేత్ర స్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఇందుకు కృషి చేస్తూ జిల్లా స్థాయిలో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం కొనగోళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. దీనిలో భాగంగా నేటి వరకు 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి రూ. 560 కోట్ల 40 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇది గత సంవత్సరంతో పోల్చితే 30 అదనంగా పెరిగిందన్నారు. గత ఏడాది ఇదే రోజున 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహిస్తూ రైతాంగానికి కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో కొంతమంది రైతులకి కొన్ని ప్రాంతాల్లో రైస్ మిల్లర్లకు లబ్ధి చేకూర్చేలా గత ప్రభుత్వాలు చేసిన నిర్వాహకాలు అందరికే తెలిసిందేనన్నారు. గత ఏడాదితో >>2

## మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్

# మావోయిస్టు అగ్రనేత హిడ్మా హతం

### భార్య రాజె సహా మరో నలుగురు ఎన్‌కౌంటర్
### హిడ్మాపై కోటి రూపాయల రివార్డు, రాజెపై 50 లక్షలు
### మరి కొందరు మావోయిస్టులను అదుపులోకి తీసుకొన్న పోలీసులు
### విజయవాడ, రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాల్లో మొత్తం 57 మంది అరెస్టు



హిడ్మా(ఫైల్)

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత మద్ది హిడ్మా, మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో ఖతమైనట్లు ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ధృవీకరించారు. పోలీసులతో మావోయిస్టులు జరిపిన ఎదురు కాల్పుల్లోఆరుగురు చనిపోయారని, వారిలో అతని భార్య రాజే ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మావోయిస్టుల ఆటలను సాగనిచ్చేది లేదన్నారు. రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలను గుర్తించిన నేపథ్యంలో అయిదు జిల్లా మావోయిస్టులను అదుపులో తీసుకున్నామని తెలిపారు. క్యాంబింగ్ ఇంకా జరుగుతుందన్నారు. కృష్ణాజిల్లా, విజయవాడ, కాకినాడలో మావోయిస్టులను అరెస్టు చేశాం. మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశాం. అరెస్ట్ చేసిన వారిలో 9 మంది సెంట్రల్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఈరోజు ఉదయం 6.30 నుంచి 7 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. రెండ్రోజులుగాఇంటలిజెన్స్ సమాచారంతో గాలింపుచర్యలువిస్తృతం చేశామనివివ రించారు.



మంగళవారం విజయవాడ ఆటోనగర్ ప్రాంతంలో మావోయిస్టుల కోసం వెతుకుతున్న పోలీసులు

**విజయవాడలో 57 మంది మా వోయిస్టుల అరెస్టు:** కానూరు లోని కొత్త ఆటో నగర్ ప్రాంతంలో పోలీసులు, >>2

## సతీష్ మృతిపై షాక్‌కు గురయ్యాం: హైకోర్టు

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:**పరకామణి చోరీ కేసు ఫిర్యాదుదారు సతీష్ మృతిపై షాక్‌కు గురయ్యామని ఏపీ హైకోర్టు పేర్కొంది. ఫిర్యాదు దారులు, సాక్షులకు భద్రత కల్పించాలని ఆదేశించింది. పరకామణి చోరీ కేసుపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. టిటిడి మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ మృతి నేపథ్యంలో కోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. సాక్షులతో పాటు నిందితుడు రవికుమార్‌కు పోలీసు రక్షణ కల్పించాలని ఆదేశించింది. దర్యాప్తు పూర్తయ్యేవరకు రక్షణ కల్పించాలని సీఐడీ డీజీకి ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసు దర్యాప్తులో సీఐడీ డీజీ, కింది స్థాయి >>2

## జోగి రమేష్‌పై మరిన్ని కేసులు!

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్‌పై పోలీసులు మరిన్ని కేసులు నమోదు చేసే దిశలో కీలక సాక్ష్యాధారాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆయన అనుచరులు అయిదుగురిపై ఈ కేసులు నమోదు చేసారు. ఈ కేసుల్లో జోగిని నిందితునిగా నమోదు చేసేందుకు అవసరమైన సాక్ష్యాలు పోలీసులు దగ్గర ఉన్నాయంటున్నారు. కృత్తివెన్ను మండలం ఇంతేరులోని మడ, పంచాయతీ భూములను ప్రైవేటు భూములని చెప్పి పలువురు నుంచి రూ.90లక్షలు వసూలు చేసిన వైనంపై ఆయన అనుచరులు ఐదుగురిపై కృత్తివెన్ను పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. >>2

## నకిలీ మద్యం కేసు
## నిందితుల పోలీసు కస్టడీకి అనుమతి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:**నకిలీ మద్యం కేసులో నిందితుల పోలీసు కస్టడీకి 2వ సారి న్యాయస్థానం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది . నకిలీ మద్యం కేసులో కీలక నిందితులు జనార్ధన్ రావు, జగన్మోహన్ రావులను 5 రోజుల పాటు కస్టడీకి కోరుతూ ఎక్సైజ్ అధికారులు పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్ పై విచారణ జరిపిన ఎక్సైజ్ కోర్టు ఏ1 జనార్ధన్ ,ఏ2 జగన్మోహన్ లను 4 రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు విచారించుకోవచ్చని ఎక్సైజ్ అధికారులను ఆదేశించింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకు విచారించు >>2

# ఎపిని కేన్సర్ రహితం చేస్తాం

## ఆ వ్యాధితో రాష్ట్రంలో యేటా 30వేలమంది మృతి
## కొత్తగా 75 వేల కేసులు వస్తున్నాయి
## బాధితుల గుర్తింపునకే ఎన్‌సిడి 4.0కు శ్రీకారం: సిఎం చంద్రబాబు





**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీని క్యాన్సర్ రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి ప్రజలు అండగా ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. క్యాన్సర్ బాధితులను గుర్తించడానికి వీలుగా నిర్వహిస్తున్న ఎన్‌సీడీ 4.0 సర్వేకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.సకాలంలో గుర్తిస్తే కాన్యర్స్‌ను ప్రాణాంతకం కాకుండా రోగులను సంరక్షించవచ్చునన్నారు. రొమ్ము క్యాన్సరును నియంత్రించడం చాలా సులభతర పరిస్థితులు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ దిశలో ప్రపంచ స్థాయిలో వైద్యరంగ సంస్థలతో ప్రభుత్వం పలు ఒప్పందాలు చేసుకుందని తెలిపారు.ఈ మేరకు సీఎం చంద్రబాబు స్థానిక సంస్థలు, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు,ఆస్పత్రులకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సమాచార పత్రాలను పంపించారు.ఈ పత్రాల్లోని సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో క్యాన్సర్‌తో ఏటా 30 వేల మంది చనిపోతున్నారు. 75 వేల కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్‌ను గుర్తించి వారికి సరైన వైద్యం అందించి తీవ్రతను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. బాధితులను గుర్తించడానికి గతంలో చేపట్టిన ఎన్‌సీడీ (అసాంక్రమిక వ్యాధుల) 3.0 సర్వే ఫలితాలు సంతృప్తికరంగా రాలేదు. దీంతో ఈ సంవత్సరం ఏప్రిల్ 21 నుంచి సెప్టెంబరు 10వరకు 18 వేల మంది వైద్యులు, సహాయకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. క్యాన్సర్ బాధితులను గుర్తించడానికే ఎన్‌సీడీ 4.0 సర్వేకు శ్రీకారం చుట్టారు. 2026 ఏప్రిల్ నాటికి ఈ సర్వే పూర్తి అయితే వాస్తవ పరిస్థితిపై స్పష్టత రానుంది. క్యాన్సర్ కేసులను గుర్తించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలోనే ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించింది. ఈయన నేతృత్వంలో రాష్ట్రంలో క్యాన్సర్ కట్టడి చర్యలు మొదలయ్యాయి. ఎన్టీఆర్ వైద్యసేవ పరిధిలో నమోదైన క్యాన్సర్ కేసులతో పాటు ఇతర వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న కేసుల వివరాలను ఒకచోట క్రోడీకరించడం, ఎన్‌సీడీ 4.0 సర్వే ద్వారా గుర్తించిన కేసుల ఆధారంగా రాష్ట్రంలో వాస్తవ పరిస్థితిపై స్పష్టతకు రానున్నారు. ఈ డేటా, మ్యాపింగ్‌లతో ఏయే జిల్లాల్లో, మండలాల్లో, ప్రాంతాల్లో కేసుల తీవ్రత ఎక్కువగా ఉంది? ప్రమాద కారకాలేంటి? నివారణ చర్యలకు ప్రణాళికలు తదితర అంశాలతో క్యాన్సర్ అట్లాస్ రూపొందిస్తారు. ఈ సమగ్ర నివేదిక రాచపుండు కట్టడికి మార్గదర్శకమవుతుందని భావిస్తున్నారు. గత సంవత్సరం నవంబర్‌లో నిర్వహించిన ఎన్‌సీడీ 3.0సర్వేలో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ బాధితులను గుర్తించారు. నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిలో కొందరు వివరాలు చెప్పడానికి, పరీక్షలకు చేయించుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. తద్వారా వాస్తవ పరిస్థితులు అనేవి వెలుగులోకి రావడం రాలేదు. తాజా సర్వేలో కేవలం క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారిని మాత్రమే గుర్తించనున్నారు. సర్వే లక్ష్యాలపై జనంలో అవగాహన కల్పించేందుకు సామాజికమాధ్యమాల్లో విస్తృతప్రచారంతో >>2



## పత్తిరైతుల సమస్యలపై కేంద్రం సానుకూల స్పందన: మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,నవంబరు 18,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పత్తరైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిచేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార, పశుసంవర్థక, మార్కెటింగ్, పాల, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచె న్నాయుడు తెలిపారు. గతంలో లేఖద్వారా కేంద్రానికి సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించింది. దీనివల్ల పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు >>2

# పరకామణికేసులో నిష్పాక్షిక విచారణ

## టిటిడి బోర్డు నిర్ణయం
## బాధ్యులెవరైనా క్రిమినల్ కేసులు నమోదుచేయాలని తీర్మానం

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన తిరుమల పరకామణిలోచోరీ కేసు ఉదంతంపై భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, నిష్పక్షపాతంగా విచారణచేయాలని టిటిడి బోర్డు నిర్ణయించింది. ఇందుకు సిఐడి అధికారులకు అవసరమైన సహకారం టిటిడి అందిస్తుందన్నారు. ఈ కేసులో ఎంతటివారున్నా, ఎంతటివారైనా క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్రదర్యాప్తు చేయాలని తీర్మానించారు. మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ధర్మకర్తలమండలి అత్యవసర సమావేశమైంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవునికి భక్తులు విశ్వాసంతో సమర్పించే కానుకలు పరకామణి భవనంలో లెక్కించేసమయంలో రవికుమార్ అనే ప్రైవేట్ ఉద్యోగి 2023లో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేసినవిషయం పై సిఐడి విచారణ సాగిస్తోంది. ఈ కేసులో కీలకమైన, ఫిర్యాదిదారుడు పూర్వ ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ హత్యకు గురవడంతో టిటిడి బోర్డులో తీవ్రంగా చర్చించారు. అనేక మలుపులు తిరిగిన ఈ చోరీ కేసు ఉదంతంలో లోక్‌అదాలత్‌ద్వారా రాజీ చేసిన వెనుక కుట్ర ఎవరిది, ఎవరు హస్తం ఉందనేది ఇప్పుడు తేలిపోనుంది. ఇందులో దర్యాప్తు పారదర్శకంగా, వేగంగా సాగుతున్న సమయంలో పూర్వ ఏవిఎస్ఒ హత్యకు గురైనట్లు ఆరోపణలపై >>2



రథాన్ని లాగుతున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆర్‌జె.రత్నాకర్, మంత్రులు సత్యప్రసాద్, అనగాని

# వైభవంగా సత్యసాయి రథోత్సవం

## హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పలువురు మంత్రులు, ప్రముఖులు
## సత్యసాయి శతజయంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:**సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలలో భాగంగా పుట్టపర్తి పుర వీధులు సర్వం సాయి మయంగా మారాయి. ఆశేష జనవాహిని మధ్య 'సత్యసాయిరథోత్సవం' వైభవంగా జరిగింది. భక్తుల హృదయాల >>2

**నేడు ప్రధాని మోడీ పుట్టపర్తి రాక**

## తిరుమల 'వైకుంఠద్వారం'
# ఆన్‌లైన్

### తొలి మూడురోజులు ఇ-డిప్ సర్వదర్శన టోకెన్లు
### ఆ వారంరోజులు నేరుగా వస్తే సాధారణ సర్వదర్శనమే
### టిటిడి బోర్డు కీలక నిర్ణయం



మంగళవారం సమావేశమైన టిటిడి బోర్డు

**తిరుమల,నవంబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమంప్రకారం పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలను పూర్తిగా ఈ ఏడాది ఆన్‌లైన్‌లోనే విడుదలచేసేలాతిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. గతంకంటే భిన్నంగా డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి ,2026 నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1న దర్శనాలకు సంబంధించి పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఈ డిప్ ద్వారా సర్వదర్శనం టోకెన్లు విడుదల చేస్తారు. ఈ టోకెన్లు పొందిన వారిని మాత్రమే వైకుంఠద్వార దర్శనానికి అనుమతిస్తారు. జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారం రోజులు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్‌లు లేకుండా >>2

వార్త

సరిదిద్దకుండా వదిలేసిన తప్పులను మించిన ఆపదలు మరేమీ ఉండవు.

-స్వామి వివేకానంద

# సౌదీలో చిదిమేసిన రోడ్డు ప్రమాదం!


అవాంఛనీయ సంఘటనలు, అనుకోని దుర్ఘటనలు ఎదురైతే ఇక మిగిలేది శోకమే. ప్రమాదాలు జరిగి కుటుంబ సభ్యులు యావత్తూ మరణించినా, ఆ కుటుంబానికి సాన్నిహిత్యమున్న వారు మరణించినా ఇంటిల్లిపాదీ శోకసముద్రంలో మునిగిపోతే ఆ సన్నివేశాలు గమనించిన వారెవరికైనా హృదయం ద్రవించక మానదు. సంఘటన స్థలం సౌదీ అరేబియా. మక్కా నుంచి మదీనా మార్గమధ్యంలో ముషహరత్ ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 1.30 ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న బస్సొకటి 45 మంది ప్రయాణికులను పొట్టన పెట్టుకుంది. ఆ ప్రమాదంలో వారంతా అగ్నికీలలకు సజీవ దహనమయ్యారు. వారిలో ఇద్దరు కర్ణాటక వాసులూ మృత్యువాతపడ్డారు. ప్రయాణికులందరూ భారతీయులే. అదీ ముఖ్యంగా దాదాపు అందరూ మక్కా యాత్రికులే. దైవ సన్నిధానికి వచ్చిన వారు తాము తొక్కిసలాటలో చనిపోతామనో, తాము ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదాలకు గురవుతుందనో అనుకుని బయలుదేరరు. అపశకునం మాటలు మాట్లాడుకోకుండా ఆ దైవం దివ్యానుగ్రహంతో తీర్థయాత్రలకు శ్రీకారం చుడతారు. కానీ విధి మరోలా జీవితాలతో ఆటలాడుకుంటోంది. భక్తి భావం నిండుగా గుడులు, గోపురాలు, మసీదులకు వెళ్తే అక్కడ అనుకోని తొక్కిసలాటలు ఎదురు చూస్తుంటాము. పరాయివ్యక్తిని నమ్మితే మోసం కాటేస్తుంది. ఎన్నో ఆధునిక సాంకేతిక వనరులు అందుబాటులో ఉన్నా అప్రమత్తంగా ఉన్నా, అనుకోని అవాంతరాలు, అంతరాయాలు, చివరికి ఎలా వెళ్లి ఎలా ఇళ్లు చేరుతామో అంచనాకందదు. అయినా అనుకున్నట్లుగా అంతా జరుగదు. సౌదీ దుర్ఘటనలో బుగ్గిపాలైన వారి మృతదేహాలు గుర్తుపట్టేందుకు కూడా మిగల్లేదు. వారిని గుర్తించాలంటే డిఎన్ఎ టెస్టుల వల్లే సాధ్యం. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా ఉమ్రా యాత్రకు హైదరాబాద్ నుంచి 54 మంది బయలుదేరారు. వారిలో 8 మంది అదృష్టవశాత్తూ మక్కాలో ఆగిపోయారు.అదే వారికి అదృష్టానికి దారి చూపింది. బస్సు ఎక్కలేకపోయారు. వారు మాత్రమే సురక్షితంగా ఉన్నారు. బస్సెక్కిన వారంతా మృతజీవులే. ఒక్కరంటే ఒక్కడే మృత్యుంజయుడిగా మిగిలారు. చెప్పాలంటే హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం తమ మూడుతరాల వ్యక్తుల్ని కోల్పోయింది. ఆ ఇంటి పెద్ద నసీరుద్దీన్, ఆయన భార్యతో సహా 8 మంది పెద్దలు, పది మంది మనవలు, మనవరాళ్లు దుర్మరణం పాలయ్యారు. చితిలో భస్మాన్ని డిఎన్ఎకి పంపిన తర్వాతే వారెవరో గుర్తించగలిగేది. ఇలా ఒకే కుటుంబానికి చెందిన 18 మంది మృతి చెందడం అత్యంత విషాదకర సంఘటన. ఎవరికైనా మనసు కలచివేస్తుంది.మక్కా యాత్రే తమ అంతిమ ఆఖరి మజిలీయని వారు అనుకొని ఉండరు. ఈ మధ్యకాలంలో తొక్కిసలాటలు, అగ్నిప్రమాదాలు, ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అప్పుడే కలికాలం వచ్చేసిందనుకునే రోజుల్ని చూస్తున్నాము. అందుకే ఎన్నడూలేని దుస్సంఘటనలను ప్రతిరోజూ చూస్తున్నామా? అనిపిస్తుంది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, అతివేగం ప్రమాదకరమని అన్నివేళలా హెచ్చరిస్తూనే ఉన్నా జరుగరాని విషాదాలు జరిగిపోతూనే ఉన్నాయి. భారతదేశంలో జరిగే ప్రమాదాలకే మనం బెంబేలెత్తిపోతున్నాం. అతివేగం, అమిత నిర్లక్ష్యం పేరిట ఇచ్చే నినాదాలు వ్యర్థమైపోతున్నాయి. ముఖ్యంగా అర్ధరాత్రి ప్రయాణాల్లో ఎక్కువ ప్రమాదాలు జరిగేవి నడిరోడ్డు మీదనే, చీకటిలోనే. ఆ సమయానికి బస్సుల్లో ప్రయాణికులు గాఢ నిద్రలోనే ఉంటారు.నిద్రలోనే గాల్లో కలిసిపోయే ప్రయాణీకులు ప్రాణాలు ఎన్నో. భారత కాలమానం ప్రకారం సౌదీలో ప్రమాదం జరిగిన సమయం సోమవారం తెల్లవారుఝాము. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొని బస్సుకు నిప్పంటుకోగానే బస్సులోని 45 మంది అగ్నికి ఆహుతయ్యారు. ఆ సమయానికి అందరూ నిద్రలోనే ఉన్నారు. 2019లో ఒకబస్సు మరో భారీ వాహనాన్ని ఢీకొని 35మంది,2023 నుంచి మక్కా నుంచి వెళ్తున్న మరో బస్సు బ్రిడ్జిని ఢీకొట్టగా మంటలో చిక్కుకోగా 20 మంది మృత్యువాతపడ్డారు. నెలరోజుల క్రితం కర్నూలు శివారుల్లో ప్రైవేటు బస్సు మోటారు సైకిల్‌ను ఢీకొనగాగా రేగిన అగ్ని జ్వాలాలలకు ప్రయాణికులు పూర్తిగా దగ్ధమయ్యారు.15 రోజుల్నాడు చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని మరచిపోలేము. బస్సుడ్రైవర్ ఏమరుపాటుగా ఉండడం వల్లే ప్రమాదం జరిగిందని విశ్లేషిస్తున్నా అతనిప్పుడు బతికిలేడు. కనుక నిజాలు తెలియవు. నిజానికి భారతీయ రోడ్లపై ప్రమాదాలకు, సౌదీలో రోడ్లకు మధ్య జరుగుతున్న ప్రమాదాలను విశ్లేషించాలంటే సాపత్యం ఉండదు. ఒకసారి ఆ ప్రాంతానికి వెళ్లిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ చెబుతున్న దానిని బట్టి మక్కాలో బస్సులు, కార్లు గంటకు 180కి.మీ వేగంలో వెళ్తుంటాయి. అదే నిజమైతే అతివేగం నుంచి కట్టడి సాధ్యం కాదేమో. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో ఏ దేశంలోనైనా అతివేగాన్ని అరికట్టడం అత్యంత అవసరం.ప్రతి ముస్లిం తమ జీవితకాలంలో ఒకసారైనా మక్కా యాత్రకు వెళ్లిరావాలని తలపోస్తారు. ఈ యేడాది తెలంగాణ నుంచి 9వేల మందికిపైగా మక్కాకు బయలుదేరారు. నాలుగు ప్రైవేట్ ట్రావెల్ ఏజెన్సీలు వారి ప్రయాణపు ఏర్పాట్లు చూసాయి అనీసజావుగానే జరిగాయి. కానీ ఊహించని ప్రమాదానికి విగత జీవులౌతారని ఎవరూ అనుకొని ఉండరు.అందులో ప్రయాణించిన వారుహైదరాబాద్‌లోని 8 కుటుంబాలకు చెందినవారు. కుటుంబ పెద్దలు కోల్పోయిన వారూ ఉన్నారు. అలాంటి కుటుంబాల ఆలనా పాలనా చూసుకునేందుకు కూడా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అవసరం.

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నానీ పాల్కీవాలా

ఒరిమికి అపారమైన శక్తి ఉంది. దండించే అధికారం ఉన్నా దండించకపోవడం నిజమైన ఒర్మి.



ఎమ్.కె.గాంధీ

## ప్రజావాక్కు



### మనిషికి సాటిరాని కృత్రిమ మేధస్సు

డిజిటల్ యుగం వేగంగా విస్తరిస్తున్న ఈ కాలంలో కృత్రిమమేధస్సు సమాజాన్ని కొత్తదిశల్లో నడుపుతోంది. భాష, గణితం, డేటావిశ్లేషణ ఇలాంటి అనేక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతవేగంతో ముందుకు సాగుతున్నప్పటికీ, అది మనిషి సహజమేధస్సును భర్తీ చేయగలదనే అపోహమరింత ప్రమాదకరం. ఎందుకంటే యంత్రాలువేగాన్ని,ఖచ్చితత్వాన్ని అందించగలిగినా, భావోద్వేగం, నైతికత, సానుభూతి, సృజనాత్మకత ఇలాంటి మానవ విలువలను అవి పునరుత్పత్తి చేయలేవు. కృత్రిమ మేధస్సు అతిపెద్ద శక్తి దాని విశ్లేషణ సామర్థ్యం. వైద్యం నుంచి రవాణా వరకు,పంటల ఆరోగ్యం నుంచి వాతావరణ అంచనాల వరకు అన్నిరంగాల్లో ఇది సమర్థతను పెంచుతోంది.వ్యాధులను ప్రారంభదశలో గుర్తించడం,ట్రాఫిక్‌నియంత్రణ, లాజిస్టిక్స్‌లో వృథా తగ్గించడం వంటి అభివృద్ధులుప్రజలకు స్పష్టమైన ప్రయోజనాలను అందిస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### టీజీ సీడ్స్ బిల్లుపై రైతుల ఆందోళనలు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన టీజీ సీడ్స్ బిల్లు, 1966,1983లో అమలులోకి వచ్చిన పాత విత్తన చట్టాలను భర్తీచేస్తూ,విత్తనాలనాణ్యత నియంత్రణను మరింత కఠినతరం చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తోంది. వ్యవసాయ రంగం వేగంగా మారుతున్న ఈ కాలంలో, జీవ సాంకేతికత ప్రాభవం పెరుగుతున్న నేపథ్యంలో, నూతన చట్టం అవసరం అనడం సందేహం లేదు. పాడు విత్తనాల కారణంగా సంవత్సరాలుగా నష్టపోతున్న రైతు లకు ఇది కొంతవరకు రక్షణనిచ్చే ప్రయత్నమే. అయితే, ఈ బిల్లుకు సంబంధించి రైతులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు గణనీయమైనవే.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

చలికాలం వచ్చింది. చలి తీవ్రత పెరుగుతుంది. మంచు కురుస్తుంది.మంచులోఎదుటివాహనాలు కనిపించక పోవటం వల్ల, డ్రైవర్లు సరైన జాగ్రత్తలు పాటించక పోవటం వల్ల, రోడ్డు ప్రమాదాలు జరిగి, పలువురి ప్రాణాలు గాలిలోకలిసేప్రమాదంవుంది.మంచు కురుస్తున్నప్పుడు ప్రయాణాలకివిరామమిచ్చి,సరైనప్రణాళికలుసిద్ధం చేసుకోవాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

### సుప్రీం ఆదేశాలను అమలు చేయాలి

గ్రామాలలో మున్సిపల్ కార్పొరేషన్ వీధిలలో కుక్కలే మనుషుల ప్రాణాలు తోడేస్తున్నాయి. రక్తంరుచి మరిగినట్టుగా మనుషులపైదాడిచేసి కరుస్తున్నాయి.ఈ మధ్యకాలంలోవీధి కుక్కలు సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. చిన్నపిల్లలపై అవి క్రూరంగా దాడిచేస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. ఆ రాష్ట్రం, ఈ రాష్ట్రమన్న తేడాలేదు. దేశమంతా ఇదే పరిస్థితి. ఈనేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం జనసమ్మర్ధ ప్రాంతాల్లో అస్సలు వీధికుక్కలు కనబడకూడదంటూ తీర్పునిచ్చి సంచలనం సృష్టించింది. జనం తిరిగే ప్రాంతాల్లో వీధికుక్కలు ఉండకూడదు.. తక్షణమే వాటిని రక్షణ కేంద్రాలకు తరలించి సంతాన నియంత్రణ చికిత్సలు చేయాలని కీలక ఆదేశాలు జారీచేసింది.

- సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

### ధర్మపురిలో సమస్యల తిష్ట

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో సమస్యలు తిష్ట వేశాయి ఎక్కడ చూసిన చెత్త చెదారంతో నిండివుంది. నిత్యం వేలాది మంది భక్తులు ఈ ఆలయానికి వచ్చి గోదావరిలో పుణ్య స్నానం చేసి దర్శనం చేసుకుంటారు. కార్తీక మాసంలో ఎక్కువగా వస్తారు. ఆలయం లోపల కుక్కలు గుంపులుగా తిరుగుతూ ఉన్నాయి. ఎక్కడ దాడి చేస్తాయో అని భక్తులు భయం గుప్పిట్లో దర్శనం చేసుకుంటున్నారు. ధర్మపురి బస్టాండ్‌లో వున్న మరుగు దొడ్లు కంపు కొడుతూ ఉన్నాయి.నీటి సౌకర్యంలేదు. నగర పాలకసంస్థ అధికారులు ఆలయ అధికారులు స్పందించిధర్మపురి ఆలయ పవిత్రతను కాపాడాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### జూనియర్ కాలేజీల అడ్మిషన్ల దందా

తెలంగాణలో ప్రైవేట్ జూనియర్ కాలేజీలు వచ్చే రానున్న విద్యాసంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు తీసుకోవడం అనేది ఒక దందాగా మారింది. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా, ముఖ్యంగా పదోతరగతి పరీక్షలు ముగియకముందే అడ్మిషన్లు మొదలుపెట్టి, అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈముందస్తు అడ్మిషన్ల ద్వారా విద్యార్థులను ఆకర్షించడానికి, ఫీజులు ఎక్కువ వసూలు చేయడానికి విద్యాశాఖ నిర్దేశించిన అడ్మిషన్ల షెడ్యూల్‌కు ముందే ప్రైవేట్ కాలేజీలు అడ్మిషన్లు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధం అయినప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నాయి. మరో మూడు నెలలకు కొత్త ఫీజు ఉంటుందని ఒత్తిడి చేస్తున్నాయి.

- పొద్దుటూరి జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అసైన్డ్ భూములు కార్పొరేట్లకు అప్పగింత!

**రాష్ట్రంలోకార్పొరేట్, కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ముమ్మరం చేయచూస్తున్నారు. లీజుకి తీసుకున్న భూముల్లో తమ ఇష్టం వచ్చిన పంటలను కార్పొరేట్లు పండిస్తారు.ఫలితంగా ఆహార పంటల కొరత ఏర్పడుతుంది. ఏదేశమైనా, రాష్ట్రమైనా భూసంస్కరణలు అమలు జరపకుండా పారిశ్రామిక అభివృద్ధిని సాధించలేవు. రాష్ట్రంలో భూసంస్కరణల అమలు బూటకంగా మారి పేదలకుభూమి దక్కలేదు. భూసంబం ధాల్లో మౌలికమైన మార్పులు రాలేదు. పాలక ప్రభుత్వాలు పేదలకు భూములు పంచకుండా, అసైన్డ్ భూములు, నిషేధిత భూములు, చిన్న, సన్నకారు రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు చేస్తున్నది. కార్పొరేట్ సంస్థలకు భూములు కట్టబెట్టే రాష్ట్రం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ, లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములు, నిషేధిత 22ఎ భూములు, మిగులు భూములు, అటవీ బంజరు భూములు పేదలకు పంపిణీ చేయాలని గ్రామీణ పేదలు, పేద రైతులు ఉద్యమించాలి.**

బొల్లిముంతసాంబశివరావు

అసైన్డ్ చట్టసవరణకు చంద్రబాబు నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వ మంత్రివర్గం ఆమోదించింది. ఈ చట్టసవరణతో తమ భూములను రైతులు లీజుకి ఇచ్చుకోవచ్చని, లీజు ద్వారా 30నుంచి 40 వేలు పొందవచ్చని రైతాంగాన్ని మభ్యపెడుతుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ఇక నుంచి కూటమి ప్రభుత్వం అసైన్డ్ భూములు కేటాయిస్తుంది. ఆయా కంపెనీలు రాష్ట్రానికి రావడానికి ఆసక్తి చూపడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రివర్గం నిర్ణయం ప్రకటించింది. ప్రైవేట్ కంపెనీలకు లీజుకు ఇచ్చేందుకు 26,43,500 ఎకరాలను గుర్తించారు. న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఇడిసిఎపి) రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేసే రూరల్ బోర్డు ద్వారా లీజు ప్రక్రియ జరుగుతుంది.ఇప్పటికే పరిశ్రమలు నెలకొల్పినవారు, విస్తరణ అవసరాలకు భూములు తీసుకోవచ్చని చెప్పింది. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాల్లోనూ కంపెనీలు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చు.కంపెనీలు ప్రైవేట్ భూములను లీజుకి తీసుకుని ఉంటే, ఆ భూ యజమానులు ప్రయోజనం పొందేలా విధివిధానాలు రూపొందించారు. లీజు కింద అసైన్డ్ రైతులు పొందినట్లే ఏడాదికి లీజు డబ్బులు పొందవచ్చు.కౌలుకి ఇచ్చిన రైతుకుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని నిబంధనల్లో పేర్కొన్నారు. దీనివల్ల రైతుకు నికర ఆదాయం వస్తుందని చెప్పటమంటే, రైతులను మోసగించడమే. అధికారం చేతులు మారకముందు నుంచి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన వ్యవసాయకూలీలు (వీరిలో ఎక్కువ మంది దళితులు ఉన్నారు), పేద రైతులు బంజరు, ఫోరంబోకు భూములు, సముద్ర తీర భూములు ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారు.ఈభూములకు పట్టాలు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయకూలీ సంఘం అనేక ఆందోళనలు చేశాయి. ఆందోళనల ఫలితంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం భూములకు డిపట్టాలు ఇవ్వటం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన కొన్ని భూములు వెంటనే సేద్యానికి అనుకూలంగా లేకపోవడంతో, అలాంటి భూములు అన్యాక్రాంతం అయ్యాయి. భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం బలంగా ముందుకు రావడంతో ఆనాటి ప్రభుత్వం 9/1977 లో అసైన్డ్ చట్టం చేయడం జరిగింది. ఈ చట్టంలో అసైన్డ్ భూములు అమ్మటం,కొనటం నేరం. అలా చేసినవారు శిక్షలకు గురౌతారు. అన్యాక్రాంతమైన భూమి తిరిగి గుర్తించడానికి ఇవ్వటం అలా కాని పక్షంలో అర్హులైన మరో లబ్ధిదారునికి ఇవ్వాలి. ఈచట్టం చేసిన తర్వాత కూడా కొందరు బడాబాబులు అసైన్డ్ భూములు కబ్జా చేయటం జరిగింది. 2002లో అసైన్డ్ భూములు అమ్ముకోవటానికి అవకాశం కల్పిస్తూ జీవో తీసుకువచ్చే ప్రయత్నం చేయగా తీవ్ర వ్యతిరేకత వల్ల ఉపసంహరించుకుంది. అసైన్డ్ ఉన్నా భూములు కబ్జాఅవుతున్నా,దాన్ని నివారించకుండా,రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అసైన్డ్ చట్టాన్ని సవరిస్తూ 2006లో ఆర్డినెన్స్ జారీచేసి శాసనసభ ఆమోదం పొందింది. చట్టంలోని 4వ సెక్షన్, బిక్లాజు సవరణ ద్వారా అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకుని తిరిగి పేదలకే ఇవ్వాలనే నిబంధన నుంచి మినహాయింపు పొంది అమ్మేహక్కు, ఇష్ట



మైనవారికి ఇచ్చే అధికారం ప్రభుత్వం పొందింది. ఈ చట్టసవరణ పేదలను భూములకు దూరం చేయడమే కాకుండా సెజ్లకు కట్టబెట్టే చర్యలు తీసుకుంది. కూటమి ప్రభుత్వం అసైన్డ్ భూముల లెక్కలు తేల్చేందుకు జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తూ రెవిన్యూశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు రెవిన్యూ ప్రత్యేక కార్యదర్శి, ఏపీల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జీవో 104 జారీచేశారు. ఈ జిల్లా కమిటీకి ఇన్‌చార్జ్ మంత్రి చైర్మన్‌గా ఉంటాడు. జిల్లాకి చెందిన మంత్రులు సభ్యులుగా, జిల్లా కలెక్టర్ కన్వీనర్‌గా ఉంటారు. ఈక్రమంలో నిషేధిత 22ఎ జాబితా నుంచి తొలగించిన భూములు 13,59,000 ఎకరాలు ఉన్నాయని, ఇందులో 13,57,000 లక్షల ఎకరాల భూములను ప్రభుత్వం వెరిఫై చేసిందని చెబుతున్నారు. నిషేధిత 22ఎ భూములంటే ప్రభుత్వ యాజమాన్యం,చట్టపరమైన వివాదాలు, సీలింగ్ పరిమితుల కారణాలవల్ల రిజిస్ట్రేషన్ కాకుండా నిషేధించబడిన భూములు. ఈభూములు అమ్మడం, కొనడం, రుణం కోసం తనకా పెట్టడం సాధ్యంకాదు. ఇవి రిజిస్ట్రేషన్ చేయబడవు. అలాంటి భూములను నిషేధం నుంచి తొలగించి వాటిని లీజుకి ఇచ్చుకోవచ్చని పేర్కొంది. అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైతే, ఆ భూములు తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకే పంపిణీ చేయాలి.కాని కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధమైన చర్యలు తీసుకుంది. అన్యాక్రాంతం పేరుతో అసైన్డ్ భూములను, నిషేధం నుంచి తొలగించిన 22ఎ భూములు 13.59,000 ఎకరాలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నది. కార్పొరేట్లకు ఆ భూములను 99 సంవత్సరాల లీజుకి ఇవ్వటం అంటే, శాశ్వతంగా భూములు వారికి కట్టబెట్టటమే. పేదలను భూములకు దూరం చేసి వారిని కూలీలుగా మార్చడమే. గతంలో చంద్రబాబు ప్రోద్బలంతో కుప్పంలో కాంట్రాక్ట్ వ్యవసాయానికిభూములు ఇచ్చిన రైతులకు వచ్చిన చేదు అనుభవాలు ఇంకా వారిని వెంటాడుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాగుకి యోగ్యమైన భూమి కోటి, లక్ష ఎకరాలు. రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 37 శాతం ఉంది. సాగు యోగ్యంగాని భూమి మూడు లక్షల ఎకరాలు ఉంది. సాగు భూమి సేద్యం చేసేవారికి చెందాలి. దేశంలో, రాష్ట్రంలో అందుకు విరుద్ధంగా సేద్యం చేయని పరాన్న బుక్కులైన భూస్వాముల వద్ద భూమి బంధించబడి ఉంది. 1973లో చేసిన భూసంస్కరణల చట్టం ద్వారా మిగులు భూమి 18 లక్షల ఎకరాలు. దాన్ని కుదింపులతో 7.9 లక్షలుగా తేల్చారు. అందులో 6.46 లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకుని 5.92 లక్షల ఎకరాలను 4లక్షల,79 వేలమందికి పంపిణీ చేసినట్లు పాలకులు లెక్కలు చెబుతున్నారు. దీన్ని గమనిస్తే భూసంస్కరణల చట్టం ఎంత బూటకంగా అమలు జరిగింది తెలుస్తున్నది. చంద్రబాబునాయుడు భూసంస్కరణలకు, చిన్న రైతుల వ్యవసాయానికి వ్యతిరేకం. వ్యవసాయం దండగ అని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. దాన్ని ఆచరణలో పెట్టడానికే లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలుఅమలు చేస్తున్నారు. ఆ విధంగా రాష్ట్రంలో కార్పొరేట్, కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ముమ్మరం చేయ చూస్తున్నారు.లీజుకి తీసుకున్న భూముల్లో తమ ఇష్టం వచ్చిన పంటలను కార్పొరేట్లు పండిస్తారు.ఫలితంగా ఆహార పంటల కొరత ఏర్పడుతుంది. ఏదేశమైనా, రాష్ట్రమైనా భూసంస్కరణలు అమలు జరపకుండా పారిశ్రామిక అభివృద్ధిని సాధించలేవు. రాష్ట్రంలో భూసంస్కరణల అమలు బూటకంగా మారి పేదలకుభూమి దక్కలేదు. భూసంబంధాల్లో మౌలికమైన మార్పులురాలేదు. పాలక ప్రభుత్వాలు పేదలకు భూములు పంచకుండా,అసైన్డ్ భూములు, నిషేధిత భూములు, చిన్న, సన్నకారు రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు చేస్తున్నది. కార్పొరేట్ సంస్థలకు భూములు కట్టబెట్టే రాష్ట్రం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ, లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములు,నిషేధిత 22ఎ భూములు, మిగులు భూములు, అటవీ బంజరు భూములు పేదలకు పంపిణీ చేయాలని గ్రామీణ పేదలు, పేద రైతులు ఉద్యమించాలి. ●

# ఊబకాయులలో నానాటికీ పెరుగుతున్న గుండె జబ్బులు!

బుగ్గన మధుసూదనరెడ్డి

ప్రపంచవ్యాప్తంగా గడిచిన నాలుగు దశాబ్దాల్లో ఊబకాయుల సంఖ్యరెట్టింపు అవుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం.ఎందుకంటే ఇలా మానవాళి ఓ పద్ధతి పాడు లేకుండా ఇష్టానుసారం తమ ఒళ్లను పెంచుకుంటూ పోతేమాత్రం ప్రాణాంతకర వ్యాధులు అయిన గుండె జబ్బులు టైపు 2 డయాబెటీస్ బారిన పడే అవకాశాలు మూడు రెట్లు అధికం అని ఎంతో అనుభవాజ్ఞులు, తల పండిన డాక్టర్లు సైతం సెలవిస్తుండటాన్ని బట్టి స్థులకాయం అనేది మానవాళి జీవితాలను ఎంతటి ప్రమాదకర పరిస్థితులలోకి నెట్టి వేస్తున్నదో మనం ఇట్టే ఊహించవచ్చు. ముఖ్యంగా జంక్ ఫుడ్స్‌ను ఎక్కువగా తీసుకుంటుండటం, వేళ కానీ వేళల్లో భోజనానికి ఉపక్రమించడం, తాము చేసే పనిలో పూర్తిగా నిమగ్నం అయ్యి, పీకలదాకా కూరుకుపోయి భోజనాన్ని సైతం వాయిదా వేయడంతో పాటు, ఎడాపెడా చిరుతిండ్లు అంటే బిస్కెట్లు, స్నాక్స్, మిక్చర్, ఐస్ క్రీమ్స్, సమోసా వంటి వాటిని తీసుకుంటూ ఉండటం మూలాన మన శరీరం అదుపుతప్పి కొలెస్ట్రాల్, కొవ్వు శాతం మన శరీరంలో పెరిగిపోయి అధిక బరువు మనకు సంప్రాప్తించే ఆనారోగ్య పరిస్థితులు ప్రస్తుత సమాజంలో ఎక్కువగా పొడచూపుతుండటం ఎంతైనా కడు బాధాకరమైన, శోచనీయమైన విషయం. ఒక విధంగా చెప్పాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఊబకాయం, స్థులకాయం అనేది మానవాళికి ఓ పెను శాపంగా పరిణమించింది అనే మాట సత్యదూరం కాదు. అందులో భాగంగా పరిస్థితులు అనేవి ఎంతటి దారుణ, దయనీయ పరిస్థితుల్లోకి నెట్టివేయబడిందో అనే విషయానికి వస్తే ప్రతి ముగ్గురు ఊబకాయుల్లో ఇద్దరి మరణాలకు గుండె జబ్బులే ప్రధాన కారణమని ఇటీవల ఓఅధ్యయనం తెలియజేసింది అంటే ఊబకాయం అనేది మానవాళి జీవితాలను ఏ స్థాయిలో ఆడుకుంటుందో, ఏ తరహాలో వారిని ప్రాణాపాయ స్థితిలోకి నెట్టివేస్తున్నదో తెలుసుకుంటుంటేనే మన గుండెలు, హృదయాలు ఒక్కసారిగా జలదరించడంతో పాటు, బరువెక్కుతాయి. అంతేకాదు మన శరీరానికి సైతం ఒక్కసారిగా తీవ్ర ఆందోళనతో ముచ్చెమటలు పట్టడం తథ్యం. ఇక ముఖ్యంగా స్థులకాయుల్లో పొడచూపే జబ్బుల విషయానికి వస్తే గుండె వైఫల్యం,కొవ్వు పేరుకుపోవడం,రక్తం గడ్డ కట్టడం,గుండె కొట్టుకోవడంలో అసమతుల్యత వంటి ప్రమాదాలు ఎల్లవేళలా మన వెన్నంటి వుంటాయని ఓ పేరు మోసిన సర్వే సంస్థ వారు తమ అభిప్రాయాన్ని కుండలు బద్దలు కొట్టినట్లు తెలియజేయడంతో ఖచ్చితంగా మనమంతా స్థులకాయాన్ని తక్కువ అంచనా వేయడానికి వీలులేదని, ఆ విషయంలో ఏమరుపాటు ఏ మాత్రం తగదనే చేదు వాస్తవాన్ని వీలయినంత త్వరగా ప్రతి ఊబకాయుడు గ్రహించి సత్వరమే తన హెవీ బాడీని,భారీ శరీర ఆకృతిని తగ్గించుకునే దిశగా చాలా తీవ్ర కసరత్తు చేయక తప్పదు కాక తప్పదు. ఏదిఏమైనా సాధారణ బరువు వున్న వారితో పోలిస్తే అధిక బరువు వున్న 29-49ఏళ్ల వయసు గల పురుషుల్లో 78 శాతం, మహిళల్లో 65 శాతం అధిక రక్తపోటును బాడీమాస్ ఇండెక్స్ (బిఎంఐ) ఎక్కువగా ఉండటమే కారణం. అదేమాదిరి స్థులకాయుల గుండెకు రక్తం సరాఫరాలో ఏర్పడే ఇబ్బందిని 'ఇస్కామిక్ హార్ట్ డిసీజ్' అంటారు. దీనికి ప్రధాన కారణం పొగ త్రాగడం,బీపీ,షుగర్,రక్తంలో కొలెస్ట్రాల్ వంటివి ప్రధాన భూమికను పోషిస్తాయి అన్న మాట. అంతిమంగా మానవాళి చేయాల్సిన తక్షణ కర్తవ్యం ఏమంటే తమ తమ శరీర బరువును అదుపులో పెట్టుకోవడం,ఎందుకంటే చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే కన్నా ముందే మేల్కొని తమ శరీరాన్ని ఎలాంటి పరిస్థితుల్లో ఊబకాయం బారిన పడకుండా చూసుకుంటే మంచిది. ●

# పరిశుభ్రత చర్యలే అభివృద్ధికి తొలిమెట్టు

డి జయరాం

స్వచ్ఛ భారత్ వంటి జాతీయ కార్యక్రమాల ద్వారా దేశం బహిరంగ మల విసర్జన రహితస్థితిని సాధించడంలో గణనీయమైన ప్రగతి సాధించింది. అయితే మరుగుదొడ్ల నిర్మాణం వలన కలిగే అపారమైన ప్రయోజనాలను పూర్తిగా అందుకోవాలంటే, నిర్మాణానంతరం ఎదురయ్యే నిర్వహణ, వినియోగ అలవాట్ల సవాళ్లను కూడా అదే స్థాయిలో అర్థం చేసుకోవాలి. పరిశుభ్రత అనేది కేవలం ఒక సౌకర్యం కాదు. ఇది దేశ పౌరుల ఆరోగ్యం, గౌరవం ఆర్థిక అభివృద్ధికి మూల స్తంభం. మరుగుదొడ్ల కల్పన అనేది కేవలం ఒక పౌర సదుపాయంగా కాకుండా బహుముఖ ప్రయోజనాలు అందించే సామాజిక పెట్టుబడిగా చూడాలి. మరుగుదొడ్ల కల్పన వలన కలిగిన అతి ముఖ్యమైన ప్రయోజనం మహిళల భద్రత, గౌరవం మెరుగుపడటం. బహిరంగ మల విసర్జనకు వెళ్లవలసి వచ్చినప్పుడు ముఖ్యంగా చీకటి పడిన తర్వాత, మహిళలు లైంగిక వేధింపులు, ప్రమాదాలు, మానసిక ఆందోళన వంటి సమస్యలను ఎదుర్కొనేవారు. వ్యక్తిగత మరుగుదొడ్ల లభ్యత వలన, మహిళలు ఈ రకమైన సామాజిక భయం నుండి విముక్తి పొందారు. ఇది మహిళల ఆత్మగౌరవాన్ని పెంచింది. సమాజంలో వారి భద్రతా స్థాయిని బలోపేతం చేసింది. యుక్త వయస్సు బాలికలు సరైన మరుగుదొడ్ల సదుపాయం కారణంగా పాఠశాలలకు హాజరు కావడం పెరిగింది. పరిశుభ్రమైన మరుగుదొడ్ల వినియోగం వలన అతి ముఖ్యంగా ప్రజా ఆరోగ్యం మెరుగుపడుతుంది. బహిరంగ మల విసర్జన పద్ధతులు నీరు, ఆహారం, నేలను కలుషితం చేస్తాయి. దీని వలన పిల్లలు, వృద్ధులలో డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి తీవ్రమైన అంటువ్యాధులు వేగంగా వ్యాపిస్తాయి. మరుగుదొడ్ల వినియోగం, ఈ వ్యాధులకుకారణమయ్యే వ్యాధి కారకాలు పర్యావరణంలోకి చేరకుండా అడ్డుకుంటుంది. ఈ వ్యాధుల నియంత్రణ వలన అటు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థపై భారం తగ్గడంతో పాటు, ఇటు పేద కుటుంబాలు చికిత్స కోసం ఖర్చుపెట్టవలసిన ఆదాయ నష్టంతగ్గుతుంది. పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్యవంతమైన సమాజాన్ని సృష్టిస్తుంది. ప్రజలు తరచుగా అనారోగ్యంబారిన పడకుండా ఉన్నప్పుడు, వారి ఉత్పాదకత పెరుగుతుంది. అనారోగ్యంతో సెలవులు తీసుకోవడం తగ్గుతుంది. తద్వారా ఉద్యోగులు, కూలీలు నిరంతరంగా పనిచేయగలుగుతారు. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం, పారిశుద్ధం, పరిశుభ్రతలో పెట్టుబడి పెట్టడం వలన ఆరోగ్య ఖర్చులు తగ్గి, జాతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఈ విధంగా, మరుగుదొడ్ల కల్పన దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)కి పరోక్షంగా దోహదం చేస్తుంది. డబ్ల్యూహెచ్ఓ నివేదిక ప్రకారం 2014తో పోలిస్తే 2019లో దేశంలో మూడు లక్షల డయేరియా మరణాలు నివారించబడ్డాయి. ఆరోగ్య ఖర్చులు తగ్గినందున సగటున ఒక కుటుంబం సాలీనా 50,000 రూపాయలు ఆదా చేసింది. భూగర్భ జలాల కాలుష్యం 12.70 రెట్లు తగ్గాయి. ఆగస్టు 2017 లో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ఒక స్వతంత్ర సర్వే,మొత్తం జాతీయ గ్రామీణ గృహ పారిశుధ్య కవరేజ్ 62.5 కి,



మరుగుదొడ్ల వినియోగం 91.3కు పెరిగిందని నివేదించింది. గ్రామీణ ప్రాంతాల్లో 99శాతం గృహాలు,100శాతం మరుగుదొడ్ల వినియోగంతో హరియాణా అగ్రస్థానంలో నిలిచింది. మరుగుదొడ్డి లేని వారిసంఖ్య 55 కోట్ల నుంచి 50 కోట్లకు తగ్గిందని యునిసెఫ్ తెలిపింది. మరుగుదొడ్డిని 96 శాతం మంది ఉపయోగిస్తున్నారని ప్రపంచ బ్యాంకు నివేదించింది. మరుగుదొడ్ల నిర్మాణంలో విజయం సాధించినప్పటికీ ఆ ప్రయోజనాలను పూర్తిగా అందుకోవాలంటే అనేక వ్యవస్థాపరమైన, సామాజిక సవాళ్లను అధిగమించాలి. మరుగుదొడ్ల నిర్మాణానంతరం ఎదురయ్యే అతిపెద్ద సమస్య సరైన నిర్వహణ, నీటి లభ్యత లేకపోవడం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో లేదా నీటికొరత ఉన్న ప్రాంతాలలో, మరుగుదొడ్లు నిర్మించినా, వాటిని శుభ్రపరచడానికి తగినంత నీరు ఉండకపోవడం వలన అవి ఉపయోగించడానికి వీలు లేకుండా పోతున్నాయి. మరుగుదొడ్లు మురికిగా ఉంటే, ప్రజలుతిరిగి బహిరంగ మల విసర్జనకు మొగ్గు చూపుతారు.మురుగునీటి నిర్వహణ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన, ఆ వ్యర్థాలు తిరిగి పర్యావరణంలోకి చేరి, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. సాంకేతిక పరిష్కారం కంటే ప్రవర్తనా మార్పు తీసుకురావడం చాలా కష్టం. తరతరాలుగా బహిరంగ మల విసర్జనకు అలవాటు పడిన వర్గాలలో మరుగుదొడ్లను ఉపయోగించడం అనేది ఆమోదయోగ్యం కాని సామాజిక, సాంస్కృతిక అలవాటుగా మారింది. చాలా మంది బహిరంగ మల విసర్జనను 'స్వచ్ఛత'గా భావిస్తారు, ఎందుకంటే మరుగుదొడ్లు 'మురికిని' ఒకే చోట నిల్వ చేస్తాయి. ఈ మానసిక ప్రతిఘటనను అధిగమించడానికి నిరంతర సామాజిక చైతన్యం అవసరం. పట్టణ ప్రాంతాలలో, ముఖ్యంగా రద్దీగా ఉండే మురికివాడల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడానికి స్థలం లభించకపోవడం ప్రధాన సమస్య. ఇక్కడ సామాజిక మరుగుదొడ్లు అవసరం. కానీ ఈ సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం నాణ్యత, నిర్వహణ లోపాలు కారణంగా అవి తరచుగా అపరిశుభ్రంగా, పనికిరాకుండా పోతున్నాయి. పట్టణ ప్రణాళికలో పారిశుధ్య వ్యవస్థకు తగిన ప్రాధాన్యత లభించకపోవడం వలన, సమస్య మరింత జటిలమవుతోంది. మరుగుదొడ్ల ఉపయోగాలు పూర్తిగా అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వం, సమాజం ప్రజలు కలిసి పనిచేయాలి. ప్రభుత్వం నీటి సంరక్షణ మురుగునీటి శుద్ధిపై దృష్టి సారించాలి. ప్రతి ఇంటి మరుగుదొడ్డిని ఒక చిన్నవ్యర్థ శుద్ధి కేంద్రంతో అనుసంధానం చేసే స్థిరమైన టెక్నాలజీని ప్రోత్సహించాలి. సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యతను పారదర్శకతతో కూడిన స్థానిక మహిళాస్వయం సహాయక బృందాలు లేదా సామాజికసంస్థలకు అప్పగించి,వారికి ఆర్థిక మద్దతు అందించాలి. విద్య,ఆరోగ్య కార్యకర్తల ద్వారా చైతన్యం కలిగించాలి. పాఠశాలల్లో విద్యార్థులకు,ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాలలో మహిళలకు పరిశుభ్రత తాలూకా శాస్త్రీయ, ఆర్థిక ప్రయోజనాలపై చైతన్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి. బహిరంగ మల విసర్జన వలన కలిగే ప్రమాదాలు, మరుగుదొడ్లు వాడటం వలన కలిగే సామాజిక, ఆరోగ్య ప్రయోజనాలను స్పష్టంగా వివరించాలి. ప్రవర్తనా మార్పు అనేది ఒక రాత్రిలో జరిగేది కాదు, దీనికి దీర్ఘకాలిక కృషి అవసరం. ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా భారతదేశం మరుగుదొడ్ల నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ,వినియోగ అలవాట్లు, నిర్వహణ అనే రెండు ముఖ్యమైన సవాళ్లను అధిగమించవలసి ఉంది. పరిశుభ్రతను ఒక సామాజిక బాధ్యతగా భావించి, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పౌరులు కలిసి పనిచేసినప్పుడే ఈ ప్రయోజనాలు పూర్తి స్థాయిలో సమాజానికి అందుతాయి. ఈ నిరంతర సంకల్పం ద్వారానే భారతదేశం ఆరోగ్యవంతమైన, సుస్థిరమైన, గౌరవప్రదమైన భవిష్యత్తు వైపు సాగగలదు. పరిశుభ్రతలో విజయం సాధించడంఅనేది దేశ సమగ్రాభివృద్ధికి అనివార్యమైన తొలి మెట్టు. ●

# మనస్థాపానికి గురై వృద్ధుడు ఆత్మహత్య

**కొనకనమిట్ల, నవంబర్ 18, ప్రభాతవార్త**



మనస్థాపంతో పురుగుల మందు తాగి వృద్ధుడు సోమిశెట్టి శ్రీరాములు(70) చిన్నారికట్ల సబ్ స్టేషన్ సమీపంలోని ఎర్రవాగు వద్దమృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చిందని పోలీసులు తెలిపారు. పామూరు అంకాలమ్మ వీధికి చెందిన మృతుడు శ్రీరాములు అక్కడ రైస్ మిల్లులో పని చేస్తూ ఏడాది క్రితం మానేశాడు. మధ్యలో కుమారుణ్ణి పనిలో పెట్టారు. కుమారుడు సక్రమంగా రైస్ మిల్లు పనికి వెళ్లకపోవడంతో రైస్ మిల్లు ఓనర్ పలుమార్లు కుమారుని గురించి చెప్పడం, కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి గురై చిన్నారికట్ల సమీపంలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య రవణమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనుమాన స్పద స్థితిలో ఏమైనా మృతి చెందాడా అనే కోణంలో కూడా విచారిస్తున్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

# దుర్గామల్లేశ్వర దేవస్థానంలో 3 క్వింటాళ్ల అఖండ కర్పూర జ్యోతి

**మార్టూరు, నవంబర్ 18, ప్రభాతవార్త**

మార్టూరులోని దుర్గామల్లేశ్వర దేవస్థానం నందు మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు







నిర్వహించారు. దేవస్థానం నందు 3 క్వింటాళ్ల అఖండ కర్పూర జ్యోతిని వెలిగించారు. ఈ కర్పూర కాంతి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. దేవాలయ పూజారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పనుల్లో ఉత్తమ పనితీరు

**- జాతీయ స్థాయిలో రెండో స్థానం**

**- కేంద్ర జలశక్తి శాఖ మంత్రి పాటిల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రాజాబాబు**





**ఒంగోలు, ప్రభాతవార్త**

వాననీటిని ఒడిసిపట్టడంలో జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. అడుగంటిన భూగర్భ నీటి మట్టాన్ని తిరిగి ఆశవాహ స్థితికి తీసుకురావడంలో సఫలీకృతమైంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే వెచ్చి.. ప్రశంసా పత్రం ఇచ్చి.. శభాష్ అంటూ వెన్ను తట్టి అభినందించింది. ఔను.. వాటర్ షెడ్ పనులలో భాగంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులకు కేంద్ర జలశక్తి శాఖ మురిసిపోయింది. జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా రెండవ జాతీయ ఉత్తమ నీటి పురష్కారంఅవార్డునుప్రకటించింది. మంగళవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఈ అవార్డు అందుకున్నారు. ఆరవ జాతీయ ఉత్తమ జలపంచాయతీ అవార్డుకు కనిగిరి నియోజకవర్గం పెద్దచెర్లోపల్లి మండలం, మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది.

**ఇదీ నేపథ్యం :**

2022-23 సంవత్సరంలో జిల్లాలో డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకంలో భాగంగా నీటి సంరక్షణ పనులను చేపట్టారు. వాటర్ షెడ్ నిధులు, ఇతర డిపార్టుమెంట్ల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. ఇందులో భాగంగా రిడ్జ్-టు - వ్యాలీ విధానంలో వివిధ రకాలైన సహజ వనరుల యాజమాన్యపు పనులు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో, భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఉత్తమ పద్ధతులను పాటించారు. ఖండిత కంచకాల పనులు, చిన్న ఊట కుంటలు, పెద్ద ఊట కుంటలు, డగవుట్ పాండ్స్, అమృత్ సరోవర్, పూడికతీత పనులు చేయడం ద్వారా దాదాపు 8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిల్వ చేశారు. ఇందుకు గాను 51 పనులకు దాదాపుగా రూ.97 లక్షల నిధులు ఖర్చు చేశారు. ఈ పనులలో సాధించిన పురోగతిని తెలియజేసేలా డాక్యుమెంటేషన్ చేయించి గత ఏడాది అక్టోబర్లో కేంద్రానికి నామినేషన్ పంపించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నెలలో కేంద్ర బృందంవచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించింది. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నీటి సంరక్షణ పనులలో సాధించిన పురోగతిని అభినందిస్తూ జిల్లాకు జాతీయ స్థాయిలో రెండో ఉత్తమ పురష్కారాన్ని ప్రకటించింది. జిల్లా కలెక్టర్‌కు ఒక ట్రోఫీ, ప్రశంసా పత్రం, రూ.1.5 లక్షల నగదును అందించింది. ఈ పథకం అమలులో జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా పనులను పర్యవేక్షించిన డ్వామా పీడీ జోసెఫ్ కుమార్‌ను కలెక్టర్‌తోపాటు జాయింట్‌కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు అభినందించారు.

# అద్దంకిది అన్నింటా అగ్రస్థానమే

**- అద్దంకిలో 5100 సైకిళ్ల పంపిణీ - ప్రతి పభుత్వ హైస్కూల్ విద్యార్థికి ఉచిత సైకిల్**

**- కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు - ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**బల్లికురవ, నవంబర్ 18, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గం అభివృద్ధిలోనూ అక్షరాలా ద్వారా అత్యుత్తమ విద్యా ఫలితాలు సాధించడంలోనూ ముందు వరుసలో ఉండాలని రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం ఆయన ముప్పవరం ఉన్నత పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు, ప్రభుత్వ సహకారంతో అద్దంకి నియోజకవర్గంలో నేటికి 5100కు పైగా సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సకల సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాలలోనూ అత్యుత్తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శించాలన్నారు. గ్రామీణ విద్యను మరింతగా ప్రోత్సహించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతున్నారని, దూర ప్రాంత విద్యార్థులకు సైకిళ్లను అందజేయడం ద్వారా సమయం కలిసి రావటంతో పాటు, మరింత సమయాన్ని విద్యకు కేటాయిస్తారన్నారు. అధికారంలోకి వచ్చిననాటినుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు సైకిళ్లపంపిణీని అసిస్ట్, మేఘలాంటి వివిధసంస్థల, సహకారం తోను, సీఎస్ఆర్ నిధులతో నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కోసం ముందుకొచ్చి సాయం అందిస్తున్న ప్రతి సంస్థను మంత్రి గొట్టిపాటిరవికుమార్ అభినందించారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న సహకారానికి సాఫల్యత సమకూరుతుందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి రాజకీయ రంగులు, గుర్తులు లేకుండా యూనిఫారంలు అందజేశామని మంత్రి గొట్టిపాటి గుర్తుచేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలనుసద్వినియోగం చేసు కుంటూ ఓ వైపు తల్లిదండ్రులకు మరో వైపు జన్మనిచ్చిన గ్రామానికి ఇంకో వైపు ప్రోత్సాహం ఇచ్చిన ప్రభుత్వానికి గుర్తింపు తెచ్చే విధంగా విద్యార్థులు అన్ని రంగాలలోనూ నైపుణ్యం చాటాలన్నారు. జాతీయ రహదారుల వెంట సైకిల్‌పై ప్రయాణం చేసే క్రమంలో విద్యార్థులు తగినజాగ్రత్తలు తీసుకునే విధంగా ఉపాధ్యాయులు వారిని తయారు చేయాలన్నారు. సైకిల్‌పై వచ్చే విద్యార్థులకు తల్లిదండ్రులు కూడా తమవంతు తగినజాగ్రత్తలు సూచించాలన్నారు.






# పంట నమోదుతో రైతుకు లాభం - ఏవో సరిత

**వేటపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని దేశాయిపేట, అక్కాయపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వేటపాలెం ఏవో సరిత మాట్లాడుతూ రబీ సీజన్ సాగు చేస్తున్న రైతులందరూ పంట నమోదు ఖచ్చితంగా చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు చేసుకోకపోతే రైతులకు రావల్సిన ఎరువులు, పంట నష్టపరిహారం, పంటల భీమా కూడా వర్తించదు అని తెలియజేశారు. కావున రైతులు అందరూ కూడా తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.వినయ్ కుమార్, శ్రావ్య, సౌజన్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దేశాయిపేట పంచాయతీ ఇన్‌చార్జి ఈవోగా పూర్ణిమ

**వేటపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త**



వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామ పంచాయతీ ఈవోగా పూర్ణిమ బాధ్యతలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం పాపాయి పాలెం పంచాయతీ ఈవోగా పని చేస్తున్న ఈమెకు దేశాయిపేట గ్రామ ఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దేశాయిపేట పంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పంచాయతీలోని సమస్యలను సెక్రటరీకి వివరించి పరిష్కార దిశగా తీసుకుని వెళ్లేందుకు తమ వంతు సాయం చేయమని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంగళ భరత్‌బాబు, మాచర్ల సాంబశివరావు, పేరిచర్ల శ్రీహరి, నాసిక కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మన కూటమి ప్రభుత్వం అభివృద్ధి ప్రభుత్వం

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

**దర్శి, నవంబర్ 18, ప్రభాతవార్త**





దర్శి మున్సిపల్ పరిధిలోని శివరాజ్‌నగర్, సాయినగర్ నందు మంగళవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సైడ్ డ్రైన్స్‌కు భూమి పూజ, నూతనంగా ఏర్పాటు చేసిన వీధి లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలు తీర్చడం ప్రజల బాగోగులు చూడడమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం 18 నెలల పాలన జనరంజకంగా సాగుతుందన్నారు. అంతే కాక మినీ స్టేడియం, ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి, డిగ్రీ కాలేజీ నిర్మాణం కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణం ఇలా దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా మన నిరంతరం పని చేస్తున్నాం మనది పని చేసే ప్రభుత్వం గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అరాచకం, విధ్వంసం తప్ప కులమతాల మధ్య చిచ్చుపెట్టి అభివృద్ధి లేకుండా వినాశనం చేశారు. తిరిగి మన కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళ్తున్నాం త్వరలో అన్నా క్యాంటీన్ కూడా దర్శి పట్టణంలో ప్రారంభించుకోబోతున్నామని తెలియజేస్తున్నాం. మీ అందరి అభిమానం ఆశీస్సులు ఆదరణతో కూటమి ప్రభుత్వం మరో 15 సంవత్సరాల పాలన సాగించాలని ఆంధ్ర రాష్ట్రం రూపు రేఖలు మార్చుకునే బాధ్యత మనందరిపై ఉందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమీషనర్ మహేష్, మున్సిపల్ ఏఈ శ్రీరామమూర్తి, మున్సిపల్ సిబ్బంది, పట్టణ టీడీపీ అధ్యక్షులు చిన్న, కౌన్సిలర్ రాంగిరి, శివరాజ్‌నగర్, సాయినగర్‌లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 22న మార్టూరులో మెగా జాబ్‌మేళా

**మార్టూరు, నవంబర్ 18, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న మార్టూరులోని శ్రీహర్షి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. పదో తరగతి నుండి పీజీ, డిగ్రీ, ఇంజనీరింగ్, ఐటీఐ, బిఫార్మసీ, ఎం ఫార్మసీ తదితర చదువులు చదివిన అభ్యర్థులు అర్హులని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలియజేశారు.

# నాణ్యత లేని జలం.. వ్యాధులకు ఫలం

**- అనుమతులు లేకుండా వీధుకో వాటర్ ప్లాంట్**

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో నాణ్యత లేకుండా నీటి వ్యాపారం జరుగుతుంది. వీధికొక శుద్ధిజల కేంద్రం నడుస్తుంది. వీటికి అనుమతులు ఉండవు. నిబంధనలతో పని లేదు. పదింటికి తప్ప వేటికి అధికారికంగా అనుమతులు లేవు. నీటి శుద్ధి కేంద్రాలపై అధికారులు కూడా చూసిచూడనట్లు పోవడంతో జిల్లాలో పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయి. నగర, పురపాలక, పంచాయతీలు, రక్షిత పథకాల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నా ప్రజలు ఆసక్తి చూపడం లేదు. ఇదే ఆసరాగావాటర్ ప్లాంట్ల నిర్వాహకులు సొమ్ము చేసు కుంటున్నారు. 20 లీటర్ల డబ్బాలో నీటిని నిల్వ చేసి విక్రయిస్తున్నారు. డబ్బాలో నీటిని నింపిన సమయంలో వాటిపై ఖచ్చితంగా తేదీలు ముద్రించాలి. ఇవేమి పాటించకుండానే సరఫరా చేస్తున్నారు. నీటి క్యాన్‌లను శుభ్రం చేయడంతో పాటు స్టెరిలైజ్ చేయాలి. రివర్స్ ఆస్మాసిస్ వ్యవస్థ ద్వారా నీటిలోని బ్యాక్టీరియాను నిర్మించాల్సి ఉంది. అలా చేయడం లేదు. ప్రతి పది వేల లీటర్ల నీటికి ఒక సారి ఫిల్టర్ మార్చాల్సి ఉన్నా ఒకే ఫిల్టర్‌పై లక్షల లీటర్లలో నీటిని తోడేస్తున్నారు. జిల్లాలో నీటి శుద్ధి కేంద్రాలు ఎన్ని ఉన్నాయో అధికారుల వద్ద లెక్కలు లేవు. అవసరమైనప్పుడు ఆయా కేంద్రాలకు వెళ్లి అపరాధ రుసుం వసూళ్లు చేస్తుంటారు. నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే దానిపై తనిఖీలు చేయడం లేదు. ఒంగోలులో 20 లీటర్ల మంచినీటి క్యాన్‌ను ఇంటికి తెచ్చి రూ.20లు తీసుకుంటున్నారు. ఈ నీటిలో స్వచ్ఛత ఎంతా అనేది ప్రశ్నార్థకమే. కుప్పలుగా పుట్టుకొచ్చిన ఆర్వో ప్లాంట్లు సరఫరా చేసేవాటిలో నాణ్యత పరిశీలించే వ్యవస్థ లేదు. చాలా ప్రాంతాల్లో నీటి కుళాయిల వద్ద క్యాన్‌లలో నీళ్లు పట్టేసి ఇళ్లకు పంపిణీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో అతిసార వ్యాప్తికి కారణంగాచెప్పవచ్చు. జిల్లాలోని ఒంగోలు నగరంతో పాటు నగర పంచాయతీలు, పట్టణాలు, మండలాల్లో సుమారు 600 ఆర్వో ప్లాంట్లు ఉన్నాయి. ఒంగోలు నగర ప్రాంత పరిధిలో నీటిలో టీడీఎస్ 1500పైగానే దాటుతుంది. వెయ్యి టీడీఎస్ దాటితే ఆ నీరు తాగడానికి పనికి రావు. పైగా లీటరు నీటిలో 1500 పైచిలుకు టీడీఎస్‌ను శుద్ధి చేయాలంటే దానికి రెండు రెట్లు నీరు వృథాగా పోతుంది. ఆ నీటిని భూగర్భంలోకి, కాలువల్లోకి పంపకూడదు. డ్రైబెడ్స్ లో కేక్‌గా మార్చాలి. ఇలా చేయాలంటే ప్లాంట్ విశాలంగా ఉండాలి. కానీ ఒంగోలులో ఇరుకైన గదుల్లోనే అధికంగా నడుస్తున్నాయి. వృథా నీటిని కాలువలు, భూగర్భంలోకి పంపిస్తున్నారు. నీరు శుద్ధి చేశాక వ్యర్థ జలాన్ని డ్రైబెడ్స్‌లోకి పంపి కేక్‌గా మార్చే ప్లాంట్లు కనీసం వంద కూడా లేవు. 20 లీటర్ల నీటి శుద్ధికి ఖర్చు రూ.5ల లోపే, సరఫరా బాటిల్‌కు రూ.5లు కలిపినా మరో పది రూపాయలు మిగులుతుంది. ఆవాసాల మధ్య ఆర్వో ప్లాంట్‌తో భూగర్భజలాలు ప్రమాదంగా మారుతున్నాయి. ఈ నీటి వినియోగంతో కిడ్నీలు పాడవడం, జీర్ణవ్యవస్థ దెబ్బతినడం, పలురోగాలు పెరుగుతున్నాయి. నీటి నల్లల వద్ద పట్టేసి క్యాన్‌లలో నింపి అమ్ముతున్నారు. నీటిని రుచిగామార్చే ట్యాబ్లెట్‌లను కలుపుతున్నారు. నీటి క్యాన్లు వాడే ప్రతి ఇంటిలోనూ టీడీఎస్‌ను కొలిచే పరికరం ఉండాలి. దీని ధర రూ.300లు ఆన్‌లైన్‌లో దొరుకుతుంది. కేవలం పెన్నులా ఉండే ఈ పరికరం చిన్న బ్యాటరితో పని చేస్తుంది, నీటిలో ఉంటే టీడీఎస్ శాతాన్ని క్షణంలో గుర్తించవచ్చు. కాగే ఏ నీటినైనా దీంతో కొలవ వచ్చు. 200 దాటి టీడీఎస్ ఉంటే అవి శుద్ధిచేయని నీళ్లే. ఇలాంటివన్ని ఏమి చూడకుండా అధికారులు ఆర్వోప్లాంట్లకు అనుమతులు ఇవ్వడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. జిల్లాలోని నీటి శుద్ధి కేంద్రాలను పరిశీలిస్తున్నాం, మున్సిపాలిటీలో ఫిర్యాదులు రావడంతో నమూనాలు కమీషనర్లు మా వద్దకు పంపుతున్నారని, ఇప్పటి వరకు 50 నమూనాలు వచ్చాయని, వాటిని పరీక్షించామని నిబంధనలు అతిక్రమించిన వాటి వివరాలు కమీషనర్లకు అందజేస్తున్నామని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు అంటున్నారు.



# సముద్ర తీర ప్రాంతాలలో దెబ్బతిన్న కల్వర్టు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలి

**- చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్**



**చీరాల, నవంబర్ 18, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రమైన బాపట్ల కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌నిబాపట్ల జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో చీరాల నియోజకవర్గంలోని సముద్ర తీర ప్రాంతాలలో మొంథా తుఫాన్ ప్రభావంతో పూర్తిగా దెబ్బతిన్న వాడరేవు, రామాపురం, పొట్టిసుబ్బాయిపాలెం, కఠారివారిపాలెం తదితర ప్రాంతాలలో (బ్రిడ్జ్) కల్వర్టులను నేటికి మరమ్మత్తులు చేయకపోవడంపై జిల్లా కలెక్టర్‌కి సమస్య తీవ్రతను మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ వివరించారు. ఇదే క్రమంలో సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ ఆమంచి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మీడియాతో మాట్లాడారు. మొంథా తుఫాన్ ప్రభావంతో కల్వర్టులు పూర్తిగా దెబ్బతినడం వలన తీర ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. తద్వారా స్థానికంగా ఉన్న అంతర్గత రోడ్లు దెబ్బతినడం ద్వారా ఆరు గ్రామాలకు చెందిన సుమారు 20 వేల మత్స్యకారులు ఉపాధి నిమిత్తం మత్స్యకార గ్రామాలకు వెళ్లేందుకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయన్నారు. ఇక ఇదే క్రమంలో ఈ ప్రభావం పర్యాటక రంగం పైన తీవ్ర ప్రభావం చూపుతుందన్న ఆమంచి, ప్రతి వారం వారాంతపు సెలవులలో సుమారు 30 వేల మంది పర్యాటకులు చీరాల పరిసర ప్రాంతాలలోని తీరంలోని రిసార్ట్స్‌కు వచ్చి వెళ్తుంటారన్నారు. ఈ కారణంగా పర్యాటకుల రాకపోకల పై ప్రభావం చూపుతుందన్నారు. తద్వార అటు మత్స్యకారులతో పాటు పర్యాటక రంగంనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న అనేక మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి లేకపోలేదన్నారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న కల్వర్ట్‌లను పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టేందుకు సమయం పట్టే క్రమంలో వీలైనంత త్వరగా దెబ్బతిన్న కల్వర్టులను యుద్ధ ప్రాతిపదికన తాత్కాలికంగానైనా సరే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. కాగా సమస్య తీవ్రతను కలెక్టర్‌కు వివరించిన క్రమంలో కలెక్టర్ సైతం సానుకూలంగా స్పందించారని చెప్పారు ఆమంచి. ఇక అదే క్రమంలో వేటపాలెం మండల దేశాయిపేట పంచాయతీలోని సిలోన్ కాలనీ వాసుల సమస్యను సైతం కాలనీ వాసులతో కలిసి కలెక్టర్‌కి విన్నవించారు. గత కలెక్టర్ రెండు ఎకరాల భూమిని సిలోన్ కాలనీలో నివాసముంటే కాలనీ వాసులకు కేటాయించగా పక్కనే ఉన్న





విద్యుత్ అధికారులు స్థలం తమదంటూ ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని కాలనీ వాసులతో కలిసి కలెక్టర్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల ,వేటపాలెం జడ్పీటీసీ సభ్యులు ఆకురాతి పద్మిని, బండ్ల తిరుమలదేవి తదితరులు పాల్గొన్నారు.

# 19న అన్నదాత సుఖీభవ, పీఎంకిసాన్ నిధులు జమ

**కొనకనమిట్ల, నవంబర్ 18, ప్రభాతవార్త**

19న అన్నదాత సుఖీభవ కింద 21 విడతగా రూ.5వేలు, పీఎం కిసాన్ కింద రూ.2వేలు కలిపి మొత్తం రూ.7వేలు చొప్పున రైతు ఖాతాలో జమ అవుతాయని వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు తెలిపారు. మండలంలో అన్నదాత సుఖీభవ పథకం క్రింద మొత్తం 9061 మంది రైతుకి రూ.5వేలు చొప్పున 4 కోట్ల 53 లక్షల రూపాయలు పీఎం కిసాన్ పథకం కింద రూ.7990 మంది రైతులు 1 కోటి 59 లక్షల రూపాయలు రెండు కలిపి 6 కోట్ల 13 లక్షల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ తమ దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రంకు వెళ్లిముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు ప్రారంభించే అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని వీక్షించి విజయవంతం చేయాలని కోరారు.

## అద్దంకి పట్టణంలో మంత్రి గొట్టిపాటి పర్యటన




**బల్లికురవ, నవంబర్ 18, ప్రభాతవార్త**
గడచిన రెండు రోజులుగా రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మంగళవారం అద్దంకి పట్టణంలోని 8వ వార్డులో దొప్పలపూడి వెంకట దుర్గా ప్రసాద్- శ్రీదేవి దంపతుల కుమార్తె వివాహం ఇటీవల జరగగా వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులు దుర్గా భవాని- భార్గవ్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా 18వ వార్డు స్టాలిన్ మాస్టర్ భార్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు. 19వ వార్డు రంకెల వెంకటేశ్వర్లు ఇటీవలే అనారోగ్యంతో పరమపదించగా వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 2వ వార్డు మిద్దెబోయిన పాపారావు భార్య ఇటీవలే క్యాన్సర్ వ్యాధితో పరమపదించగా నేడు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నక్కబొక్కలపాడు, మల్లాయపాలెంలలో పొలం పిలుస్తోంది



**బల్లికురవ, నవంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని నక్కబొక్కలపాడు, మల్లయ్య పాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి బత్తుల యలమందరెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగింది. ఈ గ్రామ సభలో రసాయన ఎరువులు వాడకం, మొక్కల పెరుగుదలకు నత్రజని, భాస్వరం, పొటాషియం చాలా అవసరం. నత్రజని ఆకుపచ్చని ఆకుల పెరుగుదలకు, భాస్వరం వేర్ల అభివృద్ధికిపువ్వుల పండ్లఉత్పత్తికి,పొటాషియం మొక్క ఆరోగ్యం,ఒత్తిడి నిరోధకతకు ఉపయోగపడతాయి అని వివరించారు. నేల స్వభావం,పంటరకం, దశనుబట్టి తగిన మోతాదులో వాడాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌలాలి, వీఏఏలు రోజా,సాయిప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

## 19న అన్నదాత సుఖీభవ నిధులు విడుదల



**బల్లికురవ, నవంబర్ 18, ప్రభాతవార్త**
రైతన్నలకు అన్నదాత సుఖీబవ పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్దమవుతోందని వ్యవసాయాధికారి బి.యల్లమదరెడ్డి అన్నారు. ఈనెల 19న ఈ పథకం నిధులను సర్కార్ విడుదల చేయనుంది. అదే రోజు పీఎం కిసాన్ పథకం నిధులను రైతుల ఖాతాల్లో కేంద్రం జమ చేయనుంది. అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ పథకం ద్వారా మండలంలోని రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 9150 మంది లబ్దిదారులకు గాను 4.58 కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ పథకం ద్వారా 8367 మంది లబ్దిదారులకు 1.67 కోట్లు, మొత్తం 6.25 కోట్లు లబ్ది చేకూరుతుందని ఆయన వివరించారు.

## మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం




**సీఎస్‌పురం, నవంబర్ 18, ప్రభాతవార్త**
కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 2025 కార్యక్రమంలో భాగంగా మహిళాసాధికారత కార్యక్రమం నిర్వహించారు . మంగళవారం శీలంవారిపల్లి లోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు సమతుల్య పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌలూరి రఫియా, కొట్టె ప్రసన్న, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ అభ్యంతరాలను గ్రీవెన్స్‌లో అందించాలి



**వెలిగండ్ల, నవంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని మొగుళ్లూరు, వెలిగండ్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శిల్ప ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ఈ క్రాప్ లిస్టును సామాజిక తనిఖీ కొరకు రైతు సేవ కేంద్రం నందు ప్రదర్శించడం జరిగిందని, అందులో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రీవెన్స్ అందించాలని తెలిపారు. రైతు పెట్టుబడి సాయం కొరకు కేంద్ర ప్రభుత్వం 21వ విడతగా పీఎం కిసాన్ రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ 2వ విడతగా రూ.5వేలు రేపు విడుదల చేయనున్నారని తెలియజేశారు. కంది పంటలో అధిక వర్షాల కారణంగా నీరు నిలబడిన ప్రదేశాలలో మొక్కలు ఎండిపోయినట్లయితే కాపర్ ఆక్సీ క్లోరైడ్ 5 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్క మొదలు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా మినుము పంటలో ఆకులు తెల్లగా మారుతున్నట్లయితే ఫెర్రస్ సల్ఫేట్‌ను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు గురించి వివరించారు. వ్యవసాయ పరంగా ఏ సందేహాలు ఉన్నా వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించవలెనని సూచించారు. అవసరం అయినా సలహాలు, సూచనలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జైనులబుద్దీన్, వీఏఏ నవ్యభారతి, కొముస్సిన్న, భాజా, చిలకల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్ సలోమోన్ రాజు, పీఏసీఎస్ చైర్మన్ బొప్పరాజు లక్ష్మీ నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రభూపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణారావు,మండల రైతు సంఘం అధ్యక్షులు కే.రమణారెడ్డి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**వెలిగండ్ల, నవంబర్ 18, ప్రభాతవార్త**
వెలిగండ్ల మండలంలో బుధవారం జరిగే పలు కార్యక్రమాల్లో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొంటారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారని అనంతరం మండల కేంద్రమైన వెలిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జరిగే అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరై ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## హసనాబాద్, జమ్మిదోర్నాలలో పొలం పిలుస్తోంది



**పెద్దదోర్నాల, నవంబర్ 18, ప్రభాతవార్త**
హసనాబాద్, జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన మిరప, కంది పంటలను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం కంది పంట పూత దశలో ఉంది. కాబట్టి ముందుగా రైతులు వేప గింజల కషాయం 500 ఎంఎల్ ఒక ఎకరానికి పిచికారి చేయాలి. అలాగే పూతలో పురుగునివారణకు క్లోరిఫైరిఫాస్ 2.5 ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే సీడ్ ప్రొడక్షన్ కింద మొక్కజొన్న సాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీ వారి వద్ద నుండి అగ్రిమెంట్ పొందిన తరువాత మాత్రమే మొక్కజొన్న పంట సాగు చేయాలని తెలిపారు. పొగాకు పంటను రైతులు సాగు చేయరాదని పొగాకు పంటను ప్రభుత్వం నిషేధం చేయడం జరిగింది. కాబట్టి పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలైన శనగ,మినుము, బొబ్బర్లు, జొన్న, కొర్ర, మొక్కజొన్న పంటలు రబీ కాలంలో సాగు చేసుకోవచ్చని రైతులకు తెలియజేశారు. అలాగే ప్రస్తుతం మిరప పంటలో తామర పురుగు నివారణకు నీలి రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 ఏర్పాటు చేసుకోవాలి. పిప్రోనిల్ 2 ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మిరపలో కొమ్మ ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ రవి కుమార్, వీహెచ్ఏ శిరీష, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి సోయగాలతో ఆహ్వానించే శ్రీశైలం





**పెద్దదోర్నాల, నవంబర్ 18, ప్రభాతవార్త**
నల్లమల అరణ్యాల నడుమ అతి పవిత్రమంగా, అతి ప్రాచీనంగా విరాజిల్లే భూలోకములోనే ఒక అపూర్వ దైవ ప్రకృతి సమ్మేళనం శ్రీశైలం. విశాలమైన పర్వత శిఖరాలు, ఘనమైన అరణ్యాలు నడుమ పాతాళగంగ(కృష్ణానది) లోతైన లోయలు మబ్బులతో నిండిన గిరిచోటలు అన్నీ కలిసి ఈ పుణ్యక్షేత్రాన్ని భూలోక కైలాసంగా నిలబెట్టాయి. శ్రీశైలానికి చుట్టూ విస్తరించి ఉన్న నల్లమల పర్వతాలు ఎక్కడ చూసినా పచ్చదనంతో కళకళలాడుతుంటాయి. భూమి ఎత్తు, కిందకి చేరే లోయలు పచ్చని అరణ్య సముద్రంలా విస్తరించిన గిరి మూలలు తడి గాలులతో అలుముకునే అడవి వాతావరణం ఇవి అన్ని భక్తుల మనసును నిశ్శబ్దంగా శాంతిగా మారుస్తాయి. శ్రీశైలానికి పచ్చని అరణ్యమే గర్వమైతే పాతాళ గంగయ్య ప్రాంతానికి ప్రాణం. దేవదిక్కులా నిలబడే శిలా గోడలు పాతాళ గంగకు ప్రకృతి చిత్రంగా నిలబెడతాయి. శ్రీ మల్లిఖార్జునస్వామి, శ్రీభ్రమరాంబ దేవి ఆలయాలు మధ్యయుగ శైలిలో నిర్మాణమై, చుట్టూ దట్టమైన ప్రకృతితతో కలిసి అద్భుత దర్శనాన్ని అందిస్తాయి. భారతీయ దేవాలయ శిల్పకళలో అత్యంత వైభోపేతమైనవి. పౌరాణికత- శిల్పకళ ఆధ్యాత్మికత సమ్మేళనంగా నిలుస్తాయి. పర్వత గుండెల్లో దేవాలయాలు ఉండడం వల్ల ఇదే భూలోక కైలాసం అనే భావన కలుగుతుంది. భారీ గోపురాలు, రాతి స్తంభ మండపాలు, విస్తారమైన ప్రాకారాలు కలిగి ఉన్నాయి. శ్రీశైలం అనేది కేవలం క్షేత్రం కాదు. జీవనాన్ని పవిత్రం చేసే శివతత్వం. భూలోక కైలాసమని ఎందుకు పిలుస్తారో అక్కడి నిశ్శబ్దము, అరణ్యాలు, శివనామ బృందావనము చెబుతూనే ఉంటాయి.

## టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డిని పరామర్శించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**పెద్దదోర్నాల, నవంబర్ 18, ప్రభాతవార్త**
భుజం ఆపరేషన్ చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వై.చెర్లపల్లికి చెందిన టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డిని దోర్నాల్లోని ఆయన గృహంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మంగళవారం కలిసి పరామర్శించారు. బట్టు సుధాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని, తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెంట కందుల శేఖర్‌రెడ్డి, గొల్మారు మహేష్‌రెడ్డి, రాష్ట్ర బీసీ నాయకులు వెంకట రమణ, దోర్నాల మండల టీడీపీ మాజీ కన్వీనర్ అంబటి వీరారెడ్డి, వైసీపీ నాయకులు ఒంటేరు నాగేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పెద్దదోర్నాల ఎంపీడీఓగా విధులలో చేరిన విజయ



**పెద్దదోర్నాల, నవంబర్ 18, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల ఎంపీడీఓగా విజయ విధులలో చేరారు. డిప్యూటేషన్‌పై చీరాలకు వెళ్లిన ఎంపీడీవో విజయ తిరిగి దోర్నాల మండల పరిషత్ కార్యాలయంలో విధులలో చేరారు. ఆమె స్థానంలో ఇన్‌చార్జి ఎంపీడీవోగా కొనసాగిన నాసర్‌రెడ్డికి పదోన్నతి లభించి పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. తిరిగి దోర్నాల మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి విధులలో చేరిన ఎంపీడీవో విజయను పలువురు సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.

## దుకాణాలు తనిఖీ చేసిన ఎస్సై



**బల్లికురవ, నవంబర్ 18, ప్రభాతవార్త**
స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని దుకాణాలను మంగళవారం ఎస్సై నాగరాజు తనిఖీ చేశారు. విద్యా సంస్థలకు వంద మీటర్ల దూరంలోపు ఉన్న దుకాణాలలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో ఈ తనిఖీలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. విద్యా సంస్థలకు సమీపంలోని దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే శాఖాపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై నాగరాజు హెచ్చరించారు.

## చారిత్రాత్మక ఆలయం జంగంవారిపల్లె దిగంబర మల్లిఖార్జున స్వామి దేవస్థానం



**యర్రగొండపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండలం జంగంవారిపల్లెలో దిగంబర మల్లిఖార్జునస్వామి వారి అతిపురాతన కాలం నాటి ఆలయంగా పేరొందింది. దిగంబర మల్లిఖార్జునస్వామి కొలువు ధీరడంతో జంగంవారిపల్లె గ్రామానికి బయట నుంచి వచ్చే భక్తులు తరలి రావడం విశేషం. ఈ ఆలయం చారిత్రాత్మకంగా చరిత్ర కలిగిన ఆలయంగా పేరొంది.నలమల అటవీ ప్రాంతానికి దాపులో ఉండే చివరి గ్రామం కావడం, ఈ గ్రామం దాటుకొని పోవాలన్నా ఇంకో గ్రామం అనే మాటే కనపడదు. గంజివారిపల్లి తరువాత చిట్టచివరి గ్రామం ఇదే కావడం విశేషం. ఇక్కడి ఈ గ్రామంలో కొలువైన దిగంబర మల్లిఖార్జునస్వామి దేవస్థానం ఒకటి. ప్రతి సంవత్సరం కార్తీక అమావాస్య రోజు ఇక్కడ తిరునాళ్ళ అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఈనెల 20వ తేదీ గురువారం తిరునాళ్ళ జరుపనున్నారు. తిరునాళ్ళ ఏర్పాట్లతో దిగంబర మల్లిఖార్జున దేవస్థానం విరాజిల్లుతుంది. ఈ తిరునాళ్ల మహోత్సవానికి హాజరయ్యే భక్తజనం కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ దేవస్థానం కమిటీ వారు ఇప్పటికే కరపత్రాలను విడుదల చేశారు.

## కోతుల బెడదతో ప్రజలు బెంబేలు

### - పుల్లలచెరువులో మహిళలు ఇబ్బందులు




**పుల్లలచెరువు, నవంబర్ 18, ప్రభాతవార్త**
పుల్లలచెరువు మండలంలో కోతులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. అన్ని గ్రామాల్లోనూ మహిళలు, ప్రజలు వీటి బెడదకు బెంబేలెత్తుతున్నారు. ప్రధానంగా పుల్లలచెరువు మండల కేంద్రంలో దాదాపు అన్ని వీధుల్లోనూ కోతలు గుంపులు గుంపులుగా తిష్ట వేసి, రహదారి గుండా వెళ్లే ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయి. వారి చేతుల్లో ఉన్న కూరగాయలు, నిత్యవసర సంచులను లాక్కొని వెళ్తూ గందరగోళం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు స్కూళ్లకు వెళ్లే సమయంలో వారిని భయపెడుతూ దాడులు చేస్తున్నాయి. వీటి దెబ్బకు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరుండి మరీ స్కూల్ వద్దకు వెళ్లి వీరిని వదలిపెడుతున్న పరిస్థితి నెలకొంది. బస్టాండ్ సెంటర్లోని టిఫిన్, భోజనం హోటళ్ళ వద్ద తిష్ట వేసి హోటళ్లలోని తినుబండారాలను తీసుకెళ్తున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి కోతలు బెడద నుండి కాపాడాలని ఎన్ని మార్లు కోరినా చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కోతుల భారి నుండి కాపాడాలని వారు కోరుతున్నారు.

## తాగునీరు వృధా..

### - అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం



**పుల్లలచెరువు, నవంబర్ 18, ప్రభాతవార్త**
పుల్లలచెరువులో విలువైన తాగునీరు వృధాగా పోతోంది. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న కుళాయికి మూతలు బిగించక పోవడంతో ఆ టాప్ ద్వారా వచ్చే నీరు చెరువులో కలిసిపోతోంది. కొన్ని నెలలుగా ఇక్కడ ఉన్న టాప్ నుండి నీరు వృధా అవుతుంటే ఇక్కడి పంచాయతీ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇక్కడ తీవ్ర వర్షాభావంతో గత రెండేళ్ల వరకు వేసవిలో తాగునీటికి జనం దాహమో రామచంద్ర అన్న పరిస్థితి. ఇటీవల కాలంలో రుతు పవనాల ప్రభావంతో మెరుగైన వర్షాలు కురిసి చెరువులు నిండి, పుష్కళంగా నీరు ఉంది. అయినా ఇలా నీరు వృధా అవుతుండగా పంచాయతీ అధికారులు ట్యాప్‌లు ఏర్పాటు చేసి వృధాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా శివ, పార్వతిల కళ్యాణ మహోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని వేద పండితులు గ్రామ అర్చకులు వావిలాల సూర్య ప్రకాశరావు, వి.వెంకట సుబ్రహ్మణ్యం, గృహ ఆవరణలో గల శ్రీ సాయి బాబా సత్సంగ కేంద్రం నందు మంగళవారం నాడు ఘనంగా గంగా పార్వతీ సమేత మోక్ష రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి. వీటికి ఉభయ దాతలుగా పారిశ్రామిక వేత్త మట్టా వెంకట మురళీకృష్ణ,వెంకట రాధా కుమారిలు వ్యవహరించారు. వేద పండితులు వి.సూర్య ప్రకాష్‌రావు, వెంకట సుబ్రహ్మణ్యం, హనుమంత ప్రసాద్, సముద్రాల హిమకర్‌లు ఈ శివకళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఎంపీ మురళీకృష్ణ, రాధా కుమారి దంపతులు వి.నాగసాయి కృష్ణ శర్మ దంపతులు కూర్చున్నారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో శివ పార్వతీల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.

## ఘనంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు



**సంతనూతలపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని పెద్ద బజార్ నందు గల సీతారామ దేవస్థానం ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు కార్తీక మాస శివరాత్రి వేడుకల్లో భాగంగా మహన్యాస, రుద్రాభిషేకములు, సహస్ర బిల్వార్చన తదితర ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ వేడుకలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. వేద పండితులు, అర్చకులు, నేలభట్ల శ్రీనివాస శాస్త్రి, శ్రీధర్ రామ్మూర్తి శర్మ ఆధ్వర్యంలో శివునకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గత నెల 22వ తేదీ నుండి కార్తీక మాస వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం అర్చకులు ఎన్.శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో దాతలు సహకారంతో వందలాది మందికి అన్నదాన వేడుకలు నిర్వహించారు.

## వైభవంగా త్రిపురాంతకస్వామి వారి ఆలయంలో మాస శివరాత్రి వేడుకలు






**సంతనూతలపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో గంగాపార్వతి సమేత త్రిపురాంతక స్వామి వారి ఆలయంలో మంగళవారం నాడు వైభవంగా కార్తీక మాస, మాస శివరాత్రి వేడుకలు జరిగాయి. అక్టోబర్ 22వ తేదీన ప్రారంభమైన కార్తీక మాస వేడుకలు ఈ నెల 20వ తేదీ వరకు జరగనున్నాయి. కార్తీక మాసంలో చివరి ప్రధాన అండగా మాస శివరాత్రి ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి, ఆలయ అర్చకులు సోమరాజుపల్లి బుజ్జిబాబు శర్మ, ఆలయ చైర్మన్ శిఘాకొల్లి ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు, దాతలు ఈ వేడుకలను పర్యవేక్షించారు. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ ఆధ్వర్యంలో పలువురు అర్చకులు స్వామివాళ్లకు ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు. మంగళవారం ఉదయం ఘనంగా గణపతి పూజా వేడుకలు జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో గణపతి పూజా వేడుకల్లో పాల్గొన్నారు. ఈనెల 20వ తేదీ వరకు స్థానిక శివాలయంలో ఈ కార్తీక మాస వేడుకలు జరగనున్నాయి. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో మంగళవారం మధ్యాహ్నం వేలది మందికి అన్నదాన వేడుకలు నిర్వహించారు. చీమకుర్తి మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు వాసవి క్లబ్ జిల్లా కార్యదర్శి వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు పర్యవేక్షణలో సంతనూతలపాడు వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ ప్రతినిధులు వేలాది మందికి నిర్వహించిన అన్నదాన పంపిణీ కార్యక్రమానికి వడ్డన నిమ్మితం చేయూతనందించారు. ప్రతి ఏడాది ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ ఆధ్వర్యంలో దాతల సహకారంతో వేలాది మందికి ఈ మాస శివరాత్రి రోజున అన్నదాన వేడుకలను నిర్వహిస్తున్నారు. సంతనూతలపాడు శివాలయంలో ఈ మాస శివరాత్రి వేడుకలు ఒక పండుగ వాతావరణంలో జరిగాయి. సంతనూతలపాడులోని అంకాలమ్మ తల్లి ఆలయంలో మంగళవారం రాత్రి మాస శివరాత్రి వేడుకల్లో భాగంగా ఆలయ అర్చకులు ఉప్పుటూరి రామయ్య ఆధ్వర్యంలో అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు సహకారంతో వేలాది మందికి అన్నదాన వేడుకలు నిర్వహించారు. మండలంలోని పేర్నమిట్టలో గల గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం నాడు ఆలయ అర్చకులు ఎస్.అనిల్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఎండోమెంట్ ఈవో ప్రసన్న లక్ష్మీ, దాతలు ఈ వేడుకలను పర్యవేక్షించారు. సంతనూతలపాడు మండలంలో పలు ఆలయాల్లో ఘనంగా మాస శివరాత్రి వేడుకలు జరిగాయి.

## జిల్లా స్థాయి పాస్ట్ బాల్ బాల బాలికల జట్టు ఎంపిక



**సంతనూతలపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్-14, 17 బాల బాలికల జిల్లా సాఫ్ట్ బాల్ జట్ల ఎంపికలు మంగళవారం జరిగాయి. ఈ ఎంపికల్లో పాల్గొన్న క్రీడాకారుల మధ్య పోటీలు నిర్వహించి క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు డి.శ్రీనివాసరావు, తిరుమలశెట్టి రవికుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో వివిధ జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఈ ఎంపికలను డైట్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డీవీఎల్ నరసింహారావు అధ్యక్షత వహించారు. సంతనూతలపాడు ఎంఈఓ డి.వెంకారెడ్డి, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, చీమకుర్తి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్‌వీఎస్ కుమార్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీలు శిరీష, హనుమాన్ చారి, డైట్ కళాశాల అధ్యాపకులు, పీడీలు సురేంద్ర, గిరి,రాజ్యలక్ష్మీ, హాజీరా బేగం, శ్రీలత, మంగతాయారు, కౌసల్య, చెంచయ్య నాయుడు, తిరుపతిస్వామి, హనుమంతరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వివిధ పోటీలు



**సంతనూతలపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని ఏపీ గురుకుల పాఠశాలలో మంగళవారం నాడు స్థానిక గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో ఐదవ రోజున విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. అదే విధంగా గ్రంధాలయాలు వల్ల కలిగే ఉపయోగాలపై విద్యార్థులను జూనియర్, సీనియర్లు, విభాగాలుగా ఏర్పాటు చేసి మరొక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల కార్యక్రమాన్ని సంతనూతలపాడు గ్రంధాలయం గ్రంధపాలకులు కే.సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓలు సుబ్రహ్మణ్యేశ్వర, వెంకారెడ్డి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.అనంతయ్య, అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయులు డి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నవీన్, దత్తాత్రేయ, ప్రసాదు, మౌనిక, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల దేవరాజ్‌కు ఇన్‌చార్జి : డాక్టర్ దద్దాల పరామర్శ



**సీఎస్‌పురం, నవంబర్ 18, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన సీఎస్‌పురంకు చెందిన కనిగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు బత్తుల దేవరాజు ఇటీవల వైరల్ ఫీవర్ కారణంగా అనారోగ్యం చోటు చేసుకుని ప్లేట్స్‌లెట్స్ తగ్గిపోగా చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సందర్భంగా దేవరాజ్ ఇంటికి మంగళవారం వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్యంపై చర్చించి సూచనలు చేశారు. ముందుగా మండలంలోని ముండ్లపాడు గ్రామంలో బలభద్ర ప్రసాద్ లావణ్య దంపతుల కుమారుడు బలభద్ర అన్వేష్ మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారి అన్వేష్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, ఎస్సీ సెల్ కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న బొర్రాజు రమణయ్య, పులి రామచంద్రారెడ్డి, డాక్టర్ షేక్ గౌస్, గూడూరి అనిల్‌బాబు, బంగారయ్య, పులి వెంకట నారాయణరెడ్డి, చీమకుర్తి మస్తాన్, పులి మల్యాద్రిరెడ్డి, పిన్నిక మాధవ, బండారు వెంకటేశ్వర్లు, కుర్రా చిరంజీవి, ఎంబడి ప్రవీణ్, పెరుగు రమేష్, షేక్ ఖాజా, మొరం భార్గవ్, తిరుపతి, బలసాని యోహావా, సవరం రాజేష్, జోసఫ్, కెనడీ, ఇర్ల వెంకటేశ్వర్లు, బత్తుల మాల్యాద్రి, కందేర బాబు, పిన్నిక రవి, చల్లా భరత్, బలభద్ర పెద్దయ్య పలువురు పాల్గొన్నారు.

## మండలంలో ఇంటి పన్ను రూ.1.19 కోట్లు వసూలు చేయాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే

**- డిప్యూటీ ఎంపీడీవో మురళి**




**త్రిపురాంతకం, నవంబర్18, ప్రభాతావార్త**

జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూలు చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడే విధంగా వారిచ్చిన ఆదేశాలకు అనుగుణంగా మంగళవారం డిప్యూటీ ఎంపీడీఓ మురళి గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలో రూ.1.19కోట్లు పైచిలుకు వసూలు కావాల్సి ఉందని డిప్యూటీ ఎంపీడీవో మురళి అన్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూలు చేసే బాధ్యతగ్రామపంచాయతీ కార్యదర్శులదేనని మంగళవారం సమావేశపు హాలులో పంచాయతీ కార్యదర్శులతో అయన అన్నారు. రూ.1.19 కోట్లు పైచిలుకు వసూలైతే మండలంలోని అన్ని గ్రామాల్లో వీలైనంత మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆర్థిక లోటు లేకుండా వీలుకలుగుతుందని అందుకు గ్రామంలోని ప్రతి ఒక్క గృహ యజమాని ఆన్‌లైనులోనే ఇంటి పన్ను చెల్లించి విధిగా రశీదు పొందాలని డిప్యూటీ ఎంపీడీవో మురళి తెలిపారు. గ్రామాల్లోని గృహ యజమానులు కార్యదర్శుల చేతికి డబ్బులు ఇచ్చి ఇంటి పన్ను కట్టిన రశీదులు చెల్లవని ఆయన అన్నారు. కాగా ఏ పంచాయతీ గ్రామ కార్యదర్శి అయిన చేతివ్రాతతో రశీదులిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శులను సున్నితంగా హెచ్చరించారు. మండలంలో మేజర్ పంచాయతీలు అయిన త్రిపురాంతకం గ్రామపంచాయతీలో రూ.34 లక్షలు, దూపాడులో రూ.5,34000, గణపవరం రూ.7,16,000, గుట్టల ఉమ్మడివరం రూ.2,93,000, ముడి వేముల గ్రామపంచాయతీ రూ.3 లక్షలు వసూలు కావాల్సి ఉందని, ఇదేవిధంగా అన్ని గ్రామాల్లోనూ ఇంటి పన్ను లక్షల రూపాయల్లో వసూలు కావాల్సి ఉందని అందుకు బాధ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి లేనని అన్నారు. బాధ్యతగా ఇంటి పన్ను వసూలు చేసి మార్చి 2026 లోపు వసూలు చేయాలని ఉన్నతస్థాయి అధికారుల నుండి ఆదేశాలు వచ్చాయని, అందుకు తగిన విధంగా ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామాల్లోని ఇంటి పన్ను ఆన్లైన్ ద్వారా వసూలు చేసి చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కఠినంగా డిప్యూటీ ఎంపీడీవో మురళి కార్యదర్శులను హెచ్చరించారు. ఈ సమావేశంలో 24 గ్రామ పంచాయతీల గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు రైతుల ఖాతాలకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత జమ

**- మండల వ్యవసాయ అధికారి షేక్ మహబూబ్ బాషా**

**రాచర్ల, నవంబరు 18, ప్రభాతవార్త**

నేడు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత రైతుల అకౌంట్లలో నగదు జమ అవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పిఎంకిసాన్ కార్యక్రమం రేపు మధ్యాహ్నము మూడు గంటలకు భారత ప్రధాని,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమము ప్రతి రైతు సేవా కేంద్రంలో 50 నుంచి 100 మంది రైతులతో హాజరై లైవ్ టెలికాస్ట్ ద్వారా రైతులందరూ వీక్షించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఆదేశించారు. రాచర్ల మండలంలో 5402 మందికి అన్నదాత సుఖీభవ రూ.5000 అలాగే 5408 మందికి పీఎం కిసాన్ రెండో విడత రూ.2000 రూపాయలు మొత్తం వెలసి 7వేల రూపాయలు రేపు రైతుల అకౌంట్లో జమ చేయబడుతుంది. ఈ కార్యక్రమానికి రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## గుండెపోటుతో హోంగార్డ్ గాలయ్య మృతి

**మార్కాపురం, నవంబరు 18, ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు గాలయ్య (50) గుండెపోటు కారణంగా మృతి చెందాడు. మంగళవారం ఉదయం, ఎప్పటిలాగానే విధులు నిర్వహిస్తున్న గాలయ్య, ఉదయం గుండెనొప్పి రావడంతో తక్షణం ఇంటికి వెళ్లాడు.ఇంటికి చేరుకున్న వెంటనే గుండెపోటు పుడుతూ, గాలయ్యకు అస్వస్థత రావడంతో వెంటనే మార్కాపురం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అయితే అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. గాలయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో పోలీసు శాఖలో ఆయనకు ప్రగాఢ సానుభూతి వ్యక్తమవుతోంది. ఈ సంఘటన పోలీసు శాఖలో తీవ్ర విషాదాన్ని కలిగించింది.

## ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

**- ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించడం ముఖ్య ఉద్దేశ్యం**

**- శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి**

**మార్కాపురం, నవంబరు 18, ప్రభాతవార్త**




మార్కాపురం పట్టణంలోని స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను సేకరించారు. ప్రముఖంగా, శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రజలనుండి అర్జీలు స్వీకరించి, అప్పటికప్పుడే అధికారులతోమాట్లాడి,కొన్ని సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రజా దర్బార్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడమేనని తెలిపారు. కొన్ని సమస్యలు ఇప్పటికిప్పుడే పరిష్కరించామని, మరికొన్ని సమస్యలు వచ్చే పదిహేను రోజుల్లో పరిష్కరించబడ తాయని అన్నారు. పరిష్కారం కాని సమస్యలను అర్జీదారులకు వివరించి,తదుపరి చర్యలు తీసుకుంటా మని ఆయన తెలిపారు. అదే సమయంలో వైసీపీ నాయకులు తమకు పని పాట లేకుండా, ప్రభుత్వంపై నిరంతరం విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్ కష్టపడి రాష్ట్రానికి పెట్టుబడులు అక్కున తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు మాత్రం అది ఓర్వలేక, కోటి సంతకాలు చేసి, రోడ్డు మీద పడ్డారని అన్నారు. ఈ ప్రజాదర్బార్‌కు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని, వారు తమ సమస్యలను ముందస్తుగా పరిష్కరించబడినట్లు సంతోషాన్ని వ్యక్తం చేశారని తెలిపారు.

## ఇళ్ళు లేని పేదలు సచివాలయంలో నమోదు చేసుకోవాలి

**- అందరికీ ఇళ్ళు కూటమి ప్రభుత్వం లక్ష్యం**

**- మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి**

**మార్కాపురం, నవంబరు 18, ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం ప్రజాదర్బారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసన సభ్యుడు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సొంత ఇళ్లు లేని నిరుపేదలు తప్పనిసరిగా తమ సచివాలయం లో ఇల్లు కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సచివాలయంలో దరఖాస్తు చేసిన వారికి మాత్రమే అవసరాన్ని బట్టి స్థలాలను సేకరించి ఇళ్ల కేటాయించే చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో, గ్రామీణ ప్రజలు ఎంపిడిఓ కార్యాలయంలో లేదా సంబంధిత సచివాలయంలో నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సచివాలయంలో దరఖాస్తు చేయకుండా తర్వాత ఇల్లు రాలేదని చెప్పుకోవడం వృథా అని తెలిపారు. సొంత సైట్ ఉన్న వారు ఇళ్ల నిర్మాణం చేసుకోవాలనుకుంటే ప్రభుత్వం రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, తహశీల్దార్ కే చిరంజీవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన జాబ్ మేళా

**- 232 మందికి ఉద్యోగ అవకాశాలు**

**మార్కాపురం, నవంబరు 18, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో స్థానిక మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ప్రకాశం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జే రవితేజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా మార్కాపురం జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారిణి ఇందిరా దేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిరంతరం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని అన్నారు. ఈ తరహా జాబ్ మేళాలు విద్యార్థులు, నిరుద్యోగుల కోసం గొప్ప అవకాశమని, ప్రతీ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్లేస్‌మెంట్స్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస చారి మాట్లాడుతూ ఏపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో జిల్లాలో అనేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ జాబ్‌మేళా ద్వారా ఎక్కువ మంది అభ్యర్థులు తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను పొందగలుగుతారని భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహించేందుకు మనం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎస్‌డిసి సిబ్బంది షేక్ ఫిరోజ్ గాంధీ, నదన్ బాబు, అజయ్, శ్రీను తదితరులు పాల్గొని, ఈ మేళాను విజయవంతంగా జరగడానికి సహకరించారు. ఈ జాబ్ మేళాలో 389 అభ్యర్థులు హాజరై, 232 మంది ఎంపికయ్యారని తెలిపారు. అభ్యర్థులు ఈ సందర్భంగా నిర్వహించిన ఇంటర్వ్యూలలో తమ ప్రతిభను ప్రదర్శించి, ఉద్యోగ అవకాశాలను అందుకున్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీవో

**కొమరోలు, నవంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని బాదినేని పల్లె గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.36లక్షల నిధులు మంజూరు కాగా స్థానిక ఎంపీడీవో సానికొమ్ము సత్యం మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. బాదినేని పల్లె గ్రామంలో స్థానిక పాఠశాల ప్రక్కన ఉన్న గ్రామకంఠం స్థలాన్ని పరిశీలించి, సర్వే నెంబర్ 64/3లో పంచాయతీ భవన నిర్మాణం కొరకు 6సెంట్లు కేటాయించినట్లు ఎంపీడీవో తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు, పంచాయతీరాజ్ స్పెషల్ ఏఈ సుబ్బారావు, సర్పంచ్ జయరామిరెడ్డి, సర్వేయర్ మధుసూదన్ రెడ్డి, వీఆర్వో రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

**రాచర్ల, నవంబర్ 18, ప్రభాతవార్త**

గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా రాచర్ల గ్రంథ పాలకుడు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధపాలకుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. మంగళవారం నిర్వహించిన సెమినార్ క్విజ్ పోటీలలో రాచర్ల జడ్పీహెచ్ఎస్, స్పందన విద్యాన్ పాఠశాలల నుండి 65 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీ బహుమతులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

## మైనార్టీ వర్గాలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

### విభిన్న ప్రతిభా వంతుల రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అజీమ్

**సింగరాయకొండ, నవంబర్ 18,ప్రభాతవార్త**



ముస్లీం మైనార్టీలకు ఇచ్చిన మాటను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్ పేర్కొన్నారు. ముస్లీం మైనార్టీ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇమామ్, మోజన్‌లకు ఇవ్వాల్సిన వేతనాలను గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలుగా పెండింగ్‌లో పెట్టిందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తరువాత, ఆ బాకీలతో పాటు 2024 జూలై నుంచి డిసెంబర్ వరకు వేతనాల కోసం రూ.45 కోట్లు 2025 ఫిబ్రవరిలో విడుదల చేయడం, ఇప్పుడు 2025 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 9 నెలల వేతనాల కోసం మరో రూ.90 కోట్లు విడుదల చేయడం మైనార్టీల పట్ల నిజమైన నిబద్ధతకు నిదర్శనమన్నారు.మైనార్టీ శాఖ మంత్రి కేఎం డి. ఫరూక్, కొండేపి ఎమ్మెల్యే మరియు మంత్రివర్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామికి మైనార్టీల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అబ్దుల్ అజీమ్ తెలిపారు.

## ఐదవరోజు కొనసాగిన గ్రంధాలయ వారోత్సవాలు

**సంతమాగులూరు ,నవంబర్ 18, ప్రభాతవార్త**



సంతమాగులూరు శాఖా గ్రందాలయంలో గ్రందాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఐదవరోజు కొనసాగాయి. వారోత్సవాలలో బాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ ,కోకో,క్యారం ,పిన్ బోరునడ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 41మంది విద్యార్థుల పాలొనగన్నట్లు గ్రందాలయ పాలకుడు బాదం విజయ బాస్కరరెడ్డి పాల్గొన్నారు.

## మార్కాపురంలో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

**మార్కాపురం,నవంబరు 18,ప్రభాతవార్త**




దళితులు, మైనారిటీలు, అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, సామాజిక న్యాయం మరియు ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ యంత్రాంగం నిరక్ష్య వైఖరి కారణంగానే ఇవి జరుగుతున్నాయని విమర్శించారు. బాధితులకు రక్షణ కల్పించడంతో పాటు దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు అందె నాసరయ్య, పట్టణ పార్టీ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, గిద్దలూరు నియోజకవర్గ నాయకుడు ఢాకా పుల్లయ్య తదితరులు మాట్లాడారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు.

## వేర్వేరు మోసాలపై కేసులు నమోదు

**మార్కాపురం, నవంబరు 18, ప్రభాతవార్త**



పట్టణంలో సోమవారం వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకున్న మోసపు ఘటనలపై కేసులు నమోదు చేసినట్టు పట్టణ ఎస్సై సైదు బాబు తెలిపారు. కంభం రోడ్‌కు చెందిన డి సుజాత తన ఇంటి పక్కనే నివాసముండే జె కోటిరెడ్డికి అవసరానికి సుమారు పది తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదు ఇచ్చిందని తెలిపారు. అయితే తిరిగి ఇవ్వకుండా కోటిరెడ్డి తనని ఇబ్బంది పెడుతున్నాడని ఆరోపిస్తూ సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంకొక ఘటనలో పట్టణానికి చెందిన ఎస్ కోటేశ్వరరావు ఇటీవల జె శ్రీకాంత్ వద్ద రూ.5 లక్షల చీటి పాడినట్టు తెలిపారు. అయితే, డబ్బులు అడిగితే ఇవ్వకుండా శ్రీకాంత్ తాను వేధిస్తున్నాడని తెరకెక్కిన ఫిర్యాదు ఆధారంగా మరో కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్టు ఎస్సై సైదు బాబు పేర్కొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన మండల అకాడమిక్ బృందం

**మార్టూరు, నవంబర్ 18, ప్రభాతవార్త**



మార్టూరులోని హెచ్ఈ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి ఎంసీ హెచ్ వస్రామ్ నాయక్ ఆధ్వర్యంలో మండల అకాడిక్ బృందం తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ నిపుణులు, పాఠశాలలోని వివిధ అంశాలను, విద్యార్థుల విద్య సామర్థ్యాలను, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలలోని సౌకార్యలను పరిశీలన చేసి సంబంధిత నివేదికలను ఉన్నతాధికారులకు నివేదించనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 కే.ప్రేమలత, రూత్ మెర్సి, శ్రీరామ్మూర్తి, బి.నాగేశ్వరరావు, ఎస్కే జానీ భాష, యోహోషువ, కే.రామాంజనేయులు, పాఠశాల హెచ్ఎం డి.శ్రీనివాసరావు, సీఆర్పీ రామారావు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

**దొనకొండ,నవంబర్ 18,ప్రభాతవార్త**



దొనకొండ మండలంలోని మల్లంపేట, రుద్ర సముద్రం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. బాలకృష్ణ నాయక్ గారు మాట్లాడుతూ ప్రస్తుత సాగులో ఉన్న కంది పంటలో అక్కడక్కడ వెర్రి తెగులు లక్షణాలు లేత ఆకుల మీద గమనించడమైనది.ఈ తెగులు నల్లి ద్వారా వ్యాప్తి చ్నెదుతుందని ముందు జాగ్రత్తగా నివారణకు కొరకు రైతు సోదరులు అందరూ ప్రోప్రగైట్ (ఓమైట్ )అనే మందును 2 ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చునని ఆయన తెలిపారు.ఈ పంటలలో శనగ పచ్చ, పురుగును గమనించడం జరిగింది. ఈ పురుగు ఉధృతి ఎక్కువ గా ఉన్నప్పుడు లేత ఆకులు మీద ఎక్కువగా రంధ్రాలు నష్టం కలుగ చేయును ఈ పురుగు నివారణకు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షకబుట్టలు పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చుకోవడం వలన మగరెక్కల పురుగులను ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించవచ్చును అదేవిధంగా పురుగులను తినే పక్షులు వాలటానికి వీలుగా పంగల కర్రలను పెట్టడం వలన వీటిపై పక్షులు కూర్చొని పొలంలో పురుగులను తింటాయన్నారు. పురుగుల ఉధృతి ఎక్కువగా గమనించిన వెంటనే వేప నూనె 500 ఎంఎల్ తో పాటు క్లోరి ఫైరిఫాస్ 500 లేదా నోవల్యూరాన్ 200 లేదా ఫ్లూ బెండమైడ్20!!జూబి 40 గ్రాములు లేదా ఎమామెక్టిన్ బెంజోయెట్ 80గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి మందును మార్చి మార్చి వారానికి ఒక సారి పిచికారి చేసి నివారించాలని ఆయన కోరారు. అదేవిధంగా బ్లాక్ బర్లి పొగాకు సాగును ఈ ఖరీఫ్ మరియు రబీ 202526 సీజన్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాగును నిషేదిస్తూ బివి. ని 740 ని విడుదల చేయడం జరిగిందని. కావునబ్లాక్ బర్లీ పొగాకు సాగు ఏ రైతు కూడా సాగు చెయ్య కూడదని రైతులకి తెలియచేయడ మైనది. అలాగే వ్యవసాయ శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాలు గురించి వివరిస్తూ అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ ద్వారా రైతులకు 7000 రూపాయలు రేపు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మరియు ప్రధానమంత్రి మోడీ గారు లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుందని అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకొని రైతు సేవా కేంద్రాల ద్వారా లబ్ధి పొందాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. వెంకట్రావు ఆ గ్రామాల వ్యవసాయ సహాయకులు కె. లాలు నాయక్ , రవితేజ , విన్ని బాబు ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి

**దొనకొండ,నవంబర్ 18,ప్రభాతవార్త**

మిని అంగన్‌వాడీ కార్యకర్తల అప్‌గ్రేడేషన్ పదో తరగతి ఉత్తీర్ణులైన 4687 మంది మిని అంగన్‌వాడీ కార్యకర్తలను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా అప్‌గ్రేడ్ చేయనున్నారు. వీరి గౌరవ వేతనం నెలకు రూ.11,500గా నిర్ణయించారు.340 మిని అంగన్‌వాడీ కేంద్రాల విలీనం 340 మిని అంగన్‌వాడీ కేంద్రాలను సమీపంలోని మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలలో విలీనం చేయనున్నారు. ఈ విలీనం రెండు షరతుల ఆధారంగా జరుగుతుంది 1 ఆ కేంద్రంలో లబ్ధిదారులు 10 కంటే తక్కువగా ఉండాలి. 2. ఆ కేంద్రం సమీపంలోని మెయిన్ అంగన్‌వాడీ కేంద్రానికి 1 కిలోమీటరు లోపు అందుబాటులో ఉండాలి.3. ఈ ప్రక్రియ రాబోయే 4సం.ల్లో దశల వారీగా అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వైసీపీ అధ్యక్షులు జగన్మోహనరెడ్డిని కలిసిన గడ్డం బ్రదర్స్



**సంతమాగులూరు నవంబర్ 18, ప్రభాతవార్త**

వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డిని మంగళవారం అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి చింతలపూడి అశోక్ కుమార్ తో సంతమాగులూరు నాయకులు గడ్డం సుబ్బారెడ్డి, నరసింహరెడ్డి తాడేపల్లి లోని జగన్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## వెల్లలచెరువులో యర్రం రెడ్డి బ్రహ్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన చింతల పూడి అశోక్ కుమార్

**సంతమాగులూరు నవంబర్ 18, ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామంలో ఇటీవల గుండె పోటుతో ఆకస్మిక మృతి చెందిన యర్రంరెడ్డి బ్రహ్మారెడ్డి కుటుంభ సభ్యులను అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి చింతలపూడి అశోక్ కుమార్ స్థానిక నాయకులతో కలసి బ్రహ్మారెడ్డి నివాసానికి వెళ్లి కుటుంభ సభ్యులను పరామర్శించారు. పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని బ్రహ్మారెడినడ సతీమణి ప్రమీల,కుమారుడు రామచంద్రారెడ్డి, కుమార్తె అశ్వనిలకు భరోసా కల్పించారు. ఈ పరామర్శలో అశోక్ కుమార్ వెంట సంతమాగులూరు యండల కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు అడవి శ్రీనివాసరావు,నాయకులు గడ్డం నరసింహారెడ్డి,జిల్లా రైతు విభాగం నాయకులు కేసరి చెన్నారెడ్డి,ఏస్సీ సెల్ కార్యదర్శి పోపూరి వెంకయ్య,బండి కోట్టిరెడ్డి,యూత్ నాయకులు సురేంధ్ర,నంబుల కోటేశ్వరరావు,నాగుర్ మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వెల్లలచెరువులో నూతన వధూవరులను ఆశీర్వదించిన చింతలపూడి

**సంతమాగులూరు నవంబర్ 18, ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన మేకల నాగిరెడ్డి వైసీపీ అద్దంకి నియోజకవరనగ ఇన్‌చార్జి చింతలపూడి అశోక్ కుమార్ స్థానిక నాయకులతో కసలి వెళ్లినూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈఅ కార్యక్రమంలో అశోక్ కుమార్ వెంట సంతమాగులూరు యండల కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు అడవి శ్రీనివాసరావు, నాయకులు గడ్డం నరసింహరెడ్డి, జిల్లా రైతు విభాగం నాయకులు కేసరి చెన్నారెడ్డి, ఏస్సీ సెల్ కార్యదర్శి పోపూరి వెంకయ్య,బండి కోట్టిరెడ్డి,యూత్ నాయకులు సురేంధ్ర, నంబుల కోటేశ్వరరావు, నాగుర్ మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాకోబు కుటుంబాన్ని పరామర్శించిన చింతలపూడి అశోక్ కుమార్

**సంతమాగులూరు నవంబర్ 18 ,ప్రభాతవార్త**



ఇటీవలసంతమాగులూరుమండలం కొమ్మాలపాడు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందినయామర్తి యాకోబు కుటుంబాన్ని పరామర్శించిన చింతలపూడి అశోక్ కుమార్ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి చింతలపూడి అశోక్‌కుమార్ స్థానిక నాయకులతో కలసి వెళ్లి యాకోబు కుటుంభాన్ని పరామార్శించారు.ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ వెంట సంతమాగులూరు యండల కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు అడవి శ్రీనివాసరావు, నాయకులు గడ్డం నరసింహరెడ్డి, జిల్లా రైతు విభాగం నాయకులు కేసరి చెన్నారెడ్డి, ఏస్సీ సెల్ కార్యదర్శి పోపూరి వెంకయ్య, బండి కోట్టిరెడ్డి,యూత్ నాయకులు సురేంధ్ర, నంబుల కోటేశ్వరరావు, నాగుర్ మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ అధ్యక్షులు జగన్మోహనరెడ్డిని, అద్దంకి ఇన్‌చార్జి చింతలపూడిని మర్యాద పూర్వకంగా కలసిన ఖాదర్


**సంతమాగులూరు నవంబర్ 18 ,ప్రభాతవార్త**




సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామానికి చెందిన యూత్ నాయకులు షేక్ నాగూర్ తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ అధ్యక్షులు జ.గన్మోహనరెడ్డిని, వెల్లలచెరువు విచ్చేసిన అద్దంకి ఇన్‌చార్జి చింతలపూడి అశోక్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## బచ్చలకూరపాడులో ఘనంగా ఎమ్మెల్యే కందుల జన్మదిన వేడుకలు

**కొనకనమిట్ల, నవంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని బచ్చలకూరపాడులో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.టీడీపీ నాయకులు, కార్యకర్తల కూటమి పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఉత్సాహంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కోనంకి సాల్మన్, బూత్ కన్వీనర్ వెన్న లక్ష్మీరెడ్డి, ఉప సర్పంచ్ మోర సుబ్బారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెన్న తిరుపతిరెడ్డి, టీడీపీ నాయకులు మెట్టు వెంకటరెడ్డి, మోరా శ్రీనివాసులు, గోగుల వెంకట నారాయణ, సీహెచ్ కొండలు, ఐ.టీడీపీ అధ్యక్షుడు యడవల్లి కమల్ వలి, జనసేన నాయకులు ఆకుమల్ల గాలయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంధాలయం వారోత్సవాల్లో క్రీడల సందడి



కనిగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త
58వజాతీయ గ్రంధాలయ వారోత్స వాల సందర్భంగా శనివారం కనిగిలో ఉత్సాహ భరితంగా క్రీడలు జరిగాయి. కనిగిరి శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్ధినీ, విద్యార్థులు ఆటల పోటీలు, వ్యాసరచన డ్రాయింగ్ పోటీల్లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రంధపాలకుడు అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ముఖ్య అతిధిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్ధుల సమగ్ర అభివృద్ధికి కీలకం. క్రీడలు పిల్లలను ఆరోగ్యవంతులుగా, ఆత్మ విశ్వాసంతో తీర్చిదిద్దుతాయి అని హెచ్చరించారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో ప్రాంతీయ విద్యా రంగం మరింత పటిష్టమవుతోందని తెలిపారు. క్రీడలు విద్యార్ధులలో మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. టీడీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అహ్మద్ మాట్లాడుతూ కనిగిరి విద్యార్ధులు ప్రస్తుతం రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రభావం చూపుతున్నారని మెచ్చుకున్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, టీడీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు షేక్ గయాజ్ భాషా,పాఠశాల ఇన్‌చార్జి నాగ పద్మజ, లక్ష్మీ నరసింహ, శ్రీను, రమణయ్య, గోపి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

# వైఎస్సార్‌సీపీకి గుడ్‌బై

## - టీడీపీలో చేరిన పీసీపల్లి సర్పంచ్ తాళ్ళూరి మరియమ్మ



కనిగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త
పీసీపల్లి సర్పంచ్ తాళ్ళూరి మరియమ్మ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుండి వైదొలిగి తెలుగుదేశం పార్టీపై ఆకర్షితులై మంగళవారం టీడీపీలో చేరారు. కనిగిరి అమరావతి మైదానంలో జరిగిన సమావేశంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆమెకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాళ్ళూరి మరియమ్మ మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సేవ, పారదర్శక పరిపాలన పట్ల నమ్మకం కలిగినందున టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పని చేసే ప్రజా ప్రతినిధులు పార్టీకే బలం అని, తాళ్ళూరి మరియమ్మ చేరికతో పీసీపల్లి అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. పీసీపల్లిని అన్ని విధాలుగా కలిసి అభివృద్ధి పథంలో నడిపిద్దాం అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగణనలో కుల గణన తప్పనిసరి

## - సీపీఐ రాష్ట్ర నేత సయ్యద్ యాసిన్ డిమాండ్



కనిగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త
జనగణనలో కుల గణనను తక్షణం చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని సీపీఐ రాష్ట్ర సమితి అధ్యక్షుడు సయ్యద్ యాసిన్ డిమాండ్ చేశారు. దళిత,గిరిజన, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. దేశంలో మతోన్మాద శక్తుల హెచ్చరిల్లుతున్న పాలన, కుల, మత వైషమ్యాలు ఆందోళనకరమని యాసిన్ పేర్కొన్నారు. ఎన్‌సీఆర్‌బీ-2023 ప్రకారం ఎస్సీలపై 57,789, ఎస్టీలపై 12,960 నేరాలు, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవడం విచారకరమని తెలిపారు. సీపీఐ జిల్లా నాయకులు వై.రవీంద్రబాబు, సయ్యద్ మౌలాలి, పోతుల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 143 వెనుకబడిన కులాలు ఉన్నప్పటికి కుల గణన లేకపోవడం వల్ల బీసీలు స్థానిక సంస్థల్లో న్యాయమైన ప్రాతినిధ్యం కోల్పోతున్నారని తెలిపారు. తెలంగాణలో అమలు చేసినట్లుగా ఏపీలో కూడా కులగణన చేసీ బీసీలకు వారి జనాభా నిష్పత్తి మేరకు స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చదలవాడ గురవయ్య, శాంతరాజు,కొటికల బాబాదుర్లు, పందిటి మోహన్,ఎస్‌కేవై పెద్ద మస్తాన్, వజ్రాల సుబ్బారావు, గుజ్జల బాలిరెడ్డి, గులాం హుస్సేన్, కాశీం పీరా, పుట్ట సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఇఫ్రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు

## - ఏఎస్సై షేక్ జిలాని భాష



పామూరు, నవంబర్ 18, ప్రభాతవార్త
మద్యం సేవించి వాహనాలు నడపటం, మత్తు పదార్ధాలను సేవించి ప్రయాణాలు కొనసాగించడం చట్టరీత్య నేరమని పామూరు ఏఎస్సై షేక్ జిలాని భాష అన్నారు. మంగళవారం సాయంత్రం పామూరు సీఐ మాకినేని శ్రీనివాసరావు, ఎస్సై టి.కిషోర్‌బాబుల ఆదేశాలతో నెల్లూరు రోడ్డులోని జాతీయ రహదారిపై పలు వాహనాలను స్థానిక సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు.

# గురిజేపల్లిలో అన్నదాత సుఖీభవ

## - పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమం



యర్రగొండపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త
రైతులకు పంట పెట్టుబడి సాయంగా అందిస్తున్న అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రెండో విడత నిధులు కేంద్ర ప్రభుత్వంతో పాటు ఏపీ ప్రభుత్వం జమ చేయనుంది. కేంద్ర ప్రభుత్వం రూ.2వేలు, ఏపీ ప్రభుత్వం రూ.5వేలు రైతులకు ఇస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా యర్రగొండపాలెం మండలం గురిజేపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేయనున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసార వీక్షిణం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొంటారని యర్రగొండపాలెం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తెలిపారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, వివిధ విభాగాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, క్లస్టర్ యూనిట్, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డు తుమ్మలబయలు - చిన్నారుట్ల మధ్య రోడ్డు ప్రమాదం

## - ఒకరు మృతి





పెద్దదోర్నాల, నవంబర్ 18, ప్రభాతవార్త
పెద్దదోర్నాల మండల పరిధి శ్రీశైలం ఘాట్‌రోడ్డు తుమ్మల బైలు - చిన్నారుట్ల మధ్య మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన జరిగింది. ఈ సంఘటనలో కనిగిరికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలు కాగా సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టింది. దీంతో స్పాట్లో మోటారు సైకిలిస్టు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలు కాగా సున్నిపెంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న దోర్నాల ఎస్సై వి.మహేష్ చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు అన్నదాత సుఖీభవ నగదు విడుదల

నాగులుప్పలపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త
అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 2 విడత క్రింద బుధవారం ఒక్కొక్క రైతు ఖాతాలో రూ.7వేల నగదు జమ చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా నాగులుప్పలపాడు మండలంలో 7324 మంది రైతులకు 1 కోటి 46 లక్షల 48 వేలు(1,46,48000) జమ చేయడం జరుగుతుంది.

## లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్

# సర్టిఫికేట్ అందుకున్న విద్యా సాగర్‌రెడ్డి



దర్శి, నవంబర్ 18, ప్రభాతవార్త
లయన్స్ పాలి సర్వీస్ అండ్ వెల్ఫేర్ సెంటర్ పొన్నూరులో ఆదివారం జరిగిన గ్యాట్ కాంక్లేవ్ , రెండవ జిల్లా క్యాబినెట్ మీటింగ్‌లో జిల్లాలో ఎక్కువ మెంబర్షిప్ గ్రోత్‌ను కనపరిచినందుకు గాను జిల్లా మార్కెటింగ్ చైర్ పర్సన్ కల్లూరి విద్యా సాగర్‌రెడ్డికి లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్ సర్టిఫికేట్‌ను ముఖ్య అతిధిగా జీఏటీ ఏరియా లీడర్ పీఎంజేఎఫ్ మలుపూరి ఉపేంద్ర, మల్టిపుల్ జీఈటీ కోఆర్డినేటర్ పీఎంజేఎఫ్ గద్దె శేషగిరావు, జిల్లా గవర్నర్ ఎంజేఎఫ్ చందోలు హరిప్రసాదరావు చేతుల మీదుగా సర్టిఫికేట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మొదటి గవర్నర్ పీఎంజేఎఫ్ రావిపూడి లక్ష్మీనారాయణ, క్యాబినెట్ సెక్రటరీ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, క్యాబినెట్ ట్రెజరర్ సోమేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా క్యాబినెట్ అడ్మినిస్ట్రేటర్ చలువాది శ్రీహరి, జిల్లా జీఎంటీ కోఆర్డినేటర్ చిట్టెంరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా క్వెస్ట్ కోఆర్డినేటర్ మాంటిస్సోరి ప్రకాష్‌బాబు, రీజనల్ చైర్మన్ జోన్ చైర్మన్ డిస్టిక్ చైర్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి



దర్శి, నవంబర్ 18, ప్రభాతవార్త
శాఖా గ్రంధాలయం దర్శి నందు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాలు సందర్భంగా చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు లావణ్య, వెంకటేశ్వర్లు తెలుగు ఉపాధ్యాయులు నిర్వహించారు. గ్రంధాలయ అధికారి వి.విజయ కుమారి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ గ్రంధాలయాన్ని ఉపయోగించుకోవాలని, గ్రంధాలయం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ పుస్తక రీడింగ్ అలవాటు చేసుకోవాలని, దర్శిలో ఉన్న గ్రంధాలయాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ జల అవార్డు 2024 దక్షిణ భారతదేశంలో

## ప్రధమ స్థానం రాజశేఖరరాజు పొదిలికి ఘన గౌరవం



దర్శి, నవంబర్ 18, ప్రభాతవార్త
ప్రకాశం జిల్లా దార్శి మండలం కొక్కెర కొబ్బయ్యపాలెంకు చెందిన రాజశేఖరరాజు పొదిలి జల సంరక్షణలో చేసిన విశిష్ట సేవలకు గాను దక్షిణ జోన్‌లో తొలి స్థానంతో జాతీయ జలఅవార్డు 2024ను అందుకున్నారు. నేడు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను తగ్గించి, వ్యవసాయాన్ని నిలబెట్టే లక్ష్యంతో రాజశేఖరరాజు గత 20 సంవత్సరాలుగా నిరంతరం శ్రమిస్తున్నారు. వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపు కోసం 600 గ్రామాల్లో వివిధ నీటి సంరక్షణ కార్యక్రమాలు అమలు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని 7 జిల్లాల్లో చేపట్టిన ఈ ప్రాజెక్టుల ద్వారా 2 లక్షల మంది రైతులు నేరుగా లాభం పొందారు.

**చెడ్‌డ్యాంలు, ఫార్మ్‌పాండ్లు, రీచార్జ్ పిట్స్ వంటి సుస్థిర వ్యవస్థల ఏర్పాటు వల్ల :**
భూగర్భ జలాలు పెరిగాయి. బోర్లు మళ్లీ పనిచేయడం ప్రారంభించాయి. పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడింది. గ్రామాల్లో నీటి భద్రత పెరిగింది. ఈ కార్యక్రమాల అమల్లో ప్రభుత్వ శాఖల సహకారం, నాబార్డు, ఎఫర్ట్ సంస్థ, పంచాయతీలు, స్థానిక సముదాయాల భాగస్వామ్యం కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో రాజశేఖర రాజు మాట్లాడుతూ నీరు అంటే జీవం. ఆ జీవాన్ని కాపాడడం అంటే మన భవిష్యత్తును కాపాడడం, ఈ అవార్డు గ్రామాల ప్రజలకు రైతులకు, నీటి కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి అంకితం అన్నారు. రాజశేఖరరాజు కృషి గ్రామీణాభివృద్ధి దిశగా దేశ వ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తుందని అధికారులు అభినందించారు. నీటి సంరక్షణ రంగంలో ఆయన సేవలు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది



ముండ్లమూరు, నవంబర్ 18, ప్రభాతవార్త
ముండ్లమూరు మండలంలోని ఉమామహేశ్వర పురం, నాయుడుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఏ.తిరుమలరావు మాట్లాడుతూ నేడు అర్హులైన రైతులందరికి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ మొత్తం జమ కానున్నాయని తెలియజేశారు. రైతులు తమ పేరును చూసుకొనుటకు తమ పొలం ఉన్న గ్రామ రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించాలని, అన్నదాత సుఖీభవ పథకం కొరకు పొలంను ఆధార్ నెంబరు లింకు చేసుకొని ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్రీదేవి, గ్రామ ఉద్యానవన సహాయకురాలు షేక్ ఇఫ్రిన్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ఫలితాల కార్డుపై అవగాహన



దర్శి, నవంబర్ 18, ప్రభాతవార్త
దర్శి మండలంలోని రామచంద్ర పురం గ్రామంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత్‌సాగర్ ఆదేశాలతో భూసార పరీక్ష ఫలితాల కార్డుపై అవగాహన క్యార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ కే.బాలాజీ నాయక్ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఈ పంట సోషల్ ఆడిట్, నేల ఆరోగ్యం వంటి అంశాల గురించి వివరించారు. డీఆర్‌సీ వ్యవసాయాధికారి వివి శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డు, నేల ఆరోగ్యం గురించి వివరించి నీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ, జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం గురించి వివరించారు. మండల వ్యవసాయాదికారి కే.రాధ వ్యవసాయ పథకాలు , ఈ పంట గురించి వివరించారు. తదుపరి దర్శి మండల రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

# నాన్ గెజిటెట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు

దర్శి, నవంబర్ 18, ప్రభాతవార్త
నాన్ గెజిటెట్ ఆఫీసర్స్ దర్శి తాలూకా అసోసియేషన్ ఎన్నికల పక్రియ 10వ తేదీ నుండి మొదలవుతుందని, దీనిలో పోటీ చేసే అధికారులు నామినేషన్‌లో పాల్గొనాలని ఈ పక్రియ ఎన్‌జీవో హోమ్ నందు జరుగుతుందని ఎన్నికలు కూడా ఎన్‌జీవో హోమ్ నందు జరుగుతాయి అని ప్రకటనలో అధికారులు తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలి





చీమకుర్తి ,నవంబర్ 18,ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే వెనక్కి తీసుకోవాలని మాజీ మంత్రి, సంతనూతలపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ మీరు నాగార్జున డిమాండ్ చేశారు. చీమకుర్తి పట్టణం గాంధీనగర్ 7,8,9 వార్డుల లోని, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం వద్ద, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. రచ్చబండ కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి శేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, చీమకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకుల్, మాజీ జెడ్పిటిసి గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి, పట్టణ బూత్ కమిటీ అధ్యక్షుడు సోమా శేషాద్రి, కౌన్సిలర్లు తప్పట బాబురావు, భీమన వెంకట్రావు, మైనార్టీ నాయకులు ఎస్.కె భాషా శ్రీకాంత్, పాలడుగు సుబ్బారావు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు - ఎస్సై హెచ్చరిక




సింగరాయకొండ,నవంబర్ 18, ప్రభాతవార్త
మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్ఐ బి.మహేంద్ర హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, దీనిపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతేనని, పిల్లలకు ఇందుకు సంబంధించిన అవగాహన తప్పనిసరిగా కల్పించాలన్నారు.అతి వేగం ప్రమాదానికి దారి తీస్తుందని, క్షేమంగా ప్రయాణించడం ముఖ్యమని ఎస్సై పేర్కొన్నారు.మీ నిరక్ష్యం ఇతరులకు శాపం కాకూడదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్సు లేకుండా మైనర్లు రోడ్డుపైకి వస్తే భారీ జరిమానాలు విధించబడతాయని ఎస్సై స్పష్టం చేశారు.

## ఒంగోలు ఫోటోలు వీడియో ఆఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో కార్తీక వన భోజనాలు



ఒంగోలు - ప్రభాతవార్త
ఒంగోలు ఫోటోలు వీడియో ఆఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో కార్తీక వన భోజన కార్యక్రమం కొత్తపట్నం దగ్గర అమరా గార్డెన్స్ లో జరిగింది. ఈకార్యక్రమంలో ఒంగోలు పట్టణ ఫోటోగ వీడియోగ్రాఫర్లు, వారి అనుబంధ వుత్తుల వారు నిరివిగా పాల్గొన్నారు. అనగా సంఘ సంఘ అద్యక్షులు అద్యక్షులు దగ్గుపాటి వెంకట్రావు సంఘ వెల్ఫేర్ కార్యక్రమాల గురినీ వివరించారు. సభ సభ్యులందరూ వివిధ సంహణృతిక కార్యక్రమాలు నిర్వహించారు.సీనియర్ ఫోటోగ్రాఫర్స్ ని సహ్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆది ప్రింటికి విజయర వారి ఆత్బవ్ ఎగ్జిబిషన్ నిర్వహియారు, సభ్యులకు ఫోస్టర్ ఇన్సూరెన్స్ చెయ్యడం జరిగింది. అనంతరం వన భోంధ కార్యక్రమం జరింది. ఈ కార్యక్రమంలో కార్రీదర్శి దోష్టా చంద్రశేఖర్ ఉపాద్యక్షులు ఉయ్యిం చంద్ర, బొజ్జ వెంకటేశ్వరి, ట్రజరర్ రసూల్ భాసాద్, శ్రీను, జెమినినాను,ఉదయ్ హరి, మట్టి సత్యం సీనియర్ ఫోరోఆఫర్స్ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేసారు.

## తమ్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉగ్గిరాల మార్కండేయులు




చీరాల, నవంబర్ 18, ప్రభాతవార్త
వేటపాలెం మండల జనసేన అధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు మంగళవారం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ చైర్మన్ తమ్మారెడ్డి శివశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి, చిన్న తరహా పరిశ్రమల స్థాపన, స్థానిక యువత ఉపాధిఅవకాశాల పెంపు వంటి అంశాలపై మార్కండేయులు వివరాలు అందించారు. చిన్న పర్శిమలు ఏర్పడితే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి విస్తృతమవుతుందని, వేటపాలెం-చీరాల ప్రాంతాలు పరిశ్రమలకు అనువైన ప్రాంతాలని మార్కండేయులు పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహక పథకాలను ప్రజలకు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చైర్మన్ తమ్మారెడ్డి వివశంకర్ మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల విస్తరణకు ప్రభుత్వం చేస్తున్న చర్యలను వివరించారు. పరిశ్రమల స్థాపనకు స్థానిక నాయకులు ముందుండి భూములు,మౌలిక సదుపాయాలు,శిక్షణ వంటి అంశాల్లో సహకరిస్తే మండలానికి మరింత అభివృద్ధి దిశగా దారులు తెరుచుకుంటాయని తెలిపారు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డు దోర్నాల వద్ద వాహనం బోల్తా

## - 8 మందికి గాయాలు









పెద్దదోర్నాల, నవంబర్ 18, ప్రభాతవార్త
పెద్దదోర్నాల పట్టణం శ్రీశైలం ఘాట్ రోడ్డు పెద్ద మూల టర్నింగ్ వద్ద అశోక్ లేలాండ్ వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో 8 మందికి గాయాలైన సంఘటన మంగళవారం జరిగింది. ఈ ప్రమాదంలో విజయవడకు చెందిన 8 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను అటవీ సిబ్బంది 108 వాహనం ద్వారా దోర్నాల ప్రభుత్వ వైద్య శాలకు తరలించగా వైద్య సేవలు పొందు తున్నారు. ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం లేదు. శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వార్లను దర్శించుకోవడానికి వెళ్తుండగా శ్రీశైల ఘాట్ రోడ్డు దోర్నాల పెద్ద మూల టర్నింగ్ వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

# సింగరకొండలో ఘనంగా కోటి దీపోత్సవం

## - 2 వేల మంది భక్తుల హాజరు
## - దీపోత్సవాన్ని ప్రారంభించిన కృష్ణస్వామి

అద్దంకి, నవంబర్ 18, ప్రభాతవార్త
బాపట్ల జిల్లాకే తలమానికంగా బాసిల్లుతున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింగరకొండ, క్షేత్రం మంగళవారం రాత్రి ఆధ్యాత్మిక శోభతో ,శోభాయ మానంగా వెలుగొందుతూ భక్తులను తన్మయత్వం లో ముంచింది.దేవాలయ ప్రాంగణ సన్నిధిలో మంగళవారం రాత్రి కార్తీక కోటి దీపోత్సవ కార్యక్రమం ఘనంగా కొనసాగింది. నియోజక వర్గంలోని పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో సింగరకొండ క్షేత్రానికి తరలివచ్చారు. శోభాయ మానంగా వెలుగొందుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని చూసి తన్మయత్వంతో పులకించిపోయారు.లక్కవరం పీఠాధిపతి కృష్ణ స్వామి దీపోత్సవాన్ని ప్రారంభించారు. కోటి దీపోత్సవ కార్యక్రమ ప్రాముఖ్యతను భక్తులకు ఆయన వివరించారు.ఆలయ ఈవో మదమంచి తిమ్మా నాయుడు స్వీయ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగింది. 2000 మందికి పైగా భక్తులుఈ దీపోత్సవంలో పాల్గొని పులకించి పోయారు.దేవస్థానం ఆధ్వర్యంలో పూజ సామాగ్రిని భక్తులకు ఉచితంగా అందజేశారు. అద్దంకి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు గార్లపాటి శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు, సకల సౌకర్యాలు కలుగజేస్తూ ఆలయ పాలకమండలి చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ ,ఈవో తిమ్మా నాయుడు అన్నీ తామై వ్యవహరించారు.సింగరకొండ క్షేత్ర చరిత్రలో కోటి దీపోత్సవం ఓ కమనీయ ఆధ్యాత్మిక ఘట్టంగా మిగిలిపోతుందటంలో ఏమాత్రం సందేహం లేదు.











19-11Pg5 9_19-11Pg5.qxd 18/Nov/25 10:26 PM Page 1





# బంగ్లాలో రేగిన హింస

## పలు ప్రాంతాల్లో పేలుళ్లు, వాహనాల ధ్వంసం

### ఇద్దరు మృతి, పలువురికి గాయాలు

### బంద్‌కు అవామీలీగ్ పిలుపు

**ఢాకా, నవంబరు 18:** బంగ్లాదేశ్ మరోమారు హింసాకాండతో రగిలిపోతోంది. మాజీ ప్రధాని షేక్ హసీనాకు అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ మరణశిక్ష విధించడంతో బంగ్లాదేశ్‌లో మళ్లీ హింసాకాండ చెలరేగింది. ఐసిటి తీర్పును నిరసిస్తూ బంగ్లాదేశ్ బంద్‌కు హసీనా పార్టీ అవామీ లీగ్ పిలుపునిచ్చింది. సోమవారం మొదలైన హింసాత్మక ఘర్షణలు మంగళవారం కూడా కొనసాగాయి. విద్యార్థి ఉద్యమాలతో సంబంధమున్న వ్యక్తులు కొందరు బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటికి నిప్పుపెట్టడానికి ప్రయత్నించగా, హసీనా మద్దతుదారులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఘర్షణ చెలరేగింది. దాదాపు ఐదారు జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలకు నిప్పుపెట్టారు. కార్యాలయాల్లోకి చొరబడి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. రెండు విద్యాసంస్థల్లోకి ఆందోళనకారులు చొరబడి బీభత్సం సృష్టించారు. అనేక చోట్ల బాంబులు పేలాయి. కోట్లిపారాలో జరిగిన బాంబు పేలుడులో ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. ఇద్దరు మృతి చెందారు. పలువురు ఆందోళనకారులు కూడా గాయపడినట్లు అధికారులు తెలిపారు. నిరసనకారులను చెదరగొట్టడానికి పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. లాఠీచార్జ్ చేశారు. అనేక సౌండ్ గ్రనేడ్లను ఉపయోగించారని డిప్యూటీ పోలీస్ కమిషనర్ మసూద్ ఆలం తెలిపారు. అవామీ లీగ్ బంద్ పిలుపు నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజారవాణ నిలిచిపోయింది. వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు. సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఐసిటి తీర్పు పక్షపాతంతో కూడినది, రాజకీయంగా ప్రేరేపించబడిన ప్రతీకారం అని అవామీ లీగ్ పార్టీ అగ్రనేత జహంగీర్ కబీర్ నానక్ అభివర్ణించారు. బంగ్లాదేశ్ ప్రజలు ఈ నిర్ణయాన్ని ఎప్పటికీ అంగీకరించరని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. ఐసిటి తీర్పు నేపథ్యంలో యూనస్ అవామీ లీగ్‌ను నిషేధించడం గమనార్హం.

# షేక్ హసీనాను భారత్ అప్పగిస్తుందా?

## - బంగ్లా వినతిపై ఇంకా స్పందించని వైనం

## - ప్రస్తుతం భారత్ ఆశ్రయంలో ఉన్న హసీనా



**ఢాకా, నవంబరు 18:** బంగ్లాదేశ్‌లో మరణశిక్ష పడిన షేక్ హసీనాను ఆ దేశానికి అప్పగిస్తారా లేదా అనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. షేక్ హసీనాను దోషిగా తేల్చిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఆమెకు మరణశిక్ష విధించింది. దీంతో ఆమెను తక్షణమే తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ భారత్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే ఆమె మరణశిక్షపై స్పందించిన భారత్ ఆమెను అప్పగించాలన్న విజ్ఞప్తిపై మాత్రం ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు ఆ దేశ కోర్టు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతుండగా షేక్ హసీనాకు ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ మరణశిక్ష విధించినందున ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు షేక్ హసీనా అప్పగింత అంశం భారత్‌బంగ్లాదేశ్ దౌత్య సంబంధాల్లో కీలక మలుపుగా మారింది. ప్రస్తుతం భారత్‌లో ఉంటున్న హసీనాను వెంటనే తమకు అప్పగించాలని ఢాకాలోని తాత్కాలిక ప్రభుత్వం న్యూఢిల్లీని కోరింది. 2024 జూలైలో బంగ్లాదేశ్‌లో చెలరేగిన విద్యార్థుల తిరుగుబాటును అణచివేసేందుకు అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందుకు గాను హెలికాప్టర్లు, డ్రోన్‌లు, మారణాయుధాలను ఉపయోగించి విద్యార్థి నిరసనకారులను చంపడానికి ప్రయత్నించారనే ఆరోపణలపై షేక్ హసీనాకు ట్రిబ్యునల్ మరణశిక్ష విధించింది. భారత్‌బంగ్లాదేశ్ మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం శిక్ష పడిన షేక్ హసీనా, అసదుజ్జమాన్ ఖాన్‌లను అప్పగించడం న్యూఢిల్లీకి తప్పనిసరి బాధ్యత అని పేర్కొంది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన వీరిద్దరికీ ఆశ్రయం కల్పించడం స్నేహపూర్వకం కాని చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. షేక్ హసీనాకు విధించిన మరణశిక్ష తీర్పుపై స్పందించిన భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తాము తీర్పును గమనించామని తెలిపింది. అయినప్పటికీ షేక్ హసీనాను అప్పగించాలనే ఢాకా డిమాండ్‌పై మాత్రం స్పందించలేదు. పొరుగు దేశంగా బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాల కోసం శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం ఉండేలా చూస్తామని తెలిపింది. ఈ లక్ష్యాలను సాధించడానికి తాము నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసింది. ఒప్పందం ప్రకారం అభ్యర్థనలను సాధారణంగా గౌరవించినప్పటికీ షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు భారత్ అప్పగించే అవకాశం చాలా తక్కువగా ఉందని తెలుస్తోంది. భారత చట్టాలు, ద్వైపాక్షిక ఒప్పందం రెండూ మన దేశానికి చాలా వెసులుబాటును కల్పిస్తున్నాయి. ఒప్పందంలోని ఆర్టికల్ 8 ప్రకారం నిందితుడిపై ఉన్న అభియోగాలు అన్యాయమైనవి లేదా అణచివేతకు గురిచేసేవి అని నిరూపించగలిగితే అప్పగింత అభ్యర్థనను తిరస్కరించే అవకాశం ఉంటుంది. షేక్ హసీనాపై ఉన్న ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవి కావచ్చనే కారణంతో భారత్ ఈ విజ్ఞప్తిని తిరస్కరించే అవకాశం ఉంది. ఆర్టికల్ 6 ప్రకారం హత్య, ఉగ్రవాదం వంటి తీవ్రమైన నేరాలు మినహా రాజకీయ స్వభావం ఉన్న నేరాలకు నిందితులను అప్పగించడాన్ని తిరస్కరించవచ్చు. షేక్ హసీనాపై ఉన్న కొన్ని ఆరోపణలు దీని పరిధిలోకి రాకపోవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

పరస్పర అప్పగింత ఒప్పందం 1962లోని సెక్షన్ 29 భారత ప్రభుత్వానికి రాజకీయ ప్రేరేపిత అభ్యర్థనలను న్యాయ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న అభ్యర్థనలను తిరస్కరించే అధికారాన్ని ఇస్తుంది.

# ఇవిఎంలలో పోలింగ్‌కు ముందే 25 వేల ఓట్లు

### స్పందించిన ఇసి

**పాట్నా, నవంబరు 18:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌కు ముందే ఈవీఎంలలో 25 వేల ఓట్ల చొప్పున ఓట్లు పడ్డాయన్న ఆర్జేడీ సీనియర్ నేత జగదానంద సింగ్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. ఆయన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపింది. బీహార్ తీర్పు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించ లేదని, ఈవీఎంలలో అవకతవకలు జరిగినందున న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం లేకపోలేదని ఆర్జేడీ సోమవారం పేర్కొంది. పోలింగ్ ప్రారంభానికి ముందే ప్రతి ఈవీఎంలలో 25 వేల ఓట్లు పడ్డాయని, అయినప్పటికీ తాము 25 సీట్లు సాధించామని జగదానంద సింగ్ అన్నారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం, ఇది సాంకేతికంగా అసాధ్యమని స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియలో అనుసరించిన నిబంధనల ప్రకారం ఇవి తప్పుడు ఆరోపణలని పేర్కొంది. పోలింగ్‌కు ముందు 25 వేల ఓట్లు ఉండటం అనేది అసాధ్యమని తెలిపింది. ఈవీఎంలకు బ్లూటూత్, ఇంటర్నెట్, ఇతర కనెక్షన్లు ఏవీ ఉండవని గుర్తు చేసింది. బయటి నుంచి ఈవీఎంను యాక్సెస్ చేయడం లేదా డిజిటల్ ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని తెలిపింది. పోలింగ్‌కు ముందు ఈవీఎంలలో ప్రతి అభ్యర్థికి సున్నా ఓట్లు కనిపిస్తాయని తెలిపింది. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపింది. ఆ తర్వాత మాక్ పోల్ ఓట్లను కూడా తొలగిస్తారని వెల్లడించింది. ఈవీఎంల పంపిణీ కూడా ర్యాండమ్‌గా ఉంటుందని, కాబట్టి ఏ ఓటింగ్ యంత్రం ఏ పోలింగ్ కేంద్రానికి వెళుతుందో ఎవరూ చెప్పలేరని స్పష్టం చేసింది. పోలింగ్ ప్రక్రియ ప్రతి దశలో పార్టీల ఏజెంట్లు ఉంటారని తెలిపింది. రెండు విడతల్లోనూ ఆర్జేడీ ఒక్కసారి కూడా అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల సంఘం తెలిపింది.

### డ్రగ్స్ మాఫియా కట్టడికి

# సైనిక చర్యలు చేపట్టాల్సిందే



### వెనిజులా, మెక్సికో, కరీబియన్ దేశాలకు ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, నవంబరు 18:** వెనిజులాతోపాటు మెక్సికో ఇతర సమీపదేశాలు కేంద్రంగా పెచ్చుమీరిన డ్రగ్ దందాలను కట్టడిచేసేందుకు అవసరమైతే సైనిక చర్యలుసైతం ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ హెచ్చరించారు. ఈ డ్రగ్స్‌మాఫియాలవల్లనే నేరాలు, ఘోరాలు పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు. అలాగే వెనిజులా కేంద్రంగా కూడా డ్రగ్స్ మాఫియాలు రెచ్చిపోతున్నాయని, అవసరమైతే సైనిక చర్యను ఎంతమాత్రం సందేహించబోమని ఆయన అన్నారు. ఓవల్ ఆఫీసులో మాట్లాడిన ట్రంప్ వెనిజులా, మెక్సికో దేశాలతోపాటు ఇతర కరీబియన్ దేశాల్లో అమెరికా సైనికదళాలు మొహరింపు, వైమానిక విన్యాసాలకు కారణం కేవలం డ్రగ్ అక్రమ రవాణాయేనని ఆయన అన్నారు. డ్రగ్స్‌ను కట్టడిచేసేందుకు మెక్సికోపైనా సైనిక చర్యకు వెనుకాడేది లేదనానరు. అయితే వెనిజులా అధ్యక్షుడు నికొలాస్‌మదురోతో చర్చలు జరిపేందుకు తాను ఏక్షణం అయినా సిద్ధమేనని స్పష్టంచేసారు. అయితే అమెరికాతో సహా మరెవ్వరితోనూ కూడా తాను ముఖాముఖి చర్చలు జరిపేదిలేదని టివిషోలో స్పష్టం చేసారు. అమెరికాలో ఉన్న ఏ ఒక్కరితోనూ తాను చర్చలుజరిపేందుకు ఇష్టంలేదని అన్నారు. అమెరికా తమ ప్రాంతంలో మిలిటరీని మొహరిస్తోందని, ఇపుడు ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లు, అనేక యుద్ధనౌకలు, యుద్ధ విమానాలుఅనేకం వచ్చాయని ఆయన ఆరోపించారు. అయితే ట్రంప్ మాత్రం వెనిజులా అధ్యక్షుడు ఉగ్రవాద డ్రగ్ సిండికేట్‌ను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అయితే నికొలస్ కుటుంబం తీవ్రంగా వనయతిరేకించింది. సెప్టెంబరునుంచి అమెరికా దళాలు అంతర్జాతీయ జలాల్లో వైమానిక దాడులునిర్వహించింది. ఈదాడుల్లో 83 మంది చనిపోయారు. వీరంతా డ్రగ్ అక్రమరవాణా చేస్తున్నట్లు అమెరికా ఆరోపిస్తోంది. అలాగే ట్రినిడాడ్‌లో కూడా అమెరికా నావికాదళాలు మిలిటరీ కవాతులు నిర్వహించాయి. ట్రినిడాడ్‌టొబాగోలో నెలలో రెండుసార్లు కవాతులు చేయడంపై ఆదేశం మండిపడుతోంది.

# ట్రంప్ గాజా శాంతి ప్రణాళికకు భద్రతా మండలి ఆమోదం



**న్యూయార్క్, నవంబరు 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళికకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదం తెలిపింది. రెండేళ్లుగా సాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముగింపు పలికేందుకు 20 సూత్రాల ప్రణాళికను డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ బలగాల నియోగం, యుద్ధ విరామం, పునర్నిర్మాణం, పాలనకు మార్గదర్శకాలు ఇందులో ఉన్నాయి. ఈ ఒప్పందంపై ఇజ్రాయెల్-పాలస్తీనా తీవ్రవాద గ్రూపు హమాస్ గత నెల 10న సంతకాలు చేశాయి. ఐక్యరాజ్య సమితిలో సోమవారం జరిగిన ఓటింగ్‌లో అమెరికా, యుకె, ఫ్రాన్స్, సోమాలియా సహా మొత్తం 13 దేశాలు గాజా శాంతి ప్రణాళికకు మద్దతు పలికాయి. వీటో అధికారం ఉన్న రష్యా, చైనా ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. గత నెలలో యుద్ధ విరామం, బందీల విడుదల ఒప్పందంతో ప్రణాళిక మొదటి దశను అమలు చేసిన సంగతి తెలిసిందే. బోర్డ్ ఆఫ్ పీస్ అనే తాత్కాలిక సంస్థను ఏర్పాటు చేసి.. గాజా పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించాలన్నది గాజా ప్లాన్ ఉద్దేశం. కాగా, ఈ తీర్మానాన్ని హమాస్ ఖండించింది. ఇది గాజా ప్రజల స్వతంత్రతను హరించడమేనని మండిపడింది. పాలస్తీనా ప్రజల స్వాతంత్ర్యం, స్వయంపాలన హక్కులను ఈ తీర్మానం గౌరవించడం లేదని, ఇక్కడి ప్రజల రాజకీయ ఆకాంక్షలను పక్కనపెట్టి తాత్కాలిక పాలనా సంస్థ పేరుతో ఇతర దేశాల నిర్ణయాలను రుద్దే ప్రయత్నంగా కనిపిస్తున్నదని విమర్శించింది. గాజా భవిష్యత్తును గాజా ప్రజలే నిర్ణయించాలని, విదేశీ బలగాలు, పాలనా సంస్థలు తమ అభిప్రాయాలను రుద్దకూడదని పేర్కొంది. రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్‌పై హమాస్ అనూహ్య దాడితో యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడికి దిగింది. దాదాపు 1,200 మందిని హతమార్చి, 250 మందికిపైగా బందీలుగా చేసుకుంది. హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ చేపట్టిన దాడుల్లో 67,000 మందికిపైగా పాలస్తీనా పౌరులు మరణించారు. ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది ఇళ్లు నేలమట్టం కాగా లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులై టెంట్లలో తలదాచుకుని జీవిస్తున్నారు.

## ఐదు కోర్టు కాంప్లెక్స్‌లు, విద్యాసంస్థలకు బాంబు బెదరింపులు!

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఢిల్లీలో ఐదు కోర్టు కాంప్లెక్స్‌లకు బాంబు బెదింపు ఇమెయిల్స్ వచ్చాయి. దీనితో అన్ని జిల్లాకోర్టుల్లోను బందోబస్తును పెంచారు. అదనపు దళాలను నియమించారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌ప్రస్తుతం అన్ని కోర్టులను తనిఖీలుచేస్తోంది. ముందుగా సాకేత్‌కోర్టు ఆవరణలో తనిఖీలుచేపట్టింది. మధ్యాహ్నం వరకూ ఈ కోర్టులో విచారణలు నిలిపివేసారు. అంతేకాకుండా ఈ కోర్టు ఆవరణలన్నింటినీ హైరిస్క్ ప్రాంతాలుగా ప్రకటించారు. అదనపు బలగాలను తక్షణమే అక్కడకు పంపించారు. జైషే మహ్మద్ పేరిట ఐదు జిల్లా కోర్టులు, పాటియాలా కోర్టు, సాకేత్ కోర్టు, రోహిణి కోర్టు, ద్వారక కోర్టు వీటన్నింటిని బాంబులతో పేల్చివేస్తామని ఈమెయిల్ పంపించారని పోలీసులు చెప్పారు. ఉదయం 11 గంటలకు బాంబులతో పేల్చేస్తామని తమకు వార్నింగ్ వచ్చిందని ఒక న్యాయవాది చెప్పారు. అలాగే లాయర్స్ ఛాంబర్ బ్లాక్‌నుపేల్చివేస్తామని చెప్పడంతో వెంటనే ఖాళీచేయించామన్నారు. జైషే మహ్మద్‌పేరిట ఈ మెయిల్ వచ్చినట్లు నిర్ధారించారు. న్యాయాధికారులు, బార్ అసోసియేషన్‌లకు కూడా ఈ సమాచారం వచ్చింది. తక్షణమే ఆ ప్రాంతాలను ఖాళీ చేయించామని బార్ అసోసియేషన్ తెలిపింది. అలాగే సిఆర్‌పిఎఫ్ స్కూళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ద్వారకా, ప్రశాంత్ విహార్‌లలో ఉన్న స్కూళ్లను బాంబులతో పేల్చేస్తామన్నారు.

# నా తల్లిదండ్రుల పరిస్థితిపై దర్యాప్తు చేయండి

## కేంద్రాన్ని కోరిన లాలూ ప్రసాద్ పెద్ద కుమారుడు తేజప్రతాప్ యాదవ్



**పాట్నా, నవంబర్ 18:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ కుటుంబంలో చీలికలు ఏర్పడిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తన కుటుంబ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. తేజస్వి యాదవ్ సహాయకులు తమ కుటుంబాన్ని, పార్టీని ముక్కలు చేస్తున్నారని ఆరోపించారు. అటువంటి ద్రోహుల వల్ల తమ తల్లిదండ్రులు కూడా మానసిక వేధింపులకు గురవుతున్నట్లు తెలిసిందన్నారు. ఈ విషయంపై దర్యాప్తుకు ఆదేశించాలని ప్రధాని నరేంద్ర మోడీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖస్తుతి చేసేవారి కుట్రపూరిత రాజకీయాల వల్ల ఆర్జేడీని బలమైన పార్టీగా మార్చడానికి ఎన్నోఏళ్లు కష్టపడిన వారిని విస్మరిస్తున్నారు. దురాశ, అహంకారంతో విర్రవీగుతున్న తేజస్వీ సహాయకులు నా తల్లిదండ్రులు లాలూప్రసాద్, రబ్రీదేవిలను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. నా తండ్రి ఇప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వారు ఒత్తిడిని తట్టుకోలేరు. ఈ విషయంపై దర్యాప్తుకు ఆదేశించాలని ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర మంత్రి అమిత్ షా, బీహార్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను అని తేజ్‌ప్రతాప్ పేర్కొన్నారు. తాను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానని, కుటుంబంతోనూ సంబంధాలను తెంచుకుంటున్నానని లాలూప్రసాద్‌కుమార్తె రోహిణి ఆచార్య ప్రకటించిన విషయం తెలిసిందే. ఆర్జేడీ ఎంపి సంజయ్‌యాదవ్, తేజస్వి మిత్రుడు రమీజ్‌ఖాన్ కారణంగానే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. అనంతరం లాలూ మరో ముగ్గురు కుమార్తెలు కూడా పాట్నాలోని ఆయన ఇంటి నుంచి ఢిల్లీకి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో తన కుటుంబంలో జరుగుతున్న గొడవలకు తేజస్వీ సహాయకులే కారణమని తేజ్ ప్రతాప్ యాదవ్ ఆరోపిస్తున్నారు. కాగా ఈ విషయంపై లాలూప్రసాద్ స్పందిస్తూ తమ కుటుంబంలోని అంతర్గత విషయాలను తామే పరిష్కరించుకుంటామని వ్యాఖ్యానించారు.

# సంక్షిప్తంగా..

## ఎన్ఐఎ కస్టడీలో 'ఎర్రకోట' నిందితుడు

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఢిల్లీ లాల్‌ఖిలా బాంబు పేలుడులో పాల్గొన్న ఆత్మాహుతి బాంబు ఉమర్‌నబీ సన్నిహితుడు జసీర్ బిలాల్ వానికి ఢిల్లీకోర్టు పదిరోజులు ఎన్ఐఎ కస్టడీకి అనుమతించింది. 15 మంది మృతిచెందిన ఢిల్లీ పేలుడు కేసులో ఉమర్‌నబీకి అత్యంత సన్నిహితంగా బిలాల్‌వాని ఉన్నట్లు ఎన్ఐఎ గుర్తించి అదుపులోకి తీసుకుంది. ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి అంజుబజాజ్ చందనా ఎన్ఐఎ అభ్యర్థనను స్వీకరించింది. నిందితుడిని కస్టడీ విచారణచేసుకోవచ్చని ఆమోదించారు. ఈ విచారణ మొత్తం ఇన్‌కెమేరా వ్యవస్థలో జరిగింది. మీడియాను కూడా అనుమతించలేదు.



పోలీస్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను కోర్టు ఆవరణలో మొహరించారు. ఎలాంటి దాడులు జరిగినా ఎదుర్కొనేందుకు వీలుగా అదనపు దళాలు అక్కడ సిద్ధంగా ఉన్నాయి. జసీర్ ఉమర్‌నబీకి సాంకేతిక సహకారం అందించినట్లు విచారణలో తేలింది.

## బస్సుపై విరిగిపడిన కొండచరియలు, వియత్నాంలో ఆరుగురి మృతి

**హనోయ్, నవంబరు 18:** వియత్నాం ఆర్థిక రాజధాని హోచిమిన్‌లో ఆదివారం కురిసిన భారీ వర్షాలకు పర్వత మార్గంలో ప్రయాణిస్తున్న బస్సుపై కొండచరియలు విరిగిపడి ఆరుగురు మృతి చెందినట్లు స్థానిక మీడియా పేర్కొంది. మరో 19 మంది గాయపడ్డారు. హోచిమిన్ సిటీ నుంచి 32 మంది ప్రయాణికులతో బయలుదేరిన బస్సు తీరప్రాంత నగరమైన న్హాట్రంగాకు వెళ్తుండగా ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. సెంట్రల్ హైల్యాండ్స్‌లోని ఖాహ్ లె పాస్ గుండా పర్వత మార్గంలో ప్రయాణిస్తుండగా కొండచరియలు విరిగిపడి బస్సు ముందు భాగాన్ని ఢీకొట్టాయి. ఈ ఘటనలో ఆరుగురు మరణించారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు.



## సరిహద్దుల్లోకి చొచ్చుకువచ్చిన 235 పాక్ డ్రోన్లు కూల్చివేత

**చండీఘర్, నవంబరు 18:** పాకిస్తాన్ భారత్ సరిహద్దుల్లోకి చొరబడిన 235 డ్రోన్లను ఈ ఏడాది కూల్చివేసామని సరిహద్దుభద్రతా దళం ఫ్రాంటియర్ అధికారులు వెల్లడించారు. డ్రగ్స్, ఆయుధాలను రవాణాచేస్తున్నట్లుగా గుర్తించిన ఈడ్రోన్లను ఎక్కడికక్కడ కూల్చివేసామన్నారు. సరిహద్దుల్లో స్మగ్లింగ్ కార్యకలాపాలను కట్టడిచేసే నిఘాలో భాగంగానే వీటిని కూల్చివేసామని చెప్పారు. అమృత్‌సర్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఎస్ఎఫ్ ఐజి అతుల్ ఫుల్జేలే మంచుకకురిసే రోజుల్లో కొంతమేర దృశ్యవీక్షణం కష్టం అవుతున్నదని అయితే అయినప్పటికీ



స్మగ్లర్ల అటలు కట్టడిచేసినట్లు తఎ లిపారు. ఇందుకోసం ప్రత్యేక నిఘా సామగ్రిని రప్పించామని, మంచుకురిసే రోజుల్లోకూడా వీటిని వినియోగించవచ్చని ఆయన అన్నారు. అలాగేసరిహద్దుల్లోకి వస్తున్న వ్యక్తులపైనా నిఘా పెంచామన్నారు.

## మరోసారి మోడీని ప్రశంసించిన కాంగ్రెస్ నేత శశిథరూర్

**న్యూఢిల్లీ, నవంబర్ 18:** మోడీ సర్కార్ పట్ల అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మరోసారి ప్రధానిని ప్రశంసించారు. ఢిల్లీలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి తనను ఆహ్వానించారని ఆ కార్యక్రమంలో ప్రధాని మోడీ భారత్ నిర్మాణాత్మక అభివృద్ధి గురించి ప్రసంగించారని అన్నారు. ఎప్పుడూ ఎలక్షన్ మోడ్‌లో ఉంటానని అందరూ అంటారని తన ప్రసంగంలో మోడీ వెల్లడించిన అంశాన్ని థరూర్ గుర్తు చేశారు. కానీ ప్రజల సమస్యల విషయంలో ప్రధాని ఎప్పుడూ ఎమోషనల్ మోడ్‌లో ఉంటారని కితాబిచ్చారు. దేశంలో విద్యపై వలసవాదం ప్రభావం ఏ విధంగా ఉందనే విషయం గురించి మోడీ చెప్పిన మాటలను ఆయన గుర్తు చేసుకున్నారు. వలసవాద ఆలోచనా విధానం నుంచి బయట పడాలంటే భారతదేశ వారసత్వం, భాషలు, విజ్ఞాన వ్యవస్థలను తిరిగి పునరుద్ధరిం చాల్సిన అవసరముందని ఆయన చెప్పారన్నారు.

# రేపు సిఎంగా నితీశ్ ప్రమాణం

### - ప్రధాని మోడీ, అమిత్‌షా, కేంద్ర మంత్రులురాక - ఎన్‌డిఎ పాలిత సిఎంలకు ఆహ్వానం

### - ప్రతిపక్ష నేతగా ఉండలేను: తేజస్వి - ఓటమికి నాదే బాధ్యత: ప్రశాంత్ కిశోర్



**పాట్నా, నవంబరు 18:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఈ నెల 20వ తేదీ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. సిఎంగా నితీశ్ బాధ్యతలు చేపట్టడం ఇది పదోసారి. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి పాట్నాలో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, ధర్మేంద్ర ప్రధాన్‌తోపాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించారు. ఇటు మంత్రివర్గ కూర్పుపై ఎన్‌డిఎ నేతలతో సిఎం నితీశ్‌కుమార్ సమాలోచనలు జరుపుతున్నారు. ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి చొప్పున బిజెపికి 15 లేదా 16, జెడియుకు 14, ఎల్‌జెపికి 3, హెచ్ఎఎం 1, ఆర్ఎల్ఎంకు 1 మంత్రి పదవి దక్కనున్నట్లు సమాచారం. జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా మీడియాతో మాట్లాడుతూ.. "నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని బీహార్ ప్రజలు ఇటీవల ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఆశీర్వదించారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి కృషి చేస్తాం. గురువారం నితీశ్ నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రధాని మోడీ, బిజెపి సీనియర్ నాయకులు, కేంద్ర మంత్రులు హాజరవుతున్నారు" అని తెలిపారు. నితీశ్‌తోపాటు ఎంత మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయబోతున్నారని మాత్రం ఖచ్చితంగా చెప్పలేనని సంజయ్ కుమార్ ఝా తెలిపారు. ఎన్‌డిఎ కూటమిలోని అన్ని పార్టీలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు నేడు జరుగనున్న బిజెపి లెజిస్లేటివ్ పార్టీ నాయకుడి ఎన్నిక కోసం కాషాయ పార్టీ పార్లమెంటరీ బోర్డు కేంద్ర పరిశీలకులను నియమించింది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అర్జున్ సఇంగ్, ఉత్తర్‌ప్రదేశ్ డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్యలను నియమించింది. అటు కాంగ్రెస్ పార్టీ 43 మంది నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇటీవల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని, అలాగే పార్టీ నిబంధనలు అతిక్రమించారని తాఖీదులిచ్చింది. ఆర్‌జెడి శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన తేజస్వి యాదవ్, ప్రతిపక్ష నేతగా కొనసాగలేనని పార్టీ అధిష్టానానికి తెలియ జేశారు. విపక్ష నేతగా మరో సీనియర్ నాయకుడిని ఎన్నుకోవాలి, ఏకాభిప్రాయంతో నియమించాలని లాలూప్రసాద్‌కు స్పష్టంగా చేసారు.

### ఒడిశా ప్రముఖ గాయకుడు హుమేన్‌సాగర్

# కన్నుమూత



**భువనేశ్వర్, నవంబరు 18:** ఒడియాలో ప్రముఖ గాయకుడు హుమేన్‌సాగర్ 35వ ఏట అస్వస్థతతో కన్ను మూసారు. స్థానిక ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న సాగర్ బహుళ అవయవాలు విఫలం చెందడంతో అత్యవసర వార్డులోనే చికిత్స పొందుతూ చనిపోయినట్లు ఎయిమ్స్ వైద్యులు శ్రీకాంత్ బెహెరా వెల్లడించారు. ఈనెల 14వ తేదీ ఎయిమ్స్‌లో చేరారని బైలేటరల్ న్యుమోనియా, అక్యూట్ క్రానిక్ లివర్ ఫైయిల్యూర్, డైలేటెడ్ కార్డియోమైయోపథి, తీవ్రస్థాయి ఎల్వీ సిస్టోలిక్‌డిస్‌ఫంక్షన్, మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్ మోడ్స్, రిఫ్రాక్టరీషాక్, తీవ్రస్థాయిలో శ్వాసకోస ఇబ్బందులు, అనూరిక్ అక్యూట్ కిడ్నీ గాయాలు, ఎన్‌సెఫలోపతి, హెపటోపథీ, థ్రంబోసైటోపేనియా, కోగ్యులోపతి వంటి రుగ్మతలు ఆయన్ను చుట్టుముట్టాయి. చికిత్సకు కూడా స్పందిం చడం లేదని, వ్యాధులు తీవ్రస్థాయికి చేరుకున్నాయని ఆయన వివరించారు. ఆయన్ను అత్యవసర ఐసియులోనే ఉంచి నిపుణులైన వైద్యబృందం ఆయన్ను 24 గంటలపాటు పర్యవేక్షించిందని సోమవారం రాత్రి కన్నుమూసినట్లు తెలిపారు.

19-11Pg6exHMNWJQE 10_19-11Pg6exHMNWJQE.qxd 18/Nov/25 11:49 PM Page 1





ఆలయం రెండో ప్రాకారం డిజైన్

## అమరావతిలో వెంకటేశ్వరస్వామి ఆలయానికి రెండో ప్రాకారం

### - 27న సిఎం శంకుస్థాపన

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని ప్రాంతం వెంకటపాలెంలో టిటిడి నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయానికి రెండో ప్రాకారం నిర్మించాలని టిటిడి నిర్ణయించింది. ఈ నెల 27న సిఎం చంద్రబాబు చేతుల మీదుా ఈ పనులకు శంఖుస్థానన చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 11.30 గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. తిరుమల మాదిరిగా ఇక్కడ కూడా రెండో ప్రాకారం రూపుదిద్దుకోనుంది. పడమర,ఉత్తరం, దక్షిణం,దిక్కుల్లో 5 అంతస్థులో గాలి గోపురాలు...తూర్పు వైపున 7 అంతస్థులతో మహా రాజగోపురం నిర్మించనున్నారు. అంతర్భాగంలో మహా రాజగోపురానికి అభిముఖ్యంగా ఆంజనేయ స్వామి ఆలయం,ఉత్సవ మండపం, కోనేరు మొదలైనవి రానున్నాయి. వెంకటపాలెం వెంకటేశ్వరాల యానికి అతి తక్కువ కాలంలోనే విశేష ప్రాచుర్యం లభించింది.ఈ ఆలయానికి శనివారంతో పాటు ఇతర దినాల్లోను వేర్వేరు ప్రాంతాలను భారీగా భక్త జనం తరలివస్తుంటారు.ఆలయంలో స్వామివారి మూలవిరాట్ సందర్శనానికి భక్తులకు టీటీడీ నేరుగా అవకాశం కల్పించింది.

## రెండోఘాట్‌లో ద్విచక్రవాహనదారుడిపై పడిన బండరాయి

తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తోడు మంగళవారం వేకువజాము నుండి బలమైన వర్షం కురవడంతో తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో బండరాయిజారి ద్విచక్రవాహన దారుడిపై పడింది. ప్రమాదవశాత్తు అతను హెల్మెట్ ధరించి ఉండటంతో ప్రాణాలు దక్కాయి. తిరుమలలోని లగేజీ కౌంటర్‌లో బాయ్‌గా పనిచేస్తున్న లోకేశ్(40)గా గుర్తించారు. తిరుపతి నుండి తిరుమలకు విదులకు వెళుతున్న సమయంలో రెండోఘాట్‌లో ఉన్నఫళంగా బండరాయిజారి తలపై పడింది. ఈ సంఘటనతో అతను రోడ్డుపై కుప్పకూలాడు. తీవ్రరక్తస్రావం కావడంతో అపస్మారకస్థితిలో చేరాడు. తోటి భక్తులు విజిలెన్స్‌కు సమాచారం అందించడంతో 108 అంబులెన్స్‌లో తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించి ప్రథమచికిత్స చేశారు.అనంతరం స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. కాగా అతని ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. వర్షం కురుస్తుండటంతో ఘాట్‌లో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అలిపిరి టోల్‌గేట్‌లో విజిలెన్స్ సిబ్బంది జాగ్రత్తలు చేసి పంపుతున్నారు. వర్షం కురుస్తుండటంతో బండరాళ్ళు జారిపడు తున్నాయి.

## రైలు ఢీకొని ఇంజనీరింగ్ విద్యార్థిని మృతి

**కావలి (నెల్లూరు), నవంబర్ 18, ప్రభాతవార్త :** రైలు ఢీకొని పూండ్ల అవిలాష్ రూన్ (19) ఇంజినీరింగ్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన కావలి పట్టణంలో జరిగింది.కొండాపురం, మండలం సాయి పేట గ్రామానికి చెందిన పూండ్ల సురేష్, అనిత దంపతుల కుమార్తె పూండ్ల అవిలాష్ రూన్ రైలు ఢీకొని మంగళవారం అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.జిఆర్పి పోలీసుల, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు అవిలాష్ రూన్ అనే విద్యార్థిని పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం కళాశాల హాస్టల్‌లో ఉంటూ చదువుతుందని తెలియజేశారు. ఇటీవల అనారోగ్య కారణంగా స్వగ్రామం నుంచి కళాశాలకు వచ్చి వెళుతుండదని తెలియజేశారు.మంగళవారం యధావిధిగా వారి గ్రామం నుంచి కళాశాలకు రావడం జరిగిందని తెలియజేశారు. నేడు పరీక్షలు ఉన్నందున రికార్డ్స్ కొరకు రైల్వే ట్రాక్ దాటుకొని వెళుతున్న క్రమంలో కాన్పూర్ నుండి బెంగళూరుకు వెళుతున్న సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందడం దిగిందని తెలియజేశారు.మృతదేహం వద్ద లభించిన ఆధారాలను బట్టి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగింది.

## ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను ఆహ్వానించిన నితీశ్‌కుమార్

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ను ఆహ్వానించారు. ఈ నెల 20వ తేదీన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బిహార్ వెళ్లనున్నారు. పాట్నాలో జరిగే నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఇరువురు నేతలు హాజరుకానున్నారు. బిహార్ ఎన్నికల్లో వి.దీ.తి. తరపున మంత్రి లోకేష్ ఎన్నికల ప్రచారం చేశారు. బిహార్ పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కార్మికులపై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలుఅభ్యంతరకరం: వైఎస్ షర్మిల



**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు కార్మికులపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం మని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యాఖ్యలను పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని " ఎక్స్'న వేదికగా చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, ఉక్కు పరిశ్రమ కార్మికులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించాలని, ప్రైవేటీకరణ లేదని ప్రధానితో బహిరంగ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఎంత ఉత్పత్తికి అంతే వేతనం అంటూ అధికారులు సర్క్యులర్ జారీ చేయడాన్ని షర్మిల తప్పుబట్టారు. 30 వేల మంది కార్మికులను 18 వేలకు కుదించారని, ఉక్కు ఉత్పత్తికి కావాల్సిన ముడి సరుకు తగ్గించారని, 45 రోజుల పాటు సరిపాడా నిల్వ ఉండాల్సిన ముడి సరుకును కేవలం 5 రోజులకు మించి నిల్వలు పెట్టడం లేదన్నారు. ఐరన్ ఓర్ అందక నెలకు వారం రోజులు ఉత్పత్తి ఆపుతున్నారని తెలిపారు. తప్పులన్నీ యాజమాన్యం దగ్గర పెట్టుకుని కార్మికులపై నిందలు మోపడం సరికాదన్నారు. విశాఖ కార్మికులకు సీఎం చంద్రబాబు తీరని అన్యాయం చేయాలనుకుంటున్నారన్నారు. ఆయన మాటలకు విశాఖ స్టీల్స్ జరుగుతున్న దానికి భిన్నమైన పరిస్థితులున్నాయన్నారు.,సీఎం విశాఖ స్టీల్స్ ప్రైవేటీకరణ జరగదంటారు.కేంద్రం మరో విధంగా వ్యవహరిస్తుందన్నారు.ఈ విషయంలో కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం దూది రైతుకు దుఃఖం తెచ్చి పెట్టింది. ఏపీ ప్రభుత్వం మక్క రైతుల రెక్కలు విరుస్తుందని షర్మిల ఎక్స్ వేదికలోనే మరో పోస్టింగ్‌లో ఆరోపించారు. మద్దతు ధర లేక రాష్ట్రంలో పత్తి రైతు చిత్తు అవుతుంటే, మొక్కజొన్న రైతు విలవిలలాడుతున్నాడు అన్నారు. మోంతా తుఫాను ధాటికి దిగుబడి తగ్గి రైతు దిగాలు పడుతుంటే.. చేతికొచ్చిన అరకొర పంటకైనా గిట్టుబాటు ధర పెట్టకుండా కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోంది అన్నారు. పొలం మీదే పంటలకు రైతులు నిప్పు పెడుతుంటే రైతు సుభిక్షం లాంటి మాటలు చంద్రబాబు గారు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. క్వింటా పత్తికి కనీస మద్దతు ధర రూ.8110 ఉంటే మార్కెట్ లో గరిష్టంగా రూ.7వేలు పెట్టడం లేదు అన్నారు. వర్షాలకు రంగు మారిందని, తేమ ఉందని, పురుగు సోకిందని కొర్రీలు పెట్టడం దుర్మార్గం అన్నారు. ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టీ పత్తి పండిస్తే 6 క్వింటాలు కూడా దిగుబడి రాలేదని అన్నారు మార్కెట్ ధరతో పోల్చితే ఇంకా రూ 10 వేలు నష్టమేనన్న రైతుల బాధలు వర్ణనాతీతం అన్నారు. మొక్కజొన్నలకు కనీస మద్దతు ధర రూ. 2400 ఉండగా మార్కెట్ లో ధర రూ. 1400 కూడా ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. తుఫాను ప్రభావంతో ఎకరాకు దిగుబడి 10 క్వింటాలకు తగ్గితే, రూ.35వేలు పెట్టిన పెట్టుబడికి వచ్చే రాబడి రూ.20వేల కన్నా ఎక్కువ లేకపోవడం ఆందోళనకరం అన్నారు. పత్తి, మొక్కజొన్నే కాదు.. చంద్రబాబు గారి ఏడాదిన్నర పాలనలో ఏ పంటకు మద్దతు ధర లేదు అన్నారు. మిరపకు రూ.12 వేలు మద్దతు ధర ఉంటే రైతుకి దక్కింది రూ.6వేలే అన్నారు. వేరుశెనగకు రూ.8వేలు ఉంటే రైతుకి ఇచ్చింది రూ.4వేలు. కంది పంటకు మద్దతు ధర మీద రూ.2వేలు నష్టం అన్నారు. పెసరకు రూ. 3500 నష్టం. మినుములకు క్వింటాకు రూ. 14 వందల నష్టం. పొగాకు పంట క్వింటాకు రూ.13వేల నష్టానికి, ఉల్లి గడ్డ కిలో 4 రూపాయలకు అమ్ముకున్న దుస్థితి పట్టింది .

# రాజధాని వరద ముంపు నివారణకు రెండో పంపింగ్ స్టేషన్‌కు టెండర్లు

### - 595 కోట్ల వ్యయంతో నిర్మాణం,8,400 క్యూసెక్కుల సామర్థ్యం - కొండవీటి వాగు వరద నీటిని ఎత్తిపోసేందుకు పథకం - గుంటూరు ఛానల్‌పై రెండు వరసల బ్రిడ్జి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని వరద నివారణ ప్రణాళికలో భాగంగా రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ)సోమవారం టెండర్ ప్రకటన విడుదల చేసింది. మొత్తం రూ.595 కోట్ల వ్యయంతో(పన్నులతో కలిపి) 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో ఈ పంపింగ్ స్టేషన్‌ను నిర్మిస్తారు. ఉండవల్లి వద్ద 2014-19 మధ్య నిర్మించిన మొదటి పంపింగ్ స్టేషన్‌కు పక్కనే దీన్ని నిర్మిస్తారు. పంపింగ్ స్టేషన్‌ను గుత్తేదారు సంస్థే 15 ఏళ్ళ పాటు నిర్వహించేలా టెండర్ నిబంధన రూపొందించారు.ఇప్పుడు కట్టబోయే పంపింగ్ స్టేషన్‌లో ఒక్కొక్కటి 6వేల హార్స్ పరవ్ సామర్థ్యం గల 13 మోటార్లు ఉంటాయి.కొండవీటి వాగు రాజధాని అమరావతి మీదుగా వెళ్ళి ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. అమరావతికి ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో పాటు,పాలవాగు వంటి ఇతర చిన్న వాగులు,వంకలు కూడా కొండవీటి వాగులో కలుస్తాయి. కృష్ణా నదికి వరద లేనప్పుడు...కొండవీటి వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తే ఆ నీను కృష్ణానదిలో కలవకుండా వెనక్కి తన్నుతుంది. అలాంటి పరిస్థితి తలెత్తినప్పుడు రాజధాని ప్రాంతం ముంపునకు గురి కాకుండా ఉండేందుకు వరద నివారణ ప్రణాళికను సీఆర్‌డీఏ తయారు చేసింది. కొండవీటి వాగుకు తీవ్ర స్థాయిలో వరద పోటెత్తితే గరిష్టంగా 23 వేల క్యూసెక్కుల జలాలు వస్తాయని అంచనా.వాటిని కృష్ణానది లోకి ఎత్తిపోసేందుకు మూడు పంపింగ్ స్టేషన్లు అవసరమవుతాయని ప్లాన్ చేశారు. ఈ మేరకు మొదటిది ఉండవల్లి వద్ద 5,000క్యూసెక్కుల సామర్థ్యంలో 2019కి ముందే నిర్మించారు. ఇప్పుడు 8,400 క్యూసెక్కుల సామర్థంతో రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. మూడో పంపింగ్ స్టేషన్‌ను వైకుంఠపురం వద్ద 8,400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసే సామర్థంతో నిరి ్మస్తారు.ప్రకాశం బ్యారేజి సమీపంలో కొండవీటి వాగు,గుంటూరు ఛానల్‌పై ప్రస్తుతం ఉన్న బ్రిడ్జికి సమాంతరంగా...రెండు వరసల బ్రిడ్జి,షిప్‌లాక్ నిర్మాణానికి రూ.55.85 కోట్ల అంచనా వ్యయంతో ఏడీసీ టెండర్లు పిలిచింది. కృష్ణా కరకట్ట మీదుగా రాజధాని లోకి రాకపోకలు ప్రస్తుతం ఈ బ్రిడ్జి మీదుగానే సాగుతున్నాయి. కరకట్ట రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలన్నది ప్రతిపాదన.దానికి తగ్గటుట్టగా నాలుగు వరుసల బ్రిడ్జిపలు కూడా అవసరం. ఇందులో భాగంగా తొలుత రెండు వరుసల బ్రిడ్జి నిర్మిస్తారు. అది అందుబాటులోకి వచ్చాక... ప్రస్తుతం ఉన్న సన్నటి బ్రిడ్జిని తొలగించి..అక్కడ రెండు వరుసలతో బ్రిడ్జి నిర్మిస్తారు. రాజధానిలో అభివృద్ధి చేస్తున్న కాలువల్లో జల విహారానికి కూడా సీఆర్‌డీఏ ఏర్పాటు చేస్తోంది.రాజధాని లోని కాలువల్లోంచి బోట్లు కృష్ణానదిలోకి వెళ్ళేందుకు వీలు గా..ఇప్పుడు నిర్మించనున్న బ్రిడ్జికి షిప్‌లాక్ ఏర్పాటు చేయనున్నారు.

## మాజీ సిఎం జగన్ అక్రమాలస్తుల కేసు బ్యాంకు గ్యారంటీతో స్థిరాస్తి పత్రాల విడుదల

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:**వైసిపి అధినేత జగన్ అక్రమాలస్తుల కేసు దర్యాప్తులో భాగంగా సిబిఐ స్థంభింపచేసిన జగతి పబ్లికేషన్స్,ఇందిరా టెలివిజన్ కరెంట్ ఖాతాల నిర్వహణ నిమిత్తం హామీగా సమర్పించిన రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన స్థిరాస్థి పత్రాలను రూ.4.95 కోట్లకు బ్యాంకు గ్యారంటీ తీసుకుని విడుదల చేయాలంటూ సిబీఐ కోర్టును తెలంగాణ హైకోర్టు నిన్న ఆదేశించింది. బెంగుళూరు సమీపంలో నల్లూరు లోని రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన రూ.6.30 కోట్ల విలువైన 9 ఎకరాల స్థిరాస్థి పత్రాలకు బదులుగా నింది తులుగా ఉన్న కంపెనీల నుంచి బ్యాంకు గ్యారంటీ తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. 2012 లో ఇదే కోర్టు ఆదేశాలతో హామీగా సమర్పించిన రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన మూడు స్థిరాస్థులను విడుదల చేయాలంటూ జగతి పబ్లికేషన్స్,జనని ఇన్‌ఫ్రా,ఇందిరా టెలివిజన్‌లు పిటీషన్లు వేశాయి. వీటిపై జస్టిస్ జె.శ్రీనివాస రావు విచారించారు. పిటీషనర్ల తరపు న్యాయవాది జి.అశోక్‌రెడ్డి వాదిస్తూ తమ ఖాతాలకు రేషన్ ఇన్‌ఫ్రా ఇచ్చిన హామీ ఉపసంహరించుకుంటున్నందున ప్రత్యామ్నా యంగా బ్యాంకు గ్యారంటీ లేదంటే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను గ్యారంటీగా ఇస్తామన్నారు. సిబీఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదిస్తూ సండూర్ కంపెనీ నుంచి క్లాసిక్ రియాల్టీ,దాన్నుంచి రేవన్ ఇన్‌ఫ్రాకు నిధులు వచ్చాయన్నారు. అందువల్ల ఇది జగన్ అక్రమాస్థుల కేసులో నేరపూరిత సొమ్మేనని,కేసు విచారణ పూర్తయ్యేదాకా ఆస్థుల పత్రాలను విడుదల చేయరాదని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి రేషన ఇన్‌ఫ్రా ఆస్థులకు ప్రత్యామ్నాయంగా పిటీషనర్ కంపెనీలు బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తున్నందున దర్యాప్తు సంస్థకు ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. పిటీషనర్ల నుంచి బ్యాంకు గ్యారంటీ తీసుకొని రేవన్ ఇన్‌ఫ్రా స్థిరాస్థి పత్రాలు విడుదల చేయాలని ఆదేశించారు.

## సామాజిక పరిస్థితుల రీత్యా క్రైస్తవ సంఘాలన్ని ఐక్యంగా ఉండాలి : రాష్ట్ర యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేతలు




ఎపి యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ లోగో ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** సమకాలీన సామాజిక పరిస్థితుల రీత్యా క్రైస్తవ సంఘాలన్ని ఐక్యంగా ఉండాలని ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేతలు పిలుపునిచ్చారు. పాస్టర్లు, దైవజనులంతా సంఘటితంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో తీవ్ర సమస్యగా మారిన క్రైస్తవ స్మశానవాటికలరు స్థలాల కేటాయింపు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థ నుండి చర్చిల నిర్మాణం, క్రిస్టియన్ సామాజిక భవనాలు నిర్మాణం, జెరుసులేం యాత్ర తదితరాల నిమిత్తం రూ.500కోట్లు ఏడాదికి కేటాయించవలసి ఉందని వారన్నారు.

ఈ దిశలో ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ పనిచేస్తుందని స్పష్టం చేసారు.

అర్హత కలిగిన పాస్టర్లుకు ప్రభుత్వం నుంచి జిల్లా కలెక్టర్లు ద్వారా మ్యారేజీ రిజిస్ట్రేషన్ లైసెన్స్ ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కాల్‌సెంటర్ 9398185701 ద్వారా పాస్టర్లుకు వైద్యసేవ లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్‌లోగోను నేతలంతా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ జయప్రకాశ్ గంజికుంట అధ్యక్షత వహించారు.

దహించి అగ్ని మినిస్ట్రీస్(రాజమండ్రి) వ్యవస్థాపకులు డాక్టర్ థామస్,విశిష్ట అతిధులుగా ఎపియుపిఎఫ్ రాష్ట్ర చీఫ్ అడ్వైజర్(క్రిస్టియన్ ఎఫైర్స్) రెవ.పాదర్ ఇన్నయ్య బెల్లంకొండ.స్టేట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ వడ్లమూడి,ఈ కార్యక్రమంలో ఎపియుపిఎఫ్ ఉపాధ్యక్షుడు బిసప్ పి.సుందరరావు,బిషప్ నతానియేల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రకాశ్, కార్యదర్శి రెవరెండ్ పి.యోహుషవా, కోశాధికారి కె.మోజేస్.ముఖ్య సలహాదారు డాక్టర్ పి,మాణిక్యాలరావు,.రెవరెండ్ డి దేవసహాయం, బ్రదర్ గాంధీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హిడ్మా ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ

**విజయవాడ, నవంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మా, అతని భార్య, మావోయిస్టులను ఎన్కౌంటర్ చేయడంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఈరోజు మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మాను, అతని భార్యతో సహా ఆరుగురిని పోలీసులు ఎన్కౌంటర్ చేసి చంపటం దుర్మార్గం. ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టు నేతలు ప్రకటించినప్పటికీ కేంద్రం దమనకాండ కొనసాగించటం గర్హనీయం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఎన్కౌంటర్ల పేరుతో నిర్ధాక్షిణ్యంగా చంపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆంధ్ర, తెలంగాణ బోర్డర్లో ఈరోజు జరిగిన ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి.

## అమరావతి సర్కిల్ క్యాజువల్ లేబర్ సిబ్బందిని కొనసాగించాలి

### కేంద్ర పురావస్తు శాఖ

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి కడపలోని గండికోట, సిద్ధవటం, ఒంటిమిట్ట, పుష్పగిరి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్, దానవలపాడు, పెద్దముడియం తదితర ప్రాంతాల్లో 11 మంది పనిచేస్తున్నా సర్కిల్ క్యాజువల్ సిబ్బందికి న్యాయస్థానం ఆదేశాల మేరకు 1/30 స్టేటస్ ఇవ్వాలని కేంద్ర పురావస్తు శాఖకు ఆదేశాలు ఇచ్చింది.రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలైన లేపాక్షి,గండికోట నాగార్జునకొండ, అమరావతి, గండికోట, శాలిగుండం, తదితర ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ యదుబీర్ సింగ్ రావత్ కు, కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షె కావత్ కు ఢిల్లీలో మంగళవారం వినతి పత్రాన్ని అందించిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు.రాష్ట్రంలోని ప్రముఖ స్మారకాలు కట్టడాలు అయిన అమరావతి, నాగార్జున కొండ,బ ట్టిప్రోలు, గుంటుపల్లి,గండికోట, లేపాక్షి, గుత్తి కోట, చంద్రగిరి పోర్ట్స్, శాలిగుండం,శంకరం లాంటి ప్రముఖ చారిత్రక పర్యాటక ప్రాంతాల్లో సేవలు కొనసాగిస్తున్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి బర్డ్‌ట్రస్ట్‌కు భారీ విరాళం



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు ఓ దాత భారీ విరాళం అందించాడు. మంగళవారం రాత్రి హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోషిణినాడార్ బర్డ్ ట్రస్ట్‌కు 2కోట్ల రూపాయలు డిడిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఆలయంలోపల అందజేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో వచ్చే వేసవిలో సద్గమయ



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల్లో నైతిక విలువలు, మానవీయధర్మాలు వ్యక్తిత్వవికాసం నిర్మాణానికి శిక్షణనిర్వహించేందుకు వచ్చే వేసవిలో సద్గమయ కార్యక్రమం నిర్వహించాలని టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యనిర్వాహక కమిటీ నిర్ణయించింది. తెలుగురాష్ట్రాల్లో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ శిక్షణ నిర్వహించేందుకు నిర్ణయించారు. తిరుమలలో అఖండహరినామసంకీర్తనకు 7,856 భజన బృందాలు రిజిష్టర్ అయ్యాయని, వాటి నైపుణ్యాన్ని పరిశీలించి జిల్లా స్థాయిలో భజనప్రదర్శనలను ఏర్పాటుచేసి వాటినిక్రమ బద్ధీకరించేందుకు నిర్ణయించారు. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యనిర్వాహక కమిటీసమావేశం మంగళవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌తో కలసి బోర్డు సభ్యులు జానకిదేవి, మహేందర్‌రెడ్డి, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్ పాల్గొన్నారు.

## వడ్డీకాసుల వెంకన్నకు వజ్రాలు పొదిగిన యజ్ఞోపవీతం



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి ప్రియభక్తుడు వజ్రాలుపొదిగిన బంగారు యజ్ఞోపవీతం బహుకరించారు. నీలోఫర్‌కేఫ్ యజమాని బాబురావు కుటుంబం గతంలో తిరుమలకు వచ్చి ఇష్టదైవాన్ని దర్శించుకున్న సమయంలో సాక్షాత్తు స్వామివారే తనకు యజ్ఞోపవీతం కావాలని కోరినట్లు మనసులో తోచింది. దీంతో దాదాపు కిలో బంగారం ,కోటి రూపాయలు వజ్రాలతో తయారుచేయించిన ఈ అమూల్యమైన విరాళం యజ్ఞోపవీతాన్ని బాబురావు కుటుంబం టిటిడికి అందజేసింది. గతంలో దర్శనానికి వచ్చినపుడు స్వామివారు అడగటం తన భక్తితో ఆ దేవునికి ఇప్పుడు సమర్పించుకోవడం జరిగిందని దాత తెలిపారు. ఆలయ అధికారులు ఈ విరాళాన్ని అందుకున్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి : ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణ మంత్రి పొన్నంప్రభాకర్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, సినీనిర్మాత నాగవంశీ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. జోరువాన కురుస్తున్నా భక్తులు స్వామివారిని దర్శించుకోవడం విశేషం.

## మరింత లోతుగా అప్పన్నకు సిట్ ప్రశ్నలు



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యితో సరిపెట్టుకున్నారని బలమైన ఆరోపణలపై సిబిఐ సిట్ అధికారులు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఏ చిన్నఅప్పన్నను కస్టడీలో విచారణ చేశారు. రెండవరోజు మంగళవారం అలిపిరి సిట్ కార్యాలయం మరికొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టినట్లు తెలిసింది. టిటిడి వ్యవహారాల్లో ఎవరు కలగజేసుకోమన్నారు, నెయ్యి సరఫరా చేసిన డెయిరీలతో పిఏగా నీకు ఎలాంటి అర్హత ఉంది, భారీగా నగదు ఎలా వచ్చింది అనే కోణంలో వివరాలు రాబట్టారని, కొన్నిటికి సమాధానాలు దాటవేశాడనేది తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు ప్రధాన నిందితులు తమిళనాడు ఏఆర్ డెయిరీ ఎండి రాజశేఖరన్, నెయ్యిసరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌లోని పరాగ్‌డెయిరీ,ప్రీమియర్ అగ్రిఫుడ్స్,అల్ఫామిల్క్‌ఫుడ్స్, ఉత్తరాఖండ్ రూర్కీ బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను సిట్ నాలుగునెలల క్రిందటే అరెస్టుచేసిన విషయం విదితమే. వారినుండి రాబట్టిన కీలక సమాచారంతో అప్పన్న వైవి సుబ్బారెడ్డి చెబితే కల్తీనెయ్యి వ్యవహారంలో తలదూర్చాడనేది సిట్ వద్ద ఆధారాలు. కొందరు టిటిడి మార్కెటింగ్ ,కొనుగోళ్ళ ఉద్యోగులను సిట్ అధికారులు లోతుగా విచారణ సాగించినట్లు తెలిసింది. 2020-24 మధ్య కాలంలో వైవి వ్యవహారాలను చక్కబెట్టడం, లావాదేవీలు,ఆర్థికపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిచాడనేది సిట్ వద్ద ఉన్న సమాచారం. దానిమేరకు ఇప్పుడు పలుకోణాల్లో విచారణలో కొన్ని వాటికి సమాధానం చెప్పడంలేదనేది తెలిసింది. అప్పన్న ఖాతాలో పెద్దమొత్తంలో ఆర్థికలావాదేవీలపై ప్రధానంగా దృష్టి సారించింది. కల్తీనెయ్యి కొనుగోలుచేసిన వ్యవహారంలో ప్రస్తుతం మాజీలుగా ఉన్న టిటిడిలో పనిచేసిన కీలక నేతలు, అధికారులను నేటి నుండి విచారణ చేయనుంది. త్వరలోనే సిట్ అధికారులు గత బోర్డులో కొనుగోళ్ళకమిటీ సభ్యులను విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.సిబిఐ డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు అసలు సూత్రధారులను పట్టుకునే దిశగా సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ కేసు క్లైమాక్స్‌కు తీసుకురానున్నారు.

## కేసులోని వారందరికీ భద్రత కల్పించాలి


### పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సంచలనం కలిగించిన తిరుమల పరకామణి భవనంలో చోరీ కేసు విచారణ తుదిదశకు చేరుకోవడంతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరై రెండోసారి విచారణకు వస్తున్న పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయాన్ని న్యాయస్థానం పరిగణనలోనికి తీసుకుంది. ఈ కేసులో నిందితులు, సాక్షుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కేసులో కీలకనిందితుడు రవికుమార్‌తో బాటు సాక్షులు అందరికీ పూర్తిస్థాయి భద్రత కల్పించాలని రాష్ట్ర సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్‌ను మంగళవారం ఆదేశించింది. కేసు విచారణ ముగిసేంత వరకు వారికి ఎలాంటి హానికలగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. విచారణ సమయంలో కూడా అనవసర ఇబ్బందులు తలెత్తకుండా ,సాక్షుల భద్రతకు ప్రాధన్యాతనివ్వాలని సూచించింది. పరకామణి చోరీ కేసు విచారణ వేగంగా సాగుతున్న సమయంలో ఇటీవల పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ అసహజంగా మరణించడం తీవ్ర కలకలం రేపింది. మొదట అనుమానాస్పదమృతిగా కేసు చూసినా ఆ తరువాత హత్యగా నమోదైంది. ఈ పరిణామాల నేపథ్యంలో సాక్షుల భద్రతకు ప్రాధాన్యత నివ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిం.ది తదుపరి డిసెంబర్ 2వతేదీకి విచారణ వాయిదా వేసింది. ఇప్పటికే సిఐడి అధికారులు ఈ కేసులో దర్యాప్తును కూడా హైకోర్టుకు తెలిపినట్లు తెలిసింది.

19-11P g7exHMNWJQE 11_19-11P g7exHMNWJQE.qxd 18/Nov/25 10:28 PM Page 1



# కోనలో వైభవంగా నృసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ



రాపూరు(నెల్లూరు), నవంబరు 18, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి మంగళవారం స్వర్ణ గరుడోత్సవ సేవ నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికిశాంతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై వుంచి స్వామివారికి క్షేత్రోత్సవం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మధ్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్సవంలోపెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల్సిన భోజన, వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకట సుబ్బయ్య, తదితరులున్నారు. స్వామి వారి పూజా కార్య క్రమాలను శాస్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.





# జలసంరక్షణలో ఎపికి జాతీయ అవార్డులు

**కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డులందుకున్న నెల్లూరు, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు**

## నీటి సంరక్షణలో నెల్లూరు టాప్

నెల్లూరు, నవంబరు 18 ప్రభాతవార్త: దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్‌లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్లు 856, ఇంకుడు గుంటలు 3,495, ఊట చెరువులు 112, చెక్ డ్యామ్‌లు 166, డగౌట్ పాండ్లు, వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54, రింగ్ ట్రెంచులు 12, సరిహద్దు కందకాలు 34, నీటి నిల్వ కందకాలు 14, చెరువుల పూడికతీత పనులు 247, మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్యత్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

## వాటర్ షెడ్ పనుల్లో ప్రకాశం భేష్

ఒంగోలు, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: వాన నీటిని ఒడిసిపట్టడములో జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. అడుగంటిన భూగర్భ నీటి మట్టాన్ని తిరిగి ఆశవాహస్థితికి తీసుకురావడంలో సఫలీకృతమైంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే మెచ్చి... ప్రశంసా పత్రం ఇచ్చి... శభాష్ అంటూ వెన్నుతట్టి అభినందించింది. ఔను... వాటర్ షెడ్ పనులలో భాగంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులకు కేంద్ర జలశక్తి శాఖ మురిసిపోయింది. జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా ద్వితీయ జాతీయ ఉత్తమ నీటి పురస్కారం అవార్డును ప్రకటించింది. మంగళవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఈ అవార్డు అందుకున్నారు. ఆరవ జాతీయ ఉత్తమ జల పంచాయతీ అవార్డుకు కనిగిరి నియోజకవర్గం, పెదచెర్లోపల్లి మండలం, మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది. 2022- 23 సంవత్సరంలో జిల్లాలో డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకంలో భాగంగా నీటి సంరక్షణ పనులను చేపట్టారు. ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. ఇందులో భాగంగా రిడ్జ్ టు వ్యాలీ విధానంలో వివిధ రకాలైన సహజ వనరుల యాజమాన్యపు పనులు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో మరియు భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఉత్తమ పద్ధతులను పాటించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నెలలో కేంద్ర బృందం వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించింది. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నీటి సంరక్షణ పనులలో సాధించిన పురోగతిని అభినందిస్తూ జిల్లాకు జాతీయస్థాయిలో రెండో ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది. జిల్లా కలెక్టరుకు ఒక ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.5 లక్షల నగదును అందించింది. ఈ పథకం అమలులో జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా పనులను పర్యవేక్షించిన డ్వామా పిడి జోసెఫ్ కుమారును కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు అభినందించారు.

# నేడు కడప జిల్లాకు సిఎం చంద్రబాబు

- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




పెండ్లిమర్రి, నవంబరు 18, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19న కడప జిల్లా పర్యటన సందర్భంగా మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, అధికారులతో కలిసి పెండ్లిమర్రి మండలంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకంలో 194047 మంది రైతులకు రూ.131.37 కోట్ల లబ్ధి మొత్తాన్ని రైతులకు పంపిణీ చేసి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంపిక చేసిన పలు ప్రాంతాలను మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరు పరిశీలించారు. చిన్నదాసరిపల్లె పంట పొలాలు, భైరవ గుట్ట వద్ద ఏర్పాటు చేసే రచ్చబండ కార్యక్రమం, వెల్లటూరులోని గ్రోమోర్ ఫర్టిలైజర్, సీడ్స్ ఫెస్టిసైడ్ సెంటర్‌ను, వెల్లటూరులోని పీఎం జడ్పీ హైస్కూలు ప్రాంగణంలో హెలీప్యాడ్ ఏర్పాట్లను మరియు పనులను పరిశీలించి అధికారులకు సూచనలను మంత్రి చేశారు. భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీసు యంత్రాంగం, సిఎంఓ భద్రతా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కృపాదాస్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్‌కుమార్, డ్వామా, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్‌కుమార్ నాయకులు పుత్తా నరసింహారెడ్డి, రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిఎంఎ కేసులో కీలక పరిణామం

## వైఎస్సార్సీ నేత కొండారెడ్డి ప్రమేయం?

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఎండీఎంఏ కేసులో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న లోహిత్ యాదవ్‌ను మాచవరం పోలీసులు విచారించినట్లు కీలక సమాచారం. వైఎస్సార్సీపీ నేత కొండారెడ్డి, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్, మత్తు పదార్థాలను తీసుకునే వాళ్లమని లోహిత్ వెల్లడించాడు అని పోలీసుల వర్గాల సమాచారం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. దొరికితే ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం అని, బెంగళూరు నుంచి మధుసూదన్ అలియాస్ మ్యాడీ నుంచి డ్రగ్స్‌ను తెప్పించుకునే వారమని చెప్పాడు. తన పుట్టిన రోజు వేడుకలో డ్రగ్స్‌ను వినియోగించేందుకే బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్, హవీలా ద్వారా తెప్పించుకుంటుండగా వారు విజయవాడలో పోలీసులకు పట్టుబడ్డారని వివరించినట్లు కథనం. బెంగళూరులో ఉంటున్న మ్యాడీ ఎలా పరిచయం అయ్యాడని పోలీసులు లోహిత్ యాదవ్‌ను ప్రశ్నించినప్పుడు తనకు సన్నీ, హరీష్ ద్వారా పరిచయం అయ్యాడని చెప్పాడు. నెల్లూరుకు చెందిన హరీష్ విశాఖపట్నంలో చదువుతున్నాడు. శ్రీవాత్సవ్‌కు విశాఖలో పరిచయమై స్నేహితుడిగా మారాడు. నెల్లూరుకు చెందిన సన్నీకి హరీష్‌తో గతంలో పరిచయం ఉందని విచారణలో చెప్పాడు. ఎండీఎంఏను మ్యాడీ సరఫరా చేస్తుంటాడని సన్నీ ద్వారా హరీష్ తెలుసుకున్నాడు. ఇలా పలుసార్లు శ్రీవాత్సవ్ బెంగళూరు వెళ్లి ఎండీఎంఏ తీసుకొచ్చేవాడని సమాధానమిచ్చాడు. తాను విశాఖ నుంచే యూపీఐ ద్వారా మ్యాడీకి డబ్బులు బదిలీ చేసేవాడినని, తర్వాత బెంగళూరు నుంచి తెప్పించేవారమన్నాడు. గతంలో చాలాసార్లు తెప్పించామని, తొలిసారిగా దొరికిపోయింది ఇప్పుడే అని విచారణలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు. ఇటీవల బెంగళూరులో పోలీసులు వీరికి డ్రగ్స్ సరఫరా చేసిన మ్యాడీని అరెస్టు చేయడంతో పలు కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో మరింత లోతుగా విచారించేందుకు కోర్టు అనుమతితో లోహిత్ యాదవ్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు నెల్లూరు జైలులో పోలీసులు ప్రశ్నించారు. ఈ విచారణలో మరికొన్ని కీలకమైన అంశాలను కూడా వెల్లడించినట్లు సమాచారం. మరికొందరి పాత్ర గురించి బయటకు వచ్చినట్లు తెలిసింది. ఇటీవల ప్రైవేట్ ట్రావెల్స్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేస్తున్నారనే పక్కా సమాచారంతో ఈగల్ బృందం నిఘా పెట్టింది. ఈ క్రమంలో నగరంలోని మహానాడు జంక్షన్ వద్ద తనిఖీలు చేపట్టింది. బెంగళూరు నుంచి విశాఖ వెళ్తున్న బస్సులో శ్రీవాస్తవ, హవిలా అనే ఇద్దరు వ్యక్తుల నుంచి 18 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను ఈగల్ బృందం స్వాధీనం చేసుకున్నది, ఈ క్రమంలో విశాఖపట్నం నగర యువతీ,యువకులు బెంగళూరు నుంచి 19.1 గ్రాములు డ్రగ్స్‌ను తరలిస్తుండగా దొరికారు. ముందస్తు సమాచారంతోనే వారిని పోలీసులు పట్టుకుంటున్నారు. ఆఫ్రికా నుంచి వచ్చి చదువుతున్న విద్యార్థుల్లో కొందరు దీనిని ఆదాయ వనరుగా మార్చుకున్నారు. ఆర్థిక అవసరాలకు దీనిని సరఫరా చేస్తున్నారు. వీరు బాగా నమ్మకస్తులకే అందిస్తారు. ఫోన్ చేస్తే చాలు రెక్కలు కట్టుకుని వచ్చి వాలిపోతున్నారు. నిఘా కళ్లుగప్పి తెస్తున్నారు. బస్సులు, రైళ్లలో విజయవాడకు తెస్తున్నారు.



# తాడిపత్రి బుగ్గ రామలింగేశ్వర స్వామి సేవలో మెగా ఎండి కృష్ణారెడ్డి

అనంతపురం, నవంబరు 18 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లా తాడిపత్రిలో వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామిని ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన మెగా ఇంజనీరింగ్ సంస్థ (మెయిల్) మేనేజింగ్ డైరెక్టర్ మెగా కృష్ణారెడ్డి మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం నాయకుడు జెసి పవన్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త విష్ణువర్ధన్ రెడ్డి, తాడిపత్రి శాసనసభ సభ్యులు జేసీ అస్మిత్‌రెడ్డి తదితరులు బుగ్గ రామలింగేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసిన వారిలో ఉన్నారు. మెగా సంస్థ ఎండి మెగా కృష్ణారెడ్డి తాడపత్రికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి దగ్గరుండి అతిథి మర్యాదలు చేశారు.



# ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఆలయాలు

- రూ.603 కోట్లతో 498 ఆలయాల అభివృద్ధి
- అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలి
- దేవాదాయశాఖ సమీక్షలో మంత్రి రామనారాయణరెడ్డి

నెల్లూరు(వైద్యం), నవంబరు 18 ప్రభాతవార్త: భక్తులకు దేవాదాయ శాఖపై నమ్మకం, భగవంతునిపై ప్రగాఢ విశ్వాసం కలిగించేలా దేవాదాయ శాఖ అధికాఉలందరూ భగవంతుని సేవలో చిత్తశుద్ధితో పని చేస్తూ, ఆలయాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో నెల్లూరు జిల్లాలోని దేవాదాయశాఖ అధికారులు, ఇంజనీర్లు, స్తపథులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆలయాల పునర్నిర్మాణ పనులు, ధూపదీప నైవేద్యం పథకం అమలు, గ్రామ దేవతల ఆలయాల నిర్మాణాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ... కాశీ బుగ్గ తరహా ఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రైవేటు ఆలయ నిర్మాణాలపై దేవాదాయవాఖ అధికారుల పర్యవేక్షణ ఉండేలా త్వరలోనే చట్టం తీసుకొస్తున్నట్లు మంత్రి చెప్పారు. భగవంతుని ఆరాధ కేంద్రాలైన ఆలయాల్లో ఎవరు ఎటువంటి తప్పులు చేసిన శిక్షలు తప్పవని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి అన్నారు. ఆగమశాస్త్ర విషయాల్లో కేవలం వేదపండితులు, ఆలయ అర్చకులకే పూర్తి నిర్ణయాధికారాలు ఉంటాయని, అధికార యంత్రాంగానికి స్థానం లేదని, కేవలం పరిపాలనా పరమైన అంశాల్లో మాత్రమే అధికారుల ప్రమేయం ఉండేలా చట్టం తీసుకొచ్చినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.

### ఆలయాల పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరు

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పురాతన, చారిత్రాత్మక ఆలయాల పనర్నిర్మాణాలకు కోట్లాది రూపాయలను మంజూరు చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం కేవలం ఈ నెల 18 నెలల పాలనలో 288 ఆలయాలకు 221 కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. గతంలో ఉన్న పాతవి, తాము మంజూరు చేసినవి అన్నీ కలిపి సుమారు 498 ఆలయాల అభివృద్ధికి 603 కోట్ల రూపాయలను దేవాదాయశాఖ, దాతల సహకారంతో ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు జిల్లాలో 58 ఆలయాల పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ఆలయాలను అభివృద్ధి చేస్తూ, సనాతన హింధూధర్మం, ఆలయాల పవిత్రతను కాపాడుతూ భక్తుల జయజయధ్వానాలతో ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు దేదీప్యమానంగా వెలుగొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, అన్ని ఆలయాల ఈవోలు, ఇంజనీర్లు స్తపథులు తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి మా లక్ష్యం

## వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ





తిరుపతి హెల్త్, నవంబరు 18 ప్రభాతవార్త: మెట్ట ప్రాంతాలైన రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు సాగునీరు, త్రాగునీరు లేక మిట్ట ప్రాంతాల ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతూనే ఉన్నారని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ అన్నారు. ప్రాజెక్టులు ప్రారంభించి 40 సంవత్సరాలు గడుస్తున్న కొందరు చేసిన పరిపాలన వ్యవహార శైలితో ఇంకా వెనకబాటుతనాన్ని చూస్తున్నామన్నారు. పరిశ్రమలు లేక ఉద్యోగ అవకాశాలు లేక యువత బయట దేశాలకు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధి చెందిన ప్రాంతాలకి సాగునీరు, పరిశ్రమలు మెట్రో రైల్వే లైన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్స్, వైద్య ఆరోగ్య కేంద్రాలు లక్షల కోట్లు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం మెట్ట ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టులు అయిన హంద్రీనీవా, తెలుగు గంగ, ఎస్ఆర్‌బిసి పూర్తి చేస్తే 20.76 లక్షల ఎకరాలకు సాగునీరు, 2 కోట్ల మంది ప్రజలకు త్రాగునీరు ఇవ్వచ్చుని, రాబోయే బడ్జెట్లో సంవత్సరానికి 10వేల కోట్లు చొప్పున 3 సంవత్సరాలలో మెట్ట ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని అభివృద్ధి వేదిక డిమాండ్ చేస్తున్నదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పార్టీలు పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కేంద్రముతో కుమ్మక్కై ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. మేధావులు, ప్రజలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన నాయకులను కలుపుకొని అందరి సహకారంతో ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎంవి శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు కే కుమార్ రెడ్డి, ఆర్ఎస్‌యు అఖిల భారత అధ్యక్షులు వి.రవిశంకర్ రెడ్డి, ఏఐసీసీ కోఆర్డినేటర్ ఎస్ ఏ సత్తార్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు సగిలి గుర్రప్ప, వ్యాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవి శివ, సిఆర్‌వి ప్రసాద్ రావు, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు జయవర్ధన్, పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# లారీని ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు



విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ శివారు అనాసాగరం వద్ద మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొంది. ఈ ఘటనలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నందిగామ శివారు అనాసాగరం బైపాస్ వద్ద లారీని ట్రావెల్స్ బస్సు ఓవర్‌టేక్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఈ బస్సులో మొత్తం 20 మంది ప్రయాణీకులున్నట్లు సమాచారం. క్షతగాత్రులను శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతాలకు చెందిన ప్రయాణీకులుగా గుర్తించారు. పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి వెళ్ళి క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడకు పంపించారు. బసు , లారీని క్రేన్‌తో తొలగించి జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.



# వందేమాతరం చిత్రరూప ప్రదర్శన అద్భుతం

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన చిత్ర రూప ప్రదర్శన అద్భుతంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్షీ ్మశ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో వందేమాతరం చిత్ర రూప ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతర గేయాన్ని చిత్రరూపంలో తీసుకురావటం అభినందనీయమన్నారు. భారతజాతికి స్వాతంత్ర నినాదమైన "వందేమాతరం" సారాంశాన్ని చిత్రరూపం ద్వారా యువతకు సులభంగా తెలియజేయవచ్చన్నారు. వందేమాతరంలోని భావం మన సంస్కృతిని ప్రతిబింబిస్తుందని, నిత్య స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. సృజనాత్మకతతో చిత్రాలను రూపొందించిన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావును కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌కు

# సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 సాత్విక్‌చిరాగ్ జోడీ రెండో రౌండ్‌కు చేరుకుంది. ఇదే సమయంలో ట్రీసా, గాయత్రి జోడీ నిష్క్రమించింది. మంగళవారం సిడ్నీలో జరిగిన బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 500 ఈవెంట్ అయిన ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి దూసుకెళ్లారు. టాప్ సీడ్ భారత ద్వయం చైనీస్ తైపీకి చెందిన చాంగ్ కో‌చి-పో లివీలను 48 నిమిషాల్లో 25-23, 21-16 తేడాతో ఓడించి, చైనీస్ తైపీకి చెందిన మరో జంట సు చింగ్ హెంగ్ మరియు వు గువాన్ జున్‌తో రౌండ్ ఆఫ్ 16 పోరుకు సిద్ధమైంది.అయితే, మహిళల డబుల్స్‌లో, నాల్గవ సీడ్ భారత జంట ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ ఇండోనేషియాకు చెందిన ఫెబ్రియానా ద్విపుజి కుసుమ-మెలిసా ట్రయాస్ పుష్పితసరి చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయారు. ఇండోనేషియాకు చెందిన ఈ మ్యాచ్ 40 నిమిషాల్లో 21-10, 21-14 తేడాతో గెలిచింది. మూడున్నర నెలల తర్వాత భారతీయులకు ఇది మొదటి ఈవెంట్. హాంకాంగ్ సూపర్ 500 మరియు చైనా మాస్టర్స్ సూపర్ 750 లలో వరుసగా ఫైనల్స్ కు చేరుకున్న ప్రపంచ 3వ ర్యాంకర్ సాత్విక్-చిరాగ్, ప్రారంభ గేమ్ ప్రారంభంలో 2-6 తేడాతో వెనుకబడ్డారు, తైవాన్ జంట 16-14 వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది. భారత జోడీ 19-17తో ఆధిక్యంలోకి వెళ్లేందుకు ఆట చివరి వరకు కొనసాగింది.

### మహిళల కబడ్డీ ప్రపంచ కప్‌లో

# విజయంతో భారత్ ఆరంభం

**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్ 2025లో థాయిలాండ్‌పై అద్భుతమైన విజయంతో భారత్ తన ప్రచారాన్ని ప్రారంభించింది. బంగ్లాదేశ్‌లోని మీర్‌పూర్‌లో మంగళవారం థాయిలాండ్‌ను 65-20 తేడాతో భారత్ జట్టు ఓడించింది. 2025 మహిళల కబడ్డీ ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను ముందుగా బీహార్‌లోని రాజ్‌గిర్‌లో నిర్వహించాలని నిర్ణయించి, తరువాత అక్కడ నుండి హైదరాబాద్‌కు తరలించారు. మళ్లీ భారత్‌లో పలుమార్లు వాయిదా పడిన తర్వాత టోర్నమెంట్‌ను మీర్‌పూర్‌కు తరలించారు. మీర్పూర్‌కు తరలింపుతో 2025 మహిళల కబడ్డీ ప్రపంచ కప్ భారతదేశం వెలుపల జరిగిన మొట్టమొదటి క్రీడగా నిలిచింది. 13 సంవత్సరాల తర్వాత మహిళల కోసం కబడ్డీ ప్రపంచ కప్ నిర్వహించడం ఇదే మొదటిసారి. 2012లో బీహార్‌లోని పాట్నాలో జరిగిన ఫైనల్‌లో ఇరాన్‌ను ఓడించి, భారత్ మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. థాయిలాండ్‌ను ఓడించిన తర్వాత, భారత్ ఇప్పుడు రాబోయే రెండు రోజుల్లో తమ గ్రూప్ ఎ మ్యాచ్‌లలో బంగ్లాదేశ్ (నవంబర్ 19), జర్మనీ (నవంబర్ 20), మరియు ఉగాండా (నవంబర్ 21)తో తలపడనుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 11 దేశాలు పోటీపడుతున్నాయి. ఆతిథ్య బంగ్లాదేశ్, చైనీస్ తైపీ, ఇరాన్, కెన్యా, నేపాల్, పోలాండ్ మరియు జాంజిబార్ ఇతర దేశాలు పోటీపడుతున్నాయి.



# వరల్డ్ కప్‌లో జర్మనీకి అర్హత

### 6-0తో స్లోవేకియా ఓటమి

**న్యూఢిల్లీ:** స్లోవేకియాను 6-0 తేడాతో ఓడించి జర్మనీ ఫిఫా ప్రపంచ కప్ 2026 కి అర్హత సాధించింది. చివరి క్వాలిఫైయర్‌లో స్లోవేకియాను ప్లేఆఫ్‌లోకి పంపడం ద్వారా జర్మనీ వచ్చే ఏడాది ప్రపంచ కప్‌కు చోటు సంపాదించుకుంది. నాలుగుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు గత రెండు ప్రపంచ కప్‌లలో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించి, 15 పాయింట్లతో గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది, స్లోవాక్‌లు 12 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచాయి. అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవడానికి జర్మన్లు, ఎటువంటి అవకాశాన్ని వదిలిపెట్టకుండా ప్రారంభంలోనే నియంత్రణ సాధించే ప్రయత్నం చేశారు. 18వ నిమిషంలో అన్‌మార్క్డ్ నిక్ వోల్టెమేడ్ జర్మనీ తరపున గత మూడు మ్యాచ్‌లలో వరుసగా నాలుగో గోల్‌తో ఆధిక్యంలోకి వెళ్లాడు.సెర్జ్ గ్నాబ్రీ బాక్స్‌లోకి దూసుకెళ్లే సమయంలో స్లోవేకియా కీపర్ మార్టిన్



దుబ్రావ్కా 25వ స్థానంలో అడ్డుకున్నాడు. నాలుగు నిమిషాల తర్వాత గ్నాబ్రీ లియోన్ గోరెట్జ్కా పాస్‌ను పరిపూర్ణంగా అందుకొని గోల్ చేసి 2-0తో స్కోరునుసాధించాడు.ఫ్లోరియన్ విర్ట్జ్36వ ఆటగాడితో లెరాయ్‌సేన్‌ను దుబ్రావ్కాను దాటించి ఆటనుముగించాడు. ఐదు నిమిషాల తర్వాత విర్ట్జ్ వింగర్‌కు మరో అసిస్ట్ అందించి తన రెండవ గోల్‌ను సాధించాడు. విరామం తర్వాత రిడిల్ బాకు మరియు టీనేజర్ అస్సాన్ ఔద్రాగో ఒక్కొక్కరు గోల్ చేశారు.



# ఉమెన్ క్రికెట్ ఫైర్

### ఆక్షన్‌కు కసరత్తు పూర్తి

### స్మృతి రికార్డు ధర రూ.3.50 కోట్లు

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌కు కొత్త ఊపునిచ్చిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) నాలుగో సీజన్‌కు సిద్ధమవుతోంది. ఈ మెగా టోర్నమెంట్ నాలుగో ఎడిషన్ జనవరి 7 నుంచే ప్రారంభం కానుంది. ఈసారి ఐదు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను సమర్పించగా, టోర్నమెంట్ తేదీలు, వేదికలపై నిర్వాహకులు కసరత్తు పూర్తి చేశారు. దీనికి సంబంధించి వేలంలో ఫ్రాంచైజీలు మొత్తం రూ.15 కోట్లు ఖర్చు చేయనున్నారు. స్లాబ్స్ ప్రకారంఒక క్రికెటర్‌కు గరిష్టంగా రూ.3.5 కోట్లు చెల్లించే అవకాశం ఉంది. ప్రపంచ కప్‌లో అద్భుతంగా ఆడిన టీమిండియా సభ్యురాలు స్మృతి మంధానను ఆర్‌సీబీ రికార్డు ధర రూ.3.50 కోట్లకు రిటైన్ చేసుకుంది. వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ దీప్తి శర్మను యూపీ వారియర్స్ విడుదల చేయడం ఆశ్చర్యపరిచింది. ఇక ఒక ఫ్రాంచైజీ ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే,వారి పర్స్‌నుంచి రూ.9.75 కోట్లు తీసివేస్తారు. నలుగురిని చేస్తే రూ.8.75 కోట్లు, ముగ్గురిని చేస్తే రూ.7.75 కోట్లు, ఇద్దరిని రిటైన్ చేస్తే రూ.6 కోట్లు కట్ అవుతుంది. ఈసారి వేలంలో ఎక్కువ డబ్బుతో బరిలోకి దిగుతున్న జట్టు యూపీ వారియర్స్. ఈ జట్టు కేవలం శ్వేత షెరావత్‌ను (రూ.50 లక్షలు) మాత్రమే రిటైన్ చేసుకుంది. అందుకే వారి పర్స్‌లో అత్యధికంగా రూ.14.5 కోట్లు మిగిలి ఉన్నాయి. వేలంలో కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసే అవకాశం యూపీ వారియర్స్‌కు ఎక్కువగా ఉంది. రెండో స్థానంలో గుజరాత్ జెయింట్స్ నిలిచింది. బెత్ మూనీ (రూ.3.5 కోట్లు), యాష్ గార్డ్‌నర్ (రూ.2.5 కోట్లు)ను రిటైన్ చేసుకొని, తమ పర్స్‌లో రూ.9 కోట్లు మిగుల్చుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ కీలక ఆటగాళ్లను అట్టిపెట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, మెరైన్ కాప్, అన్నబెల్ సదర్లాండ్‌ను చెరో రూ.2.2 కోట్లకు, అలాగే నిక్కీ ప్రసాద్‌ను రూ.50 లక్షలకు రిటైన్ చేసుకుంది. ఈ రిటెన్షన్ తర్వాత ఢిల్లీ పర్స్‌లో రూ.6.75 కోట్లు మిగిలి ఉన్నాయి. మరోవైపు ఆర్‌సీబీ జట్టు స్మృతితో సహా, రిచా ఘోష్ (రూ.2.75 కోట్లు), ఎలిస్సా పెర్రీ (రూ.2 కోట్లు), శ్రేయాంక పాటిల్‌ను (రూ.60 లక్షలు) రిటైన్ చేసుకుంది. ఆర్‌సీబీ పర్స్‌లో రూ.6.15 కోట్లు మిగిలాయి. ఇక, అన్ని జట్ల కంటే తక్కువ డబ్బుతో వేలంలోకి దిగుతున్న జట్టు ముంబై ఇండియన్స్. ఈ జట్టు నాట్ సీవర్ బ్రంట్, హర్మన్‌ప్రీత్ కౌర్, హేలీ మ్యాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, జి. కమలినితో సహా మొత్తం 5 ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. దీంతో వారి పర్స్‌లో కేవలం రూ.5.75 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి.

# వరల్డ్ బాక్సింగ్ కప్‌లో హితేష్, పవన్ సంచలన విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో భారత్ బాక్సర్ హితేష్ గులియా సంచలన విజయం సాధించాడు. మాజీ ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించాడు. ఫైనల్స్‌లో తొమ్మిది మంది భారతీయుల్లో తొమ్మిది మంది సెమీఫైనల్‌కు చేరుకున్నారు. పవన్ బార్త్వాల్ (55 కిలోలు) మరియు హితేష్ గులియా (70 కిలోలు) టోర్నమెంట్‌లో రెండు అతిపెద్ద ఫలితాలను అందించారు. ప్రపంచ బాక్సింగ్ కప్ బ్రెజిల్ బంగారు పతక విజేత అల్టిన్‌బెక్ నూర్సుల్తాన్‌ను పవన్ ఓడించాడు. వెయిట్ కేటగిరీలో రెండవ సీడ్ అయిన నూర్సుల్తాన్‌ను నెట్టి క్లీన్ ఓపెనింగ్‌లను ఎంచుకున్నాడు. అలాగే హితేష్ రెండుసార్లు ఒలింపియన్, మాజీ ప్రపంచ ఛాంపియన్ సెవాన్ ఒకజావాను ఓడించి, స్ప్లిట్‌డెసిషన్ బౌట్‌లో విజయం సాధించాడు. వీరిద్దరితో పాటు సుమిత్ (75 కిలోలు), నవీన్ (90 కిలోలు), మరియు జదుమణి సింగ్ (50 కిలోలు) సాధించిన విజయాలు భారతదేశం రెండు సెషన్లలో పతక స్వీప్‌ను పూర్తి చేశాయి. హితేష్, ఒకజావా మధ్య రాత్రి జరిగిన మార్క్యూ బౌట్‌లో అత్యంత నాటకీయ ఫలితాలలో ఒకటిగా 3:2 తేడాతో విజయం సాధించింది. ఇద్దరు బాక్సర్లు ప్రారంభంలోనే జాగ్రత్తగా వ్యవహరించి ఓపెనింగ్‌లను అడ్డుకున్నారు, కానీ 2వ రౌండ్ చివరిలో హితేష్ నుండి వచ్చిన శక్తివంతమైన హుక్ అతనికి ప్రారంభంలోనే ఆధిక్యాన్ని ఇచ్చింది. 3వ రౌండ్‌లో ఒకజావా దూకుడుగా



ఎదురుదెబ్బ తగిలింది, కానీ మొదటి రెండు రౌండ్లలో హోమ్ ఫేవరెట్ క్లీన్ వర్క్ అతనికి పతకాన్ని ఖాయం చేసింది. అంతకుముందు 75 కిలోల క్వార్టర్ ఫైనల్స్‌లో సుమిత్ దక్షి ణ కొరియాకు చెందిన కిమ్ హైయోన్‌టేపై 5:0 తేడాతో విజయం సాధించి పవన్ ఆధిక్యాన్ని

# ఆరు రోజుల లాభాలకు బ్రేక్

### నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు





**ముంబయి, నవంబరు 18:** వరుసగా ఆరు రోజులు లాభాల్లో ర్యాలీ తీసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు మంగళవారం బ్రేకులు పడ్డాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 277.93 పాయింట్లు నష్టపోయి 84,673.02 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 103.40 పాయింట్లు కోల్పోయి 25,910.05 వద్ద ముగిసింది. ఉదయం సెషన్ ఫ్లాట్‌గా ప్రారంభమైనప్పటికీ, కొద్దిసేపటికే అమ్మకాల ఒత్తిడి పెరగడంతో మార్కెట్లు నెగెటివ్ జోన్‌లోకి జారుకున్నాయి. ఇటీవల మార్కెట్లు పుంజుకోవడంతో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారని, దీనికి బలహీన అంతర్జాతీయ సంకేతాలు తోడయ్యాయని విశ్లేషకులు తెలిపారు. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను డిసెంబర్‌లో తగ్గిస్తుందన్న అంచనాలు క్షీణించడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో ఐటీ, మెటల్, రియల్టీ షేర్లు నష్టపోయాయి. అయితే, ప్రైవేట్ బ్యాంకులు కొంతమేర మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ గణాంకాల కోసం ఇన్వెస్టర్లు ఎదురుచూసారు. ఫెడ్ పాలసీ నిర్ణయాలపై ఈ డేటా ప్రభావం చూపనుంది. భవిష్యత్తులో ఇండోయూఎస్ వాణిజ్య ఒప్పందంలో పురోగతి, దేశీయ కంపెనీల ఆర్థిక ఫలితాలు మార్కెట్లకు మద్దతునిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఈరోజు ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టపోయాయి. నిఫ్టీ ఐటీ సూచీ అత్యధికంగా 1.10 శాతం పతనం కాగా, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాలు కూడా నష్టాలను చవిచూశాయి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోగా, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించడంతో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక శాతం మేర నష్టపోయాయి.

# తగ్గిన బంగారం, వెండి ధరలు

### అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం 4033 డాలర్లు

**ముంబయి, నవంబరు 18:**అమెరికా ఫెడ్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపు సమీప కాలంలో ఉండక పోవచ్చని చేసిన వ్యాఖ్యలతో ఒక్కసారిగా బులియన్ మార్కెట్‌లో ధరలు తగ్గాయి. ఐదు రోజుల్లోనే తులం బంగారంలో ఐదువేలు తగ్గాయి. అంతర్జాతీయంగా కూడా ఔన్స్ బంగారం విలువలు 4033 డాలర్లు పెరగకుండా కట్టడి అయ్యాయి. డాలర్ రూపాయి మారకం విలువల్లో డాలర్ పటిష్టం కావడం, ఫెడ్ రిజర్వు రేట్‌కట్‌పై ఆశలు సన్నగిల్లడమే ఇందుకు కారణమని బులియన్ వర్తకులు చెపుతున్నారు. 24 కేరట్ల బంగారందరలు గ్రాముకు 12,366గా నడిచింది. 22 క్యారెట్లు 18 క్యారట్ల ధరలు కూడా అలాగే క్షీణించాయి. ఢిల్లీ, ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరు, చెన్నైలలో ఇదేవిధంగా ప్రతిబింబించాయి. చెన్నైలో 24 కేరట్లు 12,437 రూపాయలు, ఇతర మెట్రో నగరాలలో కూడా ఇదే తరహా అటూ ఇటూగా నమోదయ్యాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పదిగ్రాముల బంగారంధర రూ.1.25 లక్షలు పలుకుతుంటే 22 కేరట్లు 1.14 లక్షలువద్ద ఉంది. ఇటు వెండి కూడా కిలో ఒక్కింటికి 1.56 లక్షలరూపాయలు పలుకు




తోంది. ఈనెల 13న పదిగ్రాముల పసిడిధరలు 1.30 లక్షలవద్ద ఉంది. ఐదురోజుల్లోనే ఐదువేల మేర తగ్గింది. వెండి కిలో కూడా రూ.1.70 లక్షలవరకూ ఉండేది అప్పటితోపోలిస్తే ఇపుడు రూ.15 వేలు తగ్గింది. ఔన్స్ బంగారం 4200 డాలర్లుంటే ఇపుడు 4033గా నడుస్తోంది. వెండి ప్రస్తుతధర ఔన్స్ ఒక్కింటికి 49 డాలర్లుగా ఉంది.



# దేశాభివృద్ధికి 9,9,6 విధానమే శ్రేష్ఠం

### ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కొత్త లెక్కలు

**బెంగళూరు, నవంబరు 18:** ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్.ఆర్. నారాయణ మూర్తి మరోసారి పని సంస్కృతిపై వ్యాఖ్యలు చేసి దేశవ్యాప్త చర్చకు నాందిపలికారు. గతంలో భారత యువత వారానికి 70 గంటలు పనిచేయాలని చెప్పి సంచలనం సృష్టించిన ఆయన, ఈసారి చైనాలో ఒకప్పుడు అమల్లో ఉన్న 996 పని విధానాన్ని ఉదహరించారు. దేశాభివృద్ధి వేగవంతం కావాలంటే యువత ఎక్కువ గంటలు పనిచేయడం తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన 79 ఏళ్ల మూర్తి చైనా అనుసరించిన కఠోర పనివిధానం వల్లే ఆ దేశం ఆర్థికంగా వేగంగా పురోగమించిందని గుర్తుచేశారు. చైనా టెక్ కంపెనీలలో ఒకప్పుడు ప్రాచుర్యంలో ఉన్న 996 విధానం అంటే ఉద్యోగులు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, వారానికి ఆరు రోజుల పాటు పనిచేయడం. అంటే, వారానికి మొత్తం 72 గంటల పని అన్నమాట. తయారీ రంగంలో భారత్ చైనాను అధిగమించగలదా అన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ అది సాధ్యమే కానీ, అందుకు అసాధారణమైన నిబద్ధత అవసరమని స్పష్టం చేశారు. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ మనకంటే ఆరు రెట్లు పెద్దది. మనం 6.57 శాతం వృద్ధి రేటుతో పర్వాలేదనిపించినా, వారితో పోటీ పడాలంటే ప్రతి ఒక్కరూ అసాధారణంగా కృషి చేయాలని ఆయన వివరించారు. వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ గురించి ఆలోచించే ముందు యువత తమ కెరీర్‌ను నిర్మించుకోవడంపై దృష్టి పెట్టాలని మూర్తి పునరుద్ఘాటించారు. ప్రతి పౌరుడు, అధికారి, రాజకీయ నాయకుడు, పారిశ్రామికవేత్త ఇలా ప్రతి ఒక్కరూ తమకు తాము ఉన్నత ప్రమాణాలు నిర్దేశించుకున్నప్పుడే భారత్ చైనాను అందుకోగలదని ఆయన అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps